Dwaraka



నేటి దినపత్రిక

సూర్య

v i s y i t a u www.suryaa.com m h t t p : / / e

సోమవారం | 8 జనవరి 2018 | హైదరాబాద్

సంపుటిp11 | సంచిక 75a

| పేజీలు 12+12 | వెల: రూ. 5.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, బహుళ పక్ష తిథి : సప్తమి రా.9.07, హస్త తె.6.28, వర్జ్యం మ.3.15 నుంచి 4.48 వరకు,
రాహుకాలం: ఉ.7.30 నుంచి 9.00 వరకు; దుర్ముహూర్తం: మ.12.24 నుంచి 1.12 వరకు, తిరిగి మ.2.46 నుంచి 3.34 వరకు, సూర్యోదయం : ఉ. 6.52 గం; సూర్యాస్తమయం: సా. 5.53 గం.

పోలవరం సాధనకై మహా పాదయాత్ర

కదిలిన కేవీపీ



- ఆర్థర్ కాటన్ బ్యారేజీ నుంచి యాత్ర ప్రారంభం
- యాత్రలో నడిచిన కేవీపీ
- వెన్నంటి నడిచిన సతీమణి సునీత
- తోడుగా రఘువీరారెడ్డి, ద్రోణం రాజు
- యాత్రను ప్రారంభించిన పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి
- పోలవరంపై కేవీపీ సుదీర్ఘ పోరాటం
- పాదయాత్రలోనూ అదే స్ఫూర్తి

(రాజమహేంద్రవరం నుంచి ఏపీ పొలిటికల్ బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రానికి ప్రధాన జలవనరుగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు కోసం హస్తం నేతలు చెయ్యిచెయ్యి కలిపి ముందుకు సాగారు. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిని పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆదివారం పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రను పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి ప్రారంభించారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ నుంచి ఈ పాదయాత్ర ప్రారంభ మైంది. నారాయణస్వామి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ఏపీ ప్రజల జీవనాడి అన్నారు. అలాగే ఏపీ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వ నందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం నుంచి తెలుగుదేశం పార్టీ బయటకు రావాలన్నారు. సోనియా మిగతా 6లో



ఆదివారం హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు స్వాగతం పలుకుతున్న గవర్నర్ నరసింహన్, డిప్యూటీ సీఎం మహమూద్ అలీ తదితరులు

కాలేజీ మేనేజ్డ్ హాస్టళ్ల పేరుతో

నిధులు స్వాహా



- తక్కువ మంది విద్యార్థులు ఎక్కువ బిల్లులు
- విద్యార్థుల సంఖ్య అనుమతి లేకున్నా భారీ సంఖ్య నమోదు
- 30 మంది ఉండే భవనంలో 180 మంది ఉన్నట్లు లెక్కలు
- పర్యవేక్షణలేక కొంత మంది వార్డెన్లు యథేచ్ఛగా దోపిడీ
- విదే శీ విద్యకు ఎంపికైన విద్యార్థులతో డబ్బులు గుంజుడు
- సీఎం ఉదారతను ఆసరాగా తీసుకున్న వార్డెన్లు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః బీసీ విద్యా ర్థులకు ఉన్నత విద్యతో పాటు విదేశీ విద్య అందించేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉదారంగా నిధులు మంజూరు చేయడాన్ని కొంత మంది అవినీతి, అక్రమార్కులైన వార్డెన్లు, కిందిస్థాయి అధికారులు అక్రమంగా డబ్బులు సంపాదనకు ఎంచుకున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రితో పాటు ఉన్నతాధికారుల పర్య వేక్షణ కొరవ డంతో నిధుల స్వాహా యధేచ్చగా సాగుతున్నాయి. కళాశాలల్లో చదివే బీసీ విద్యార్థుల కోసం ఏర్పా టు చేసిన 'కాలేజీ మేనేజ్డ్ హాస్టళ్ల'లో భారీ ఎత్తున నిధులు స్వాహా చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన కాలేజీ మేనేజ్డ్ హాస్టళ్ల పనితీరు మూడు పువ్వులు.. ఆరు అక్రమాలుగా వెలసిల్లుతున్నాయి. చిన్న ఇంటిని అద్దెకు తీసుకొని కొంత మంది వార్డెన్లు ఎక్కువ విద్యార్థు లున్నట్లు నమోదు చేసి నెల నెల లక్షలాధిరూపాయలు కాజేస్తు న్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిధులు స్వాహా చేస్తున్న వైనం ఇటీవల వెలుగులోకి వచ్చింది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో మిగతా 6లో



పంచాయతీ రాజ్ చట్టం అధ్యయనం కోసం

క్యాబినెట్ సబ్ కమిటీ

- ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్
- అధ్యక్షుడిగా మంత్రి జూపల్లి కృష్ణారావు
- సభ్యులుగా ఆరుగురు మంత్రులు
- సభ్యుల్లో కేటీఆర్, పోచారం, ఇంద్రకరణ్, ఈటల, తుమ్మల, హరీశ్ తదితరులు

6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

బడుగు సొంత ఇల్లు కలేనా?

- ఏపీలో త్రిబుల్, తెలంగాణాలో డబుల్ బెడ్ రూం ఇళ్లు
- ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు వాటా సరే
- జనాభాలో 59 శాతం ఉన్న బీసీలకేది?
- అప్పుల్లోని వాటా హక్కుల్లో లేదా?
- జనాభా ప్రకారం ఇళ్లు కేటాయించాలని బీసీల డిమాండ్
- బిసిల రిజర్వేషన్లు 59 శాతానికి పెంచాలి
- చట్ట సభలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటాయించాలి
- స్థానిక సంస్థల కోటాలోనూ పెంచేలా చర్యలు చేపట్టాలి
- బిసిలకు అన్ని జిల్లా కేంద్రాలలో 100 ఎకరాల స్థలం, నిధులు కేటాయించాలి
- ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు వర్తింపజేయాలి
- తెలుగు ప్రభుత్వాలకు బీసీల హెచ్చరిక



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలుగు ప్రభుత్వాలు నిర్మించే ఇళ్లలో తమ వాటా ఎక్కడ..? అని బీసీలు నిలదీస్తున్నారు. జనభాలో అధికశాతం ఉన్న తమ సామాజిక వర్గం అండతో అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వాలు..తమ సంక్షేమాన్ని విస్మరించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీలే తెలుగుదేశం పార్టీకి కొండంత అండని ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబు నాయుడు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే తమ లక్ష్యమని తెలంగాణాలో కేసీఆర్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడిచిపోతున్నా..బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి తెలుగు రాష్ట్రాల్లో నెలకొంది. ప్రభుత్వం పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్లలో సైతం అన్యాయం జరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిలువ నీడ కూడా లేని బడుగులు ప్రభుత్వాల తీరుపట్ల మండిపడుతున్నారు. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పోటా పోటీగా ఏపీలో త్రిబుల్ మిగతా 6లో

అంతే ఇంతే!



కూలన్న వస్తున్నాడు, ఓటు కూలీకట !

బాబుది మాఫియా ముఠా

చంద్రగిరిని పట్టించుకోనోడు సింగపూర్ తరహా రాజధాని కడతాడట

- చిత్తూరుజిల్లా ప్రజా సంకల్పయాత్రలో వై.ఎస్.జగన్ ధ్వజం
- చదువుకొన్న స్కూల్‌ను పట్టించుకోని బాబు రాష్ట్రంలో స్కూళ్లను పట్టించుకొంటారా?
- అన్ని వ్యవస్థలను బాబు అవినీతిమయం చేశారు
- వెన్నుపోటు బాబు స్వభావం
- అంతా అవినీతిమయం
- నేనొచ్చి మార్చి చూపిస్తా
- ఇక ఎలాంటి నాయకుడు కావాలో మీరో ఆలోచించుకోండి
- ప్రజలకు జగన్ విన్నపం

(దామలచెరువునుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : తన సొంతూరున్న నియోజకవర్గ చంద్రగిరిని పట్టించుకోని చంద్రబాబు ఇప్పుడు సింగపూర్ తరహా రాజధాని కడతానని ప్రజల్ని మభ్యపెడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. గతంలో తొమ్మిదేళ్లు, ఇప్పుడు నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి పదవి లో ఉన్నా సొంత నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారని ఆక్షేపించారు. జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రమంతటా మాఫియా ముఠాలను ఏర్పాటుచేసి ప్రజాధనాన్ని దోచుకొంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి అభివృద్ధిని మాత్రం గాలికొది లేశారని ఆక్షేపించారు. 55వ రోజు ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం చంద్రగిరి నియోజక వర్గంలోని దామలచెరువులో స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఏర్పాటుచేసిన రచ్చబండ మిగతా 6లో



ప్రమాద బాధితులకు చంద్రబాబు పరామర్శ

అమరావతి, సూర్య బ్యూరో : కృష్ణా జిల్లా గన్నవరం మండలం సూరంపల్లి ఎలీప్ పారిశ్రామికవాడలో ఇనుప వస్తువుల తయారీ కర్మాగారంలో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో బాధితులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరామర్శించారు. శనివారం ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా ఇద్దరు కార్మికులు దుర్మరణం చెందారు. గొల్లపూడి ఆంధ్రా ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న వారిలో మరో ఇద్దరు ఆదివారం ప్రాణాలు కోల్పోయారు. ఐదుగురికి ఆంధ్రా ఆసుపత్రిలోనే అత్యవసర వైద్యం అందిస్తున్నారు. కర్మాగారంలో బాయిలర్ పేలి ద్రవరూపంలో ఉన్న ఇనుము పొంగి కార్మికులపై పడింది. జీఎస్ ఎల్లాయిస్ క్యాస్టింగ్ లిమిటెడ్ యూనిట్-2లో ఈ ప్రమాదం సంభవించింది.

దురదృష్టకరం : చంద్రబాబు: పరిశ్రమలో అగ్నిప్రమాద ఘటన చాలా బాధాకరమని సీఎం చంద్రబాబు అన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు జరిగి ఉండేవి కావని అభిప్రాయపడ్డారు. మృతుల కుటుంబానికి ప్రభుత్వం తరవున రూ.5 లక్షల పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలైన వారికి రూ.5లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.2లక్షల వంతున ఆర్థికసాయం చేస్తామన్నారు. మరోవైపు ఈ అగ్నిప్రమాదంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తర్వాత పరిశ్రమలోకి ఎవరినీ అనుమతించడం లేదు. గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

శ్రీవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు

తిరుమల,సూర్యప్రతినిధి: కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి అశోక్‌గజపతిరాజు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వీఐపీ ప్రారంభ దర్శన సమయంలో కుటుంబసమేతంగా ఆలయానికి చేరుకున్న మంత్రికి టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం పండితులు ఆశీర్వచనాలు పలికి శేషవస్త్రంతో సత్కరించారు. ఈవో అనిల్ సింఘాల్ తీర్థప్రసాదాలను అందజేశారు. ఏపీలో విమానయాన రంగం అభివృద్ధి బాగుందని మంత్రి అన్నారు.

మార్కెటింగ్‌పై ఇతర రాష్ట్రాలలో అధ్యయనం

- ఇతర రాష్ట్రాలలో మార్కెటింగ్ అధికారుల పర్యటన
- పంటల దిగుబడి, మద్దతు ధర,మార్కెటింగ్ విధానాలపై అధ్యయనం
- 13 నాటికి నివేదిక ఇవ్వాలి
- మార్చి కల్లా గోదాములను పూర్తి చేయాలి : మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలోని రైతులకు మార్కెటింగ్ విధానాలు, మద్దతుధర, పంటల దిగుబడిపై అవగాహన కల్పించడంతో పాటు ఇతర రాష్ట్రాలలో అమలుచేస్తున్న విధానాలను అమలు చే యాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మధ్యప్రదేశ్, మహరాష్ట్ర, కర్నాటక, గుజరాత్ హర్యానా తదితర రాష్ట్రాలలో మార్కెటింగ్ ఉన్నతాధికారుల బృందం అధ్యయనం చేయాలని మార్కెటింగ్‌శాఖ, నీటిపారుదలశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆదేశించారు. ఆదివారం ఇక్కడ బి.ఆర్.కె. భవన్ లోని మార్కెటింగ్ డైరెక్టర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా రాష్ట్రాలలో వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలను, రైతులకు ప్రభుత్వాల నుంచి లభిస్తున్న కనీస మద్ధతు ధరలపై అధ్యయనం చేయాలని సూచించారు. అలాగే పంటల దిగుబడి, వాటి కొనుగోలు విధివిధానాలను, అక్కడ అవలంబిస్తున్న మంచి పద్దతులను పరిశీలిం చాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త విధానాలను ప్రవేశ పెట్టడానికి వీలుగా ఈ నెల 13వ తేదిలోగా అధికారుల బృందం నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రైస్ మిల్లుల, జిన్నింగ్ మిల్లుల, పప్పు మిల్లుల, ఆయిల్ మిల్లుల వివరాలు, వాటి మిల్లుంగ్ సామర్ధ్యం, ఆయా ప్రదేశాలలో అంచనా వేసిన వివిధ పంటల ఉత్పత్తులు తదితర వివరాలను ఈ నెల 13వ తేదిలోగా సంబంధిత జిల్లా మార్కెటింగ్ అధికారులు ప్రధాన కార్యాలయానికి సమర్పించాలని హరీశ్ రావు ఆదేశించారు. మన కూరగాయల విక్రయ కేంద్రాలను జి.హెచ్.ఎం.సి. సమీకృత మార్కెట్ లలో అనువైన మెట్రో రైల్వే స్టేషన్ లలో త్వరగా ప్రారంభించాలని ఆదేశించారు. మనకూరగాయల విక్రయ కేంద్రాలలో ఆర్గానిక్ కూరగాయలను, సేంద్రియ బియ్యం అమ్మడానికి సంబంధిత రైతులను ప్రోత్సహించాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. మొత్తం 330 నాబార్డు గోదాములలో మిగిలిన 18 గోదాముల నిర్మాణం, ఈ మార్చి 2018లోగా ఎట్టి పరిస్తితులలోను పూర్తి చేయాలని ఆదేశించారు.

మూడవ దశలో నిర్మిస్తున్న 34 గోదాముల నిర్మాణం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని హరీశ్ రావు ఆదేశించారు. స్థల వివాదం ఉన్న గోదాములకు సంబంధించి, సంబంధిత జిల్లా కలెక్టర్లతో మాట్లాడి, స్థలం వెంటనే కేటాయించేటట్లు చూసి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. సూర్యాపేట, చివ్వేంల తదితర ప్రదేశాలలో గోదాముల నిర్మాణానికి స్థల విషయంలో ఉన్న సమస్యలపై మంత్రి జగదీశ్వర్ రెడ్డితో ఫోన్ లో మాట్లాడారు. ఈ సమస్యను తొందరగా పరిష్కరించి స్థలం కేటాయించేలా చూడాలని కోరారు. నిర్మాణాలు పూర్తయిన గోదాములను సంబంధిత మార్కెట్ కమిటీలకు వెంటనే అప్పగించాలని ఆదేశించారు. కొత్తగా నిర్మించిన నాబార్డు గోదాములను సంబంధిత జిల్లా జాయింట్ కలెక్టర్లతో మాట్లడి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, భారత కాటన్ కార్పొరేషన్, భారత అహార సంస్థ తదితర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. ప్రభుత్వరంగ సంస్థలు మార్కెటింగ్ శాఖ గోదాములను అద్దెకు తీసుకోవాలని, గోదాములను పూర్తి వినియోగంలోనికి తేవాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ మోడల్ చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా వ్యాపారస్థులను, కమిషన్ ఏజెంట్లకు కొత్తగా జారి చేసే లైసెన్సుల విషయంలో, అలాగే ప్రస్తుతం అమలులో ఉన్న లైసెన్స్ లకు సంబంధిత వర్తకులు, కమిషన్ ఎజంట్లు ఇవ్వ వలసిన బాంక్ పూచికత్తు విషయంలో అవగాహన కల్పించి నూతన లైసెన్స్ లు జారి చేయాలని ఆదేశించారు. వ్యాపారంలో పోటి పెంచి, పంటకు ఎక్కువ ధర వచ్చేటట్లు చూడాలని కోరారు. ఇతర రాష్ట్రాలకు సంబంధించిన వారికి కూడ వ్యాపార లైసెన్స్ లు జారి చేయాలని ఆదేశించారు.

పశువుల మార్కెట్లలో తక్కువ ఆదాయం

తెలంగాణలోని వివిధ వ్యవసాయ మార్కెట్ ల నియంత్రణలో నడుస్తున్న పశువుల మార్కెట్ల ద్వారా మార్కెట్ ఫీజు వసూలు సక్రమంగా లేవన్నారు. గ్రామపంచాయితీలలో నిర్వహించే పశువుల మార్కెట్లలో సంవత్సరానికి కోట్ల రూపాయలలో ఆదాయాలు వస్తుంటే మార్కెట్ కమిటీల పశువుల మార్కెట్ల ద్వార లక్షలలో ఆదాయం వస్తున్నదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 2018 మార్చిలోగా అన్ని పశువుల మార్కెట్లలను ప్రత్యేక బృందాల ద్వారా తనిఖీ చేయించాలని ఆదేశించారు. మార్కెట్ ఫీజ్ వసూలు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెటింగ్ శాఖలో చాలా కాలంగా వివిధ హోదాలలో ఉన్న ఖాళీలను త్వరతగతిన భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న పని భారం అలాగే, రాబోయే రోజులలో కోటి ఎకరాల సాగు, ఫలితంగా వచ్చే ఉత్పత్తి, ఆధారంగా పనిభారం అంచనా వేయాలని సూచించారు. వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో అవసరమైన మేరకు నూతన పోస్టుల మంజూరు కోసం ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో, మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మిబాయి గారు, సంయుక్త సంచాలకులు, లక్ష్మణుడు, రవికుమార్, మార్కెట్ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

తప్పుడు సర్టిఫికెట్లని నిరూపిస్తే రాజకీయ సన్యాసం

మంత్రి లక్ష్మారెడ్డి సవాల్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తనవి తప్పుడు సర్టిఫికెట్లని తేలితే రాజకీయ సన్యాసం చేస్తానని రాష్ట్ర వైద్యారోగ్యశాఖమంత్రి డా.లక్ష్మారెడ్డి అన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఆయన స్పందించారు. ఇప్పటికే తన కాలేజీ గురించి, తన మెడికల్ సర్టిఫికెట్ గురించి స్పష్టత ఇచ్చానని చెప్పారు. ఆదివారం లక్ష్మారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ తన వైద్య డిగ్రీ గురించి ఇప్పటికే స్పష్టత ఇచ్చానని అయినా, కావాలనే రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని ఇంతటితో వదిలేస్తే మంచిదన్నారు. ఆరోపణలు చేసే వారే పదిమంది జర్నలిస్టులను సెలెక్ట్ చేస్తే గుల్బర్గా యూనివర్సిటీకి తీసుకువెళ్లేందుకు తాను సిద్ధమని వ్యాఖ్యానించారు. వాళ్లే నిజనిర్ధారణ చేయవచ్చునని అన్నారు. ఎన్నికల అఫిడవిట్లో కూడా నిజాలే పేర్కొన్నానని, తప్పులు ఉంటే ఎన్నికల సంఘం చూసుకుంటుందని చెప్పారు. సంపత్ రావు అనే వ్యక్తి తన క్లాస్‌మేట్ కాదని, తాను చదివేటప్పుడు ఆయన తమ లెక్చరర్ అని తెలిపారు. జర్నలిస్ట్ కమిటీని ఎప్పుడు పంపినా తాను సిద్ధంగా ఉంటానని చెప్పారు. లేదంటే ఆరోపణలు చేసే వారు కానీ, మీడియా కానీ మరోసారి ఈ అంశాన్ని ప్రస్తావించొద్దని సూచించారు.

కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మేస్థితి లేదు

ఎమ్మెల్సీ భానుప్రసాద్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితి లేదని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ భానుప్రసాద్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతుల గురించి కాంగ్రెస్ ప్రభుత్వం పదేళ్లలో ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ ఇచ్చిన సిఫారసులను అధికారంలో ఉండగా కాంగ్రెస్ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జలయజ్ఞాన్ని కాంగ్రెస్ ధనయజ్ఞంగా మార్చిందని దుయ్యబట్టారు. ఏనాడు కూడా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, నీళ్లు ఇవ్వలేకపోయిందని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణను గతంలో కేంద్రం, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పట్టించుకోకుండా, ఇప్పుడు వర్గీకరణ గురించి మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. మధుయాస్కీ ఎంపీగా ఉన్నప్పుడు పసువు బోర్డును ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించిన భానుప్రసాద్, ఎంపీ కవిత కృషి వల్లే వసుపు బోర్డు ఏర్పాటుపై కదలిక వచ్చిందని తెలిపారు. రైతులకు టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తున్నదన్నారు. గుజరాత్‌లో సైతం రైతులకు మోసపూరిత వాగ్దానాలు చేసినా కాంగ్రెస్‌ను అక్కడి రైతులు కూడా విశ్వసించలేదన్నారు. తెలంగాణలో కూడా కాంగ్రెస్ కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మేస్థితి లేదన్నారు. ఆర్మూర్ డిక్లరేషన్ రైతుల సక్షేమం కోసం చేయలేదని, తమ పదవుల యావతో చేసుకున్న డిక్లరేషన్ అని ఎద్దేవా చేశారు.

వెంకయ్యకు ఘన స్వాగతం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఒక రోజు పర్యటనకు ఆదివారంనాడు హైదరాబాద్‌కు వచ్చిన భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడుకు బేగంపేట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహాన్, ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, మండలి ఛైర్మన్ స్వామిగౌడ్‌తో పాటు ప్రభుత్వ అధికారులు ఘనస్వాగతం పలికారు.

కోడిపందాలు, ఎడ్ల పందాలు మన సరస్కృతిలో భాగం

టీడీపీనేత నందమూరి హరికృష్ణ

రాజమహేంద్రవరం,సూర్యప్రతినిధి:యూ.కొత్తపల్లి మండలం ఉప్పాడలో చీరల షోరూమ్‌ను నందమూరి హరికృష్ణ ప్రారంభించారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడిపందాలు, ఎడ్ల పందాలు మన సంస్కృతిలో భాగమని, సంక్రాంతికి పందాలు జరిగితేనే మన సంస్కృతి పదిమందికి తెలుస్తుందని హరికృష్ణ అన్నారు.

ఉద్యోగాల ఖాళీలపై శ్వేత పత్రం విడుదల చేయాలి

- 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చే వరకు పోరాటమే
- ఉద్యోగాలు భర్తీ చేయకుండా మళ్లీ ఎన్నికలకు వస్తే నిలదీస్తాం
- 23న నల్లగొండలో నిరుద్యోగుల భారీ సభ
- ప్రభుత్వాన్ని హెచ్చరించిన తెలంగాణ నిరుద్యోగ జేఏసీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేసేవరకు ఉద్యమిస్తామని తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఇంటికొక ఉద్యోగం ఇస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేసింది. ఆదివారం బీసీ భవన్‌లో నల్లగొండలో నిర్వహించే సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు గడిచినా.. ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని విమర్శించారు. ఈనెల 23న నల్లగొండలో 50వేల మందితో భారీ ఎత్తున నిరుద్యోగుల సభను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. సీఎం కేసీఆర్ ఒక లక్షా 12వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల వాగ్దానం ఇంటికొక ఉద్యోగం అమలు చేయడం లేదని, వచ్చే ఎన్నికల లోగా ఉద్యోగలు భర్తీ చేయని యెడల అధికార పార్టీని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. కుంటి సాకులతో ఉద్యోగాలు భర్తీ చేయకుండా జాప్యం చేస్తున్నారని, కొత్త జోన్ల పేరుతో మరోసారి జాప్యం చేయాలని చూస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి చేతులు దులుపుకుందని, ఏ ఒక్క కార్యాలయంలో అధికారులు పూర్తిస్థాయిలో లేకపోవడం విచారకరమని తెలిపారు. అధికార యంత్రాంగం లేక ప్రభుత్వ పథకాలు కూడా సరిగ్గా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలు, కాలేజీలు, యూనివర్శిటీలు, గ్రూప్ సర్వీస్ ఉద్యోగాలతో పాటు అనేక రంగాలలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగాల ఖాళీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నీల వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, డాక్టర్ ర్యాగ అరుణ్, వేముల రామకృష్ణ, సింగం లక్ష్మీ నారాయణ, భూపేష్ సాగర్, ముప్పవరం ప్రవీణ్, అశోక్, భిక్షపతి, జి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ జడ్పీ డైరీ ఆవిష్కరించిన సీఎం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కరీంనగర్ జిల్లా పరిషత్ రూపొందించిన 2018 సంవత్సర నూతన డైరీని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదివారంనాడు ఆవిష్కరించారు. ప్రగతిభవన్‌లో డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆర్థికశాఖమంత్రి ఈటెల రాజేందర్, నీటిపారుదలశాఖ మంత్రి టి.హరీశ్‌రావు, వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కె.కేశవరావు, కరీంనగర్ జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ తుల ఉమతో పాటు పలువురు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ ప్రగతిభవన్‌లో మర్యాదపూర్వకంగా సీఎంను కలిశారు.

కాంగ్రెస్‌లో 'వారసుల' సందడి

- రాజకీయ అరంగేట్రం చేసేందుకు క్యూలో వారసులు
- టికెట్లు సాధించేందుకు సీనియర్ల కసరత్తు
- ఒకే కుటుంబంలో ఒకరిద్దరు పోటీ
- గతంలో ఉన్న ఒకే కుటుంబం, ఒకే సీటుకు చెక్
- పట్టున్న వారసులందరికి టికెట్లు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు యువనేత రాహుల్‌గాంధీ చేపట్టిన తర్వాత తెలంగాణా కాంగ్రెస్‌పార్టీలో యువనేతలు సందడి చేస్తున్నారు. రాజకీయ అరగేట్రం చేసేందుకు రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేతల కుటుంబీకులు క్యూలైన్‌లో నిలిచారు. ఇప్పటి వరకు 20 మందికిపైగా ముఖ్య నేతల కుటుంబీకులు నేరుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్లు, ముఖ్యనేతల వారసులు, కుటుంబీకులు రాజకీయాల్లోకి వచ్చేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వారి కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్నాయి. పార్టీ కార్యక్రమాల్లో సైతం వారు పాల్గొంటున్నారు. అయితే జాతీయ స్థాయిలో పార్టీ నియమాలు, పోటీ చేయడానికి మార్గదర్శకాలు ఎలా ఉంటాయోనని పలు కుటుంబాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఒక కుటుంబం నుంచి ఒక్కరే పోటీ చేయాలని ఏఐసీసీ గతంలో స్పష్టమైన నిబంధన విధించింది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ నేపథ్యంలో ఈ నిబంధనలు ఏమాత్రం అమలు చేయబోరని సీనియర్లు పేర్కొంటున్నారు. పట్టున్న సీనియర్‌నేతల వారసులకు టికెట్లు ఇచ్చి, గెలుపే ధ్యేయంగా పార్టీని ముందుకు నడపుతారని కొంత మంది సీనియర్ నేతలు పేర్కొంటున్నారు. అప్పట్లో హోంమంత్రిగా ఉంటూ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న సబితా ఇంద్రారెడ్డికి 'ఒకే కుటుంబం-ఒక్కరే పోటీ' అడ్డువచ్చింది. దీంతో ఆమే ఎన్నికల్లో పోటీ చేయకుండా చేవెళ్ల పార్లమెంట్ స్థానం టికెట్‌ను తన కొడుకు పట్లొళ్ల కార్తీక్‌రెడ్డికి ఇప్పించారు. ఈ నిబంధనలు అమలు కాకపోతే ఆమే కొడుకు అసెంబ్లీకి, ఆమే పార్లమెంట్‌కు పోటీ చేసిఉంటే పార్లమెంట్ నియోజకవర్గంలోని దాదాపు మూడు అసెంబ్లీ సీట్లు కాంగ్రెస్‌కు దక్కేవని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్న విషయం విధితమే. ఆమేకు అడ్డు వచ్చిన ఆ నిబంధనను అధిగమించి గత ఎన్నికల్లో, అంతకుముందు ఎన్నికల్లో కొంత మంది నేతలు కుటుంబ సభ్యులు టికెట్లు సాధించారు. ఇందులో భాగంగానే ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన భార్య ఇద్దరు పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలిచారు. అలాగే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు సైతం టికెట్టు దక్కిన విషయం తెలిసిందే!. సోనియాగాంధీ (రాయ్‌బరేలి), ఆమె తనయుడు రాహుల్ గాంధీ(అమేథీ) ఇద్దరూ పోటీ చేశారు. దీన్ని ఆసరాగా చేసుకుని జాతీయస్థాయిలోని పలు వురు సీనియర్లు, అధిష్టానం వద్ద పలుకుబడి కలిగిన నాయకులు తమతోపాటు తమ వార సులను గత ఎన్నికల్లో బరిలోకి దించారు. రాష్ట్రం లోనూ కొందరు ముఖ్యులు ఒకే కుటుంబం నుంచి ఇద్దరేసి చొప్పున పోటీ చేశారు. అయితే ఏఐసీసీ అధ్యక్షుడిగా రాహుల్‌గాంధీ బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో టికెట్లపై మార్గదర్శకాలు ఎలా ఉంటాయోనని పార్టీలోని సీనియర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

గత ఎన్నికల్లో ఇలా..

రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఒకే కుటుంబం నుంచి దాదాపు ఏడుగురు ముఖ్య నేతలు కాంగ్రెస్ టికెట్లను సాధించారు. అప్పుడు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన సతీమణి పద్మావతికి కోదాడ టికెట్‌ను సాధించుకోగలిగారు. అదే జిల్లాకు చెందిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సోదరులు కూడా టికెట్ సాధించారు. మాజీ మంత్రులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రాంరెడ్డి వెంకటరెడ్డి, పార్టీ ముఖ్య నేతలు మల్లు రవి, మల్లు భట్టివిక్రమార్క, మాజీమంత్రి జి.వినోద్, జి.వివేక్ టికెట్లు పొందారు. వీరితోపాటు మాజీమంత్రి రెడ్యానాయక్, ఆయన కుమార్తె కవిత టికెట్లు సాధించారు. మాజీ మంత్రి డీకే అరుణ, ఆమె సోదరుడు రామ్మోహన్‌రెడ్డి టికెట్లు పొందారు. అయితే ఇప్పుడు వీరిలో చాలామంది కాంగ్రెస్‌ను వీడారు. మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా ఉంటూ మరణించారు. జి.వివేక్, జి.వినోద్ ఇద్దరూ టీఆర్ఎస్‌లో చేరిపోయారు. మాజీ మంత్రి రెడ్యానాయక్, ఆయన కుమార్తె కవిత టీఆర్ఎస్‌లో చేరారు. మాజీమంత్రి డి.కె.అరుణ కాంగ్రెస్‌లోనే ఉండగా ఆమె సోదరుడు రామ్మోహన్‌రెడ్డి మాత్రం టీఆర్ఎస్‌లో చేరారు. దీంతో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌లో వారసుల టికెట్ల కోసం పోరాడే వారి జాబితా మారనుంది.

20 మందికిపైగా సిద్ధం

ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. దాదాపు 20 మందికి పైగా కాంగ్రెస్ ముఖ్య నేతల వారసులు రాజకీయాల్లోకి రావడానికి సిద్ధమవుతున్నారు. పార్టీ బాధ్యతలు రాహుల్‌కు అప్పగించిన సోనియా రాజకీయాల నుంచి కూడా వైదొలుగుతున్నట్టు ఇటీవలే ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో ఆమె ఎంపీగానైనా పోటీ చేస్తారా? రాయ్‌బరేలిలో ఆమె కూతురు ప్రియాంక పోటీలో ఉంటారా అన్న దానిపై నేతలు ఆసక్తిగా ఉన్నారు. సోనియా లేదా ప్రియాంక ఎవరైనా పోటీ చేస్తే వారసులకు టికెట్లు ఇప్పించడం సులువు అవుతుందని సీనియర్లు భావిస్తున్నారు. అలా కాకుండా రాహుల్ ఒక్కరే పోటీలో ఉండి, ఆ కుటుంబం నుంచి ఎవరూ బరిలో లేకుంటే టికెట్లు ఇప్పించుకోవడం పెద్ద సమస్య అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితితుల దృష్ట్యా ఒకే కుటుంబం, ఒకే వ్యక్తి పోటీ అన్న నిబంధనలు ఏమాత్రం అమలు చేయబోరని సీనియర్‌నేతులు అంటున్నారు.

వచ్చే ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న వారసుల జాబితా..

కె.జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి
పొన్నాల లక్ష్మయ్య కోడలు వైశాలి
సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి
సర్వే సత్యనారాయణ అల్లుడు క్రిశాంక్
జె.గీతారెడ్డి కూతురు మేఘనారెడ్డి
రాంరెడ్డి దామోదర్‌రెడ్డి కుమారుడు నరోత్తమ్‌రెడ్డి
డీకే అరుణ కుమార్తె స్నిగ్ధ
మర్రి శశిధర్‌రెడ్డి కుమారుడు మర్రి ఆదిత్యా రెడ్డి
ఎం.అంజన్‌కుమార్ యాదవ్ కుమారుడు అనిల్‌కుమార్ యాదవ్

కత్తి మహేష్ - పవన్ ఫ్యాన్స్ ప్రెస్‌క్లబ్‌లో ఉద్రిక్తత!



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పవన్ కల్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తున్న కత్తి మహేష్‌ను అడ్డుకునేందుకు ఆయన అభిమానులు భారీగా విచ్చేశారు. చర్చకు రావాలంటూ పవన్ కల్యాణ్‌కు శనివారం ఓపెన్ ఛాలెంజ్ చేసిన కత్తి మహేష్.. తాను అన్నట్లుగానే ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు వచ్చారు. పవన్ అభిమానులు సోషల్ మీడియాలో తనపై చేస్తున్న వ్యాఖ్యలను కత్తి మహేష్ ప్రస్తావించారు. పవన్ ఫ్యాన్స్ తనపై సామాజిక దాడి చేస్తున్నారని, వెబ్‌సైట్‌లో తనపై, తన కుటుంబంపై తప్పుడు రాతలు రాస్తున్నారని కత్తి మహేష్ ఆరోపించారు. తన కుటుంబ సభ్యుల ఫొటోలు సోషల్ మీడియాలో పెట్టి తనను మానసిక క్షోభకు గురి చేశారని కత్తి అన్నారు. ఈ సమస్యకు పవన్ నుంచి పరిష్కారం వస్తుందనుకున్నానని, కానీ పవన్ ఒక్క మాట కూడా మాట్లాడలేదని కత్తి వ్యాఖ్యానించారు. తన అభిప్రాయాలను వ్యక్తం చేసేందుకే ప్రెస్‌క్లబ్‌కు వచ్చానని, తన రక్షణ బాధ్యత ప్రభుత్వానిదే అని కత్తి మహేష్ చెప్పారు. కత్తి మహేష్ ప్రెస్‌క్లబ్‌కు చేరుకున్నాడన్న సమాచారం తెలుసుకున్న పవన్ అభిమానులు భారీ సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. నీకు సమాధానం చెప్పేందుకు పవన్ కల్యాణ్ ఎందుకు.. మేము చాలు అంటూ అభిమానులు ప్రెస్‌క్లబ్ లోపలికి దూసుకు వస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. పలువురు ఫ్యాన్స్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

జగన్ అడుగులు... బాబు గుండెల్లో గుబులు

చిత్తూరు, మేజర్‌న్యూస్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రకు వస్తున్న స్పందన ఓర్వలేకే ఏపీ సీఎం చంద్రబాబు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రోజా తెలిపారు. చంద్రబాబు సొంత జిల్లా(చిత్తూరు)లో వైఎస్ జగన్ అడుగులు పడుతుంటే అవి ఆయన గుండెల్లో దిగుతున్నాయని ఆమె అన్నారు. ఆదివారం ఉదయం చిత్తూరులో ఆమె మీడియాతో మాట్లాడారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవని నారా లోకేష్ కోసం చంద్రబాబు దేవాలయాలన్నింటిని అప్రతిష్టపాలు చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. వనజాక్షి, పుష్కరాల తొక్కిసలాట విచారణ మాదిరిగానే దుర్గ గుడిలో తాంత్రిక పూజల వ్యవహారాన్ని పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఈవోపై నెపం నెట్టేసి తప్పించుకునే యత్నాలు చేస్తున్నారని రోజా చెప్పారు. పూజలు జరిగినట్లు సాక్షాత్తూ పాలక మండలే అంగీకరించింది, ఒక్క దుర్గ గుడిలోనే కాదు ఇతర ఆలయాల్లో కూడా పూజలు చేశారని ఆమె పేర్కొన్నారు. హిందూ సాంప్రదాయాలను అవమానపరుస్తున్న చంద్రబాబుకు దేవుడే తగిన శాస్తి చేస్తాడు అని ఆమె తెలిపారు. ఓటర్లు సిగ్గుపడాలి, మత్స్యకారుల తాట తీస్తా అని చంద్రబాబు బెదిరించడం దారుణమని రోజా అన్నారు. ఇక ఓవైపు ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ప్రజల ఆశీర్వాదంతో ప్రజాసంకల్పయాత్ర ముందుకు కొనసాగిస్తుంటే, మరోవైపు ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం పోలీసుల సహకారంతో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నారని ఆమె ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇష్టం లేకపోయినా వారిని బలవంతం చేసి జన్మభూమికి తరలిస్తున్నారని రోజా చెప్పారు

మంత్రి మాణిక్యాలరావును బర్తరఫ్ చేయాలి

విజయవాడ, మేజర్‌న్యూస్: దుర్గగుడిలో తాంత్రిక పూజల వ్యవహారంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావును బర్తరఫ్ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని ప్రధాని నరేంద్ర మోదీ కంట్రోల్ చేస్తున్నారని, మోదీ నియంత పోకడలు రోజు రోజుకు ఎక్కువైపోతున్నాయని, మోదీకి అనుకూలంగా లేకపోతే సీబీఐతో దాడులు చేయించటం పరిపాటిగా మారిందన్నారు.

ఇక 'మిషన్' హైదరాబాద్

- రూ.లక్ష కోట్లతో మరో భారీ ప్రాజెక్టు?
- భగీరథ తరహాలో విదేశీ రుణ సంస్థలు, బ్యాంకుల నుంచి రుణం
- భగీరథ ప్రాజెక్టు పట్టాలెక్కిన తరువాత శ్రీకారం
- వచ్చే ఏడాదిన్నర నగరం అభివృద్ధిపైనే దృష్టి
- అధికారులు, గ్రేటర్ నేతలతో ఇప్పటికే సీఎం మంతనాలు





తెలంగాణ ముఖ్యమంత్రి బృహత్‌పథకాలు రూపొందించడంతో మిన్న. సీఎం మదిలో వచ్చిన వెంటనే బృహత్ పథకాలను పకడ్బందీగా ప్రణాళికలు చేసి, అమలు చేసే బాధ్యతను పూర్తిగా ఆయనే తీసుకుంటున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు చేపట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, నీటిపారుదల ప్రాజెక్టుల తరహాలో త్వరలోనే హైదరాబాద్ మహానగరాభివృద్ధికి మరో భారీ ప్రాజెక్టును ప్రారంభించేందుకు గులాబిదళపతి, సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సర్వం సిద్ధం చేస్తున్నారు. మిషన్ భగీరథ, మిషన్‌కాకతీయ, నీటిపారుదల ప్రాజెక్టులు ప్రారంభించి, వాటి పనులు నిత్యం పర్యవేక్షిస్తుండడంతో నిర్ణీతకాలానికి ముందే అవి పూర్తి అవుతున్నాయి. మిషన్‌భగీరథ ప్రాజెక్టు ప్రారంభించి రెండున్నరేళ్లలోనే పనులు పూర్తికి ముఖ్యమంత్రి కేసీఆర్ నిత్యం పర్యవేక్షిస్తూ, అధికారులను, నిర్మాణ సంస్థ ఏజెన్సీలను ఉరుకులు పెట్టిస్తున్నారు. మిషన్ హైదరాబాద్ ప్రాజెక్టు ప్రారంభించి ఇలానే ముందుకు తీసుకవెళ్లాలన్నది ముఖ్యమంత్రి భావిస్తున్నారు.

రాష్ట్రానికి ఆదాయంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమైన రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కల. దేశంలోనే కాకుండా ప్రపంచ నగరాల సరసన హైదరాబాద్‌ను నిర్మిస్తామని పలు సార్లు సీఎం ప్రకటించిన విషయం విధితమే.!. ముఖ్యమంత్రి తాను చేసిన ప్రకటనలు నిజం చేసేందుకు సుమారు రూ.లక్ష వ్యయంతో 'మిషన్ హైదరాబాద్'పేరుతో మరో భగీరథ ప్రయత్నం చేయాలని నిర్ణయించారు. వందేళ్లపైబడ్డ చరిత్ర ఉన్న రాజధాని నగరం హైదరాబాద్ రూపురేఖలు మార్చేలా భారీ అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తున్నారు. విశ్వనగరం నిర్మాణంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏకంగా రూ.లక్ష కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రాథమిక అంచనాలు రూపొందించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఇంటింటికీ నల్లా ద్వారా శుద్ధిచేసిన తాగునీటిని అందించే మిషన్ భగీరథ పనులు మరో ఆరు మాసాల్లో పూర్తికానున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన వెంటనే హైదరాబాద్ సమగ్రాభివృద్ధికి మరో బృహత్తర ప్రాజెక్టు ప్రకటించాలని సీఎం యోచిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధి లక్ష్యంగా చేపట్టే కార్యక్రమం కావటంతో మిషన్ హైదరాబాద్ పేరుతో ఈ ప్రాజెక్టును ప్రకటించే అవకాశాలున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ కార్యక్రమం రూపురేఖలు, కార్యాచరణ రూట్‌మ్యాప్ అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం సమాలోచనలు చేశారు. కొత్త రాష్ట్రంలో అధికారం చేపట్టాక ఇంటింటికీ తాగునీరు అందించేందుకు రూ.43 వేలపైచిలుకు కోట్లతో మిషన్ భగీరథ పథకం చేపట్టిన సంగతి తెలిసిందే. మరో ఆరు మాసాల్లోగా ఈ పనులన్నీ పూర్తవుతాయని ముఖ్యమంత్రి ధీమాతో ఉన్నారు. వచ్చే ఎన్నికల్లోగా ఇంటింటికీ నల్లా నీటిని అందించకపోతే ఓట్లు అడగబోమని సీఎం చేసిన సవాలుకు అనుగుణంగానే ఈ ప్రాజెక్టు పనులు రాత్రింబవళ్లు శరవేగంగా కొనసాగాయి. మరోవైపు రూ.25 వేల కోట్ల అంచనాలతో చేపట్టిన మిషన్ కాకతీయ చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం కూడా ఆశించిన ఫలితాలను అందించింది. ఈ కార్యక్రమాలన్నీ దేశంలోనే వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. దీంతో అదే స్థాయిలో మిషన్ హైదరాబాద్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టి.. నిర్ణీత గడువులోగా అమలు చేయాలని సీఎం భావిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలోని మంత్రులు, ఎమ్మెల్యేలు తమ ప్రాంతంలో అభివృద్ధి పనులు మంజూరు చేయాలని కోరుతూ పంపిన ప్రతిపాదనలన్నీ సీఎం వద్దే పెట్టుకున్నారు. ఇప్పుడు చిన్నచిన్న అభివృద్ధి పనులు, ప్రతిపాదనలు వద్దు. భారీ మిషన్ తరహాలో అభివృద్ధి చేద్దాం. వచ్చే ఏడాదిన్నర హైదరాబాద్ అభివృద్ధిపైనే దృష్టి సారిద్దామని అని ఇటీవల తనను కలసిన ఎమ్మెల్యేలతో సీఎం అన్నట్టు తెలిసింది.

సమస్యలకు పరిష్కారం: రోజు రోజుకు విస్తరిస్తున్నర హైదరాబాద్ మహానగరంలో సమస్యలు కూడా అంతగానే విస్తరిస్తున్నాయి. ముఖ్యంగా ట్రాఫిక్, వర్షం పడితే జలమయమవుతున్న రోడ్లు, నిజాంకాలంనాటి మురుగునీటి కాలువల పరిస్థితిలాంటి సమస్యలు వెంటాడుతున్నాయి. వర్షపునీరు, మురుగునీరు రోడ్లపై ప్రవహించడంతో రోడ్లన్నీ పదే పదే పాడవుతున్నాయి. ఇవన్నీ హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి హోదాకు విఘాతం కల్పిస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌నగరం వేగంగా విస్తరిస్తున్నది. దీనితో పాటు జనాభా గణనీయంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో నగరంలో అంతర్జాతీయ పెట్టుబడులు రావాలంటే మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే కొత్త కార్యక్రమానికి రూపకల్పన చేస్తున్నారు.

భారీగా నిధుల సమీకరణ: గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల సమయంలోనే ప్రభుత్వం హైదరాబాద్ అభివృద్ధికి భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. ప్రాథమికంగా రూపొందించిన అంచనాల ప్రకారం రూ.83,950 కోట్ల వ్యయంతో అప్పట్లో ప్రత్యేక ప్రాజెక్టు రిపోర్టు రూపొందించారు. హైదరాబాద్‌ను సుందర నగరంగా మార్చాలంటే ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తేనే సాధ్యమవుతుందని సీఎం భావిస్తున్నారు. మిషన్‌భగీరథ తరహాలోనే 'మిషన్ హైదరాబాద్' కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ఏకంగా రూ.లక్షకోట్లు విదేశీ రుణ సంస్థలు, బ్యాంకుల నుంచి రుణసాయం తీసుకోవటంతోపాటు వీలైనన్ని మార్గాల్లో నిధులు సమీకరించేందుకు వ్యూహరచనను సిద్ధం చేశారు. మొత్తం ప్రాజెక్టు అమలుకు నాలుగేళ్ల వ్యవధి పడుతుందని, కొన్ని పనులను వచ్చే ఎన్నికల నాటికి పూర్తి చేయాలని భావిస్తున్నారు.

రోడ్లు, రవాణాపైనే నజర్: కొత్త మిషన్‌లో భాగంగా ప్రధానంగా రోడ్లు, రవాణాతో పాటు మురుగునీటి కాల్వలపై దృష్టి సారిస్తారు. ఇప్పటికే మెట్రో రైలు మొదటి దశ ప్రారంభం కావడంతో మెట్రో రెండో దశ వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టిపెట్టారు. అలాగే ఎంఎంటీఎస్ విస్తరణను కొత్త ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్నారు. వీటితోపాటు స్ట్రాటజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా ఫ్లై ఓవర్, స్కై వేలు, హైదరాబాద్ పరిసర పట్టణాలను కలిపే కౌంటర్ మాగ్నెట్ రోడ్లు, అత్యాధునిక బస్‌బేలు, పార్కింగ్‌లు, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మిస్తారు. పర్యాటక ప్రాంతాల వద్ద విదేశీయులను ఆకర్షించేలా ఏర్పాట్లతోపాటు అక్కడ ఉండే స్టాల్స్, తోపుడుబండ్లను కూడా ప్రభుత్వమే డిజైన్ చేసి ఇవ్వనుంది.

స్టార్ హోటళ్లు, మాల్స్‌తోపాటు హుస్సేన్‌సాగర్ పరిసరాలను అందంగా తీర్చిదిద్దుతారు. మిషన్ హైదరాబాద్‌లో భాగంగా పాత, శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాలను కొన్నింటిని పరిరక్షిస్తారు. కొన్నింటి స్థానంలో అదే నమూనాలో కొత్తవి నిర్మిస్తారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కల్చరల్ సెంటర్లు, థీమ్ పార్కులు ఏర్పాటు చేస్తారు. అత్యాధునికంగా కూరగాయలు, నాన్‌వెజిటేరియన్ మార్కెట్లు, మినీ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తారు. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ, జంక్షన్లను అభివృద్ధి చేస్తారు. మూసీ రివర్ ఫ్రంటును అత్యంత సుందరంగా అభివృద్ధి చేస్తారు.

మిషన్ హైదరాబాద్ ప్రాథమిక అంచాలు

(రూ.కోట్లలో)

రోడ్లు, రహదారులు	25,783
ఈస్ట్ వెస్ట్ మూసీ రోడ్	7,775
హెచ్‌ఎండీఏ గ్రిడ్ రోడ్లు	6,000
మౌలిక వసతుల కల్పన	13,998
ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు	42
మూసీ రివర్ ఫ్రంట్	2,966
డబుల్ బెడ్రూం ఇళ్లు	7,788
శ్మశాన వాటికలు	25
హుస్సేన్ సాగర్ సుందరీకరణ	141.50
నీటి సరఫరా	12,531
డ్రైనేజీ వ్యవస్థ మెరుగు	6,900

'పేదల హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రసార మాధ్యమాలదే'

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో పేదలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలు, మహిళావర్గాలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు దాడులు, దౌర్జన్యాలు ప్రసారసాధనాలు ముందుండి వెలికితీసి ఆయా వర్గాలకు న్యాయం చేసేందుకు కృషి చేయాలని తెలంగాణ లేబర్‌పార్టీ అధ్యక్షుడు గౌర్రె రమేష్ అన్నారు. తెలంగాణ లేబర్‌పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యంలో ప్రసారమాధ్యమాల పాత్ర అన్న అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమాజంలో జరగుతోన్న అన్యాయానికి వెలికితీస్తోన్న జర్నలిస్టులపై కూడా దాడులు జరగుతున్నాయని, కొన్ని సందర్భాల్లో జర్నలిస్టులు హత్యకు గురయిన సంఘటనలున్నాయన్నారు. దాడికి గురైన, హత్యకాబడిన జర్నలిస్టు కుటుంబాల్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని గౌర్రె రమేష్ డిమాండ్ చేశారు. మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి 10 లక్షల రూ.ల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ రాజకీయపక్షాలకు చెందిన నేతలు పాల్గొని ప్రజాస్వామ్య ప్రసార మాధ్యమాల పాత్రపై చర్చించారు. జర్నలిస్టుల సాధక బాధకాలపై తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశానికి తెలంగాణ లేబర్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీరాములు వందన సమర్పణ చేశారు.

ప్రజాసంకల్పయాత్ర 55వ రోజు సాగిందిలా



చిత్తూరు, మేజర్‌న్యూస్: ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. ఆదివారం ఉదయం పూడిబట్లబయలు గ్రామంలో దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన వైఎస్ జగన్ అనంతరం పార్టీ జెండాను ఎగురవేసి 55వ రోజు పాదయాత్రను ప్రారంభించారు. గుండ్లగుట్లపల్లి మీదుగా దామల చెరువు చేరుకొని రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు. తర్వాత 12 గంటలకు భోజన విరామం తీసుకున్నారు. విరామం అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకుపాదయాత్ర తిరిగి ప్రారంభించారు. పూతలపట్టు నియోజక వర్గంలోకి వైఎస్ జగన్ ప్రవేశించారు. గొట్టాల క్రాస్ రోడ్డు మీదుగా గుండ్లపల్లి చేరుకొని వైఎస్ఆర్ విగ్రహం, పార్టీ జెండాను ఆవిష్కరించారు. తరువాత సవటపల్లి, పొలకల సంతగేట్, పాటూరు మీదుగా చౌడుపల్లిక్రాస్‌రోడ్డు వరకూ పాదయాత్ర కొనసాగింది. సాయంత్రం 6గంటలకు మొరవ పాటూరు వద్ద ప్రజాసంకల్పయాత్ర ముగిసింది.

విదేశీ మద్యం కొన్నవారికీ జైలే: అకున్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో కోటి రూపాయల విలువైన విదేశీ మద్యాన్ని అబ్కారీ శాఖ అధికారులు పట్టుకున్నారు. విదేశీ మద్యం సహా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. 8 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారిని ఆదివారం సాయంత్రం మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను అబ్కారీ శాఖ డైరెక్టర్ అకున్ సబర్వాల్ వెల్లడించారు. విదేశీ మద్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తున్న నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. నెలకు 600 నుంచి 800 బాటిళ్ల విదేశీ మద్యం విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. నెలలో రూ.50లక్షల విలువైన విదేశీ మద్యాన్ని హైదరాబాద్ తీసుకొచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. విదేశీ మద్యం కొన్నవారికి 3 నుంచి పదేళ్ల పాటు జైలు శిక్ష పడుతుందని వెల్లడించారు. విదేశీ మద్యాన్ని ఎవరూ కొనొద్దని ప్రజలకు సూచించారు.

ప్రభుత్వాల వైఫల్యాలే రైతుల ఆత్మహత్యలు : ఏఐకేఎమ్మెస్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశానికి అన్నం పెట్టే రైతన్న సంక్షేమం కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడం ఫలితంగానే దేశ వ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని అఖిల భారత రైతాంగ మజ్దూర్ సభ జాతీయ నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం విద్యానగర్ సీపీ భవన్‌లో ఏఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా రైతాంగం నీటి సమస్య, పంటల గిట్టుబాటు ధర, కరువు, విత్తనాలు, రుణమాఫీ సమస్యలపై నిరసన తెలిపే కార్యక్రమాలను తీవ్రతరం చేశామని తెలిపారు. ఈ క్రమంలోనే రైతాంగ ఉద్యమాలను అణచడానికి పాలకులు రైతాంగంపై నిర్భంధాన్ని ఉపయోగించుతుందన్నారు. ఈ మధ్య కాలంలో తమిళనాడు రైతులు ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద వినూత్న రీతిలో నిరసన తెలియజేసిన సంగతిని గుర్తు చేశారు. మధ్యప్రదేశ్‌లో న్యాయమైన డిమాండ్‌కోసం రైతులు నిరసన తెలుపగా వారిపై ఆ రాష్ట్ర ప్రభుత్వం కాల్పులు జరిపించి, 5గురి రైతుల మరణానికి కారణమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా బలమైన రైతాంగం ఉద్యమాన్ని నిర్మించడానికి రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ, కర్ణాటకలో కిసాన్ ముక్తి యాత్రను నిర్వహించి, రైతాంగాన్ని సంఘటిత పరిచామని ఆయన తెలిపారు. రైతు సమస్యలపై ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి అచ్చుత రామారావు, మండల వెంకన్న, రణధీర్, దేశెట్టి రామచంద్రయ్య, బూర్గ వెంకటయ్య, ఎల్.భీమన్న తదితరులు పాల్గొన్నారు.



పోలవరం కోసం ధవళేశ్వరం నుంచి పాదయాత్ర ప్రారంభించిన కెవిపి రామా చద్రరావు

22 నుంచి పులులు, వన్యప్రాణుల గణన

- సర్వేలో పాల్గొనే వాలంటీర్లతో అరణ్య భవన్‌లో సమావేశం
- ప్రాజెక్టు వివరాలను వెల్లడించిన అటవీ శాఖ అధికారులు
- హాజరైన విద్యార్థులు, ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: పీల్చేగాలితో సహా, జీవించే పరిస్థితులు.. ఇలా ప్రకృతి మనకు ఎంతో ఇచ్చింది, ఆ ప్రకృతికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలి. ఇదీ అరణ్య భవన్ కు స్వచ్ఛందంగా వచ్చిన వాలంటీర్ల మనోగతం. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే పులులు, జంతు జనగణన, ఆవాసాల గుర్తింపులో ..మేము సైతం అంటున్నారు వీరంతా. ఇంటర్ నుంచి రీసెర్చ్ స్కాలర్ చదువుతున్నవాళ్లు, సాఫ్ట్ వేర్ నుంచి వ్యాపారి దాకా, యువత నుంచి రిటైరైన సీనియర్ సిటిజన్ దాకా త్వరలో ప్రారంభమయ్యే పులుల జనగణనలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపుతున్నారు. అటవీ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు అరణ్య భవన్ కు పెద్ద సంఖ్యలో వాలంటీర్లు తరలి వచ్చారు. అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని, జంతుజాలం లెక్కింపులో పాటించాల్సిన నియమాలు, అడవుల్లో చేయకూడని పనులు గురించి తెలుసుకున్నారు. తమ వృత్తి జీవతం నుంచి కొంత విరామం తీసుకుని అటవీ శాఖ చేపట్టిన బృహత్ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతామంటున్నారు. ఈ నెల 22 నుంచి 29 మధ్య తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అడవుల్లో జరిగే సర్వేలో పాల్గొనేందుకు అవసరమైన విషయాలను అరణ్య భవన్ లో జరిగిన వర్క్ షాపులో తెలుసుకున్నారు. (వైల్డ్ లైఫ్) డాక్టర్ మనోరంజన్ బంజా, (ఐ టీ, పబ్లిసిటీ) పి. రఘువీర్, వైల్డ్ లైఫ్ ఏ. శంకరన్ అటవీశాఖ తరపున హాజరై వాలంటీర్లకు వివరాలు అందించారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ సర్వే దేశ వ్యాప్తంగా ఒకే సారి జరుగుతోందని, నాలుగేళ్ల కోసారి జరిగే ఈ సర్వే ఆధారంగా అడవులు, జంతుజాలం రక్షణపై కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని డాక్టర్ మనోరంజన్ భాంజా వివరించారు. జంతువుల జనగణన జరిగే విధానం, అడవుల్లో వ్యవహరించాల్సిన తీరుపై వైల్డ్ లైఫ్ నిపుణులు శంకరన్ వివరించారు. తెలంగాణ అడవుల్లో ఉన్న జంతువులు, అడుగులు, విసర్జితాల ఆధారంగా అవి ఏ జంతువులో గుర్తించటం, వాటిని వాలంటీర్లకు ముందే ఇచ్చిన ప్రొఫార్మాలో ఎలా నమోదు చేయాలన్న విషయాలను తెలిపారు. మొత్తం మూడు వేలకు పైగా ఉన్న అటవీ బీట్ ల్లో స్థానిక అధికారులు, సిబ్బదికి తోడుగా వాలంటీర్లను నియమించనున్నట్లు, జంతువుల జనగణనలో పాల్గొనే వాలంటీర్లు వాతావరణ సమతుల్యత, అడవుల భద్రతపై తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు అటవీ సంరక్షణ ప్రధాన అధికారి రఘువీర్ తెలిపారు. ప్రతీ రోజు ఉదయం ఆరు నుంచి అడవుల పరిశీలన ప్రారంభమౌతుందని, మొదటి మూడు రోజులు మాంసాహార జంతువులు, ఆ తర్వాతి మూడు రోజులు శాఖాహార జంతువులు, వృక్ష జాతుల గుర్తింపు, నమోదు ప్రక్రియ ఉంటుందని అధికారులు వెల్లడించారు. అన్ని రాష్ట్రాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా కేంద్రం తదుపరి దశలో దేశం మొత్తం మీద జంతువులు, అడవుల్లో వృక్ష జాతుల గణాంకాలను వెల్లడించటంతో పాటు, కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు. మానవులు, సమాజం మనుగడ మొత్తం పర్యావరణ రక్షణ, సమతుల్యత పై ఆధారపడి ఉందన్న అధికారులు, వాలంటీర్లందరూ అడవిలో గడిపే సమయంలో స్థానికులతో సమావేశం కావాలని, అడవి భద్రత, అగ్ని ప్రమాదాల నివారణ కోసం తమ వంత పాత్ర పోషించేలా వారిని జాగృతం చేయాలన్నారు.

తెలంగాణలోను గుజరాత్ ఫార్ములా

- మందకృష్ణకు మద్దతు వెనుక మతలబు ఇదేనా?
- దళిత, బీసీ ఓట్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు
- మాదిగలకు టీఆర్ఎస్ పెద్దపీట
- ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందన్న నేతలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గుజరాత్ ఎన్నికలవిధానాన్ని రానున్నా ఎన్నికల్లో అమలు చేయాలని భావిస్తోన్న తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఆదిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణలో బడుగుల్ని, దళితుల్ని కలుపుకువెళ్లాలని భావిస్తోన్న టీ–పీసీసీ నాయకత్వం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న ఉద్యమానికి మద్దతునివాలని నిర్ణయించింది. శాంతియుతంగా ఆయన దీక్ష చేస్తుంటే చేయడాన్ని టీ–పీసీసీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఆమరణ దీక్ష చేయడం రాజ్యాంగ విరుద్ధమా? టీపీసీసీ అధ్యక్షుడు ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. మందకృష్ణ దీక్షకు ప్రభుత్వం ఎందుకు అనుమతించడం లేదని నిలదీశారు. మందకృష్ణను అరెస్టు చేయడం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన్ని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. వర్గీకరణ కోసం వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లాలని పట్టుబట్టారు. వర్గీకరణపై సీఎం కేసీఆర్ ఇంకా నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దళిత సంఘాలతో కలసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిగలకు వ్యతిరేకి అని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీనిచ్చిన టీఆర్ఎస్, ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వర్గీకరణపై అసెంబ్లీలో మాట్లాడకుండా సీఎం కేసీఆర్ మాదిగల గొంతునొక్కుతున్నారని విమర్శించారు. వర్గీకరణ డిమాండ్ చేస్తున్న మందకృష్ణను జైల్లో పెట్టడం అప్రజాస్వామికమని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌ను గద్దె దించేది మాదిగ జాతేనని అని ఆయన హెచ్చరించారు. మందకృష్ణ చేస్తున్న ఉద్యమానికి మద్దతునివడం ద్వారా మాదిగ, మాదిగ ఉప కులాల దగ్గరవచ్చున్నది టీ–కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. తెలంగాణ ఉన్నా మాదిగలు, మాదిగ ఉప కులాల ఓట్లను రానున్నా ఎన్నికల్లో తమకు అనుకూలంగా మల్చుకోవచ్చన్న కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. గుజరాత్‌తోను ఇదే తరహాలో దళిత, బీసీ ఓట్లను కొల్లగొట్టడంలో కాంగ్రెస్ పార్టీ సక్సెసయిన విషయం తెలిసిందేనని రాజకీయపరిశీలకులు విశ్లేషిస్తున్నారు. తెలంగాణలో రాజకీయపార్టీల గెలుపోటముల్ని శాసించే సత్తా కలిగిన దళిత, బీసీ ఓట్లపై కన్నేసిన కాంగ్రెస్ ఆదిశగా తొలుత మాదిగలు, మాదిగ ఉపకులాల్ని తమవైపు తిప్పుకునే ప్రయత్నంలో భాగంగా మందకృష్ణ చేస్తున్న ఉద్యమానికి మద్దతునివాలని నిర్ణయించిందని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. అయితే కాంగ్రెస్ ఎత్తుగడను చిత్తు చేసేందుకు టీఆర్ఎస్ నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. తెలంగాణలో మొదటి నుంచీ మాదిగలకు అండగా నిలబడింది టీఆర్ఎస్ మాత్ర మేనని ఆపార్టీ నేతలు కౌంటరిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన మాదిగ నేత లను గుర్తించి ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీచేసే అవకాశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ కల్పించారని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి గుర్తు చేశారు. 19 ఎస్సీ రిజర్వుడ్ స్థానాల్లో 12 చోట్ల మాదిగలకు పోటీచేసే అవకాశం ఇచ్చారని, 3 ఎస్సీ లోక్‌సభ స్థానాల్లో రెండు స్థానాలను మాదిగలకు ఇచ్చారని వివరించారు. ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరూ శంకించాల్సిన పనిలేదని టీఆర్ఎస్ నేత నోముల నర్సింహయ్య అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సీఎం కేసీఆర్ నిజాయితీతో వ్యవహరించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని చెప్పారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

అక్షరం

4 సోమవారం 8 జనవరి 2018

editpage@suryaa.com

ఆంధ్ర వాల్మీకి వాసుదాసు సుందరకాండ ఎందుకు చదవాలి?

రావణుడికి పరుషంగా జవాబిచ్చిన సీత



– వనం జ్వాలానరసింహారావు, హైదరాబాద్

సీతాదేవి కఠినంగా మాట్లాడుతుంటే, కోపించిన రావణుడు, అనరాని పరుషమైన మాటలతో, ఆమె పైన విరుచుకు పడ్డాడు. పురుషుడు స్త్రీలను ఎంత బ్రతిమాలుతాడో, అంతగా వారికి వశమౌతాడు. ఎంత చక్కగా మాట్లాడితే అంతగా వారితో అవమానించ బడతారు. వీడు మనకు లోబడ్డాడని అవమానిస్తారు. అట్లానే నేను మంచి మాటలంటున్నకొద్దీ, నీ నోటి కొచ్చినట్లు వాగుతున్నావు. అయినా త్రోవతప్పుతున్న గుర్రాలను సారథి బిగించి పట్టుకున్నట్లు, నీమాటల వల్ల కలిగిన కోపాన్ని, నాలోని మంచి బిగించి పట్టున్నది. అంటాడు రావణుడు.

తన కోరికకు విఘ్నం కలిగించిన వారు చంపబడాల్సినప్పటికీ, కామాతిశయంతో, దయతో, స్నేహభావంతో, దొంగతపస్విని లాంటి సీతను అవమానించాల్సిన పరిస్థితి వున్నప్పటికీ, అలాచేయకుండా సహించి వూరుకున్నానంటాడు రావణుడు. సీత అన్న పరుషపు మాటలకు అప్పుడే చంపాల్సి వున్నప్పటికీ, తనలా చేయనంటూనే, వళ్లుతెలియకుండా బెదిరించసాగాడు ఈవిధంగా:

జానకీ! ఇదివరకు పన్నెండు నెలల గడువిచ్చాను నీకు. ఇంకా రెండునెలలు మిగిలాయందులో. అంతవరకు నీమీద నమ్మకంతో వేచిచూస్తాను. ఈలోపల నువ్వు నాభార్యగా, నాపడకెక్కకపోతే, గడువు తీరిన మర్నాడే, నా వంటవాళ్లు నిన్ను, నా ఉదయం భోజనంలో నంచుకోవటానికి వండుతారు. ఇలా భయపెడుతుంటే అక్కడున్న దేవగంధర్వ స్త్రీలు, భయంతో, దుఃఖంతో, వికారమైన కళ్లతో తపించిపోయారు. కొందరు దేవతాస్త్రీలు, కంటిసైగలతో, పెదవి విరువులతో, మూతులు తిప్పుతూ, ఆమెకు ధైర్యం కలిగేటట్లు సూచిస్తూ, రావణుడికి లోబడవద్దని సలహా ఇచ్చారు.(దీన్ని బట్టి అక్కడున్నవారిలో కొందరు వాడికి భయపడి లోబడ్డా వాడిమీద ప్రేమలేదని అర్థమౌతున్నది)

దేవతాస్త్రీలు చేసిన సైగల్తో ధైర్యం పెరిగింది సీతలో. రావణుడికి దేహబలముంటే తనకు పాతివ్రత్య బలముందికదా.....వీడు తననేమి చేయగలడన్న ధైర్యం కలిగి వాడితో ఈవిధంగా అంటుంది:రావణా నీమంచి కోరేవారెవ్వరూ ఈ వూళ్లోలేరు. నువ్వు తప్పుచేస్తుంటే, చెయ్యొద్దు అని ఒక్కరూ ఎందుకు చెప్పడంలేదు? నీ తప్పులను సరిదిద్దకుండా ఉపేక్షించడం కూడా తప్పే. ఈ పాపం నీ ఒక్కడితో పోదు. నీ పాప ఫలం ఉపేక్షిస్తున్నవారూ అనుభవించవలసిందే. ఇంద్రుడికి శచీదేవిలా, నేను శ్రీరామచంద్రమూర్తి భార్యను. ఇలాంటి నన్ను, మూఢుడవైన నీవు తప్ప, ఈప్రపంచంలో, మరెవ్వరూ కోరరు. నువ్వెన్నో చెడ్డ మాటలంటున్నావు. ఆపాప ఫలం నిన్ను వదలదు. నువ్వెక్కడికిపోయినా నిన్ను వెన్నంటి మింగుతుంది.

మదపుటేనుగుతో, పనికిరాని, అల్పమైన చెవులపిల్లి, యుద్ధం చేసే ప్రయత్నమెలావుంటుందో, నాభర్తతో నువ్వు పోరాడితే అంతేనని తెలుసుకో. వంచనతో నన్ను రామచంద్రమూర్తికి దూరం చేసావు. దొంగిలించి తెచ్చావు. ఆపని చేసినందుకు సిగ్గెందుకు పడవు? నీదీ ఒకపౌరుషమేనా? నువ్వు నన్ను దొంగిలించి తెస్తున్నప్పుడు, ఏమాత్రం నామగడి దృష్టిలో పడ్డా, ఆయనబాణంలోని చురుకుదనామ్, బలం తెలుసుకుని వుండేవాడివి.

కామంతో నన్నేచూస్తున్న నీ వికారపు నలువు, పసుపు రంగు కనుగుడ్లు ఎందుకు నేలపైన పడిపోవు? దశరథుడి కోడలినై, నిర్మల కీర్తిగల రాముడి ధర్మపత్నినైన నన్ను, పనికిమాలిన మాటలన్న నీనాలుక ఎందుకు రెండు భాగాలుగా చీలిపోదో? నిన్ను చంపడానికి శ్రీరాముడంతడి వాడు రావాల్నా?



నేనే నిన్ను భస్మం చేయలేనా? ఆ శక్తి వున్నా ఎందుకు చేయడం లేదంటే, నేను కేవలం పరతంత్రురాలినైనందునే! నారక్షణ భారం నాభర్తపైన వేసాను. నేను స్వతంత్రించి నిన్ను చంపితే, నా పారతంత్ర్య వ్రతానికి హానికలుగుతుంది. నా ప్రాణాలు పోయినా, స్వరూప-స్వభావాన్ని విడువను. అలాచేస్తే, నాకు స్వరూప హాని కలుగుతుంది. ఆపదలో నన్ను నేనే రక్షించుకోవాలనీ, దుష్టులను శపించాలనీ, నామగడు నాకు అనుమతి ఇవ్వలేదు. నేనాయన సొమ్మును. ఆయన నాదైవం, స్వామి. స్వామికాబట్టి, తనసొమ్ము తానే కాపాడుకోవాలి. సొమ్ముంటే అనుభవించేదాయనే. పోగొట్టుకుంటే నష్టపోయేదీ ఆయనే. నా ఉనికి ఆయన నిమిత్తమేకాని, నాకొరకు కానేకాదు. కాబట్టి ఆయన ఆజ్ఞలేని ఏపనైనా నేనెందుకు చేస్తాను? అందువల్ల నిన్ను భస్మం చేయడానికి కారణమున్నప్పటికీ, నేను చేయగలిగి వున్నప్పటికీ, చేయకుండా వూరుకుంటున్నాను. హతోభవ అంటే చచ్చిపడి పోతావు. కాబట్టి నీవు నన్నేమిచేయగలవురా? నిన్ను చంపేందుకు దైవమే నిన్నిట్లాడిస్తున్నాడు. నీ అంతట నీవే నీ చావుకు సిద్ధపడుతుంటే, నేనెందు కాపని చేయాలి? బెల్లం తినిచస్తానంటే, విషం ఎందుకివ్వాలి?

రామచంద్రమూర్తి అన్తటి శూరుడవు కావు. అయినప్పటికీ, శూరుడవన్న పేరు తెచ్చుకున్నావు. బలవంతుడివి. కుబేరుడి తమ్ముడివి. కుల, బలాల వల్ల ఇంతటిగొప్పవాడవైన నువ్వు, మోసం చేసి, పరస్త్రీని దొంగిలించి తేవడం సరైన పనికాదుకదా? అని చెప్తుంది రావణుడికి. (చెరలోవున్న దేవతాస్త్రీలో, విభీషణుడి భార్యో, కూతురో, రావణాసురుడు శాపభయం వల్ల నిన్ను తాకడు, భయపడవద్దని రహస్యంగా చెప్పి వుంటారు సీతతో. రావణుడు చంపదల్చుకుంటే ఈ శాపం అడ్డం కాదు. చంపుతే చంపుతాడు....ఏమవుతుంది? తనపాతివ్రత్యానికి హాని కలగదుకదా అన్న ధైర్యం సీతకుంది).

నయాన-భయాన, సీతాదేవి చెప్పిన మాటలు రుచించని రావణుడు, క్రూరమైన తనకళ్లను పెద్దవిగాచేసి, గుడ్లు తిప్పుతూ, కోపంతో మండిపడ్తూ చూసాడు. ఆమెపై తన కోపాన్ని వెళ్లగక్కుతూన్న రావణుడి ఆకారం....నీలమేఘంతో సమానంగా, ఎత్తన భుజాలు, మెడా కలిగున్నాడు. పెద్ద సింహంలాంటి వేగం, బలం కనిపించాయి ఆయనలో. మండుతున్న నాలుకకొన కళ్లున్నాయి. పూదండలు ధరించి, గంధం పూసుకుని, కదుల్తున్న కిరీటపు కొనలతో, బంగారు బాహుపురులు ధరించి, మందర పర్వతానికి చుట్టివున్న పాములాంటి నల్లని మొలత్రాడు ధరించి, పర్వత సమానుడై, బలసిన రెండు భుజాలతో, శిఖరంతో కూడిన మందరంలా, ముల్లోకాల్లోని జనాలను భయపెడ్తూ, పరుగెత్తేటట్లు చేస్తూ, ఎర్రని పూలు, చిగుళ్లున్న అశోకవృక్షాల కొండలా, బాలసూర్యుని వన్నెగల పోగులతో ఒప్పుతూ, మునులను కష్టపెట్టే ఆకారామ్తో, చందన చర్చితమైన శరీరామ్తో, వసంతుడంత సౌందర్యంతో, అందమైన సొమ్ములుండే శ్మశానంలోని మండపంలా భయం కలిగిస్తూ, రాజుకుంటున్న కోపాగ్నివల్ల కళ్లెర్రచేసి, తీవ్ర రోషంతో బుసకొడ్తూ, కంపించిన దేహంతో కనిపించాడు రావణుడు. వాడు సీతనిలా నిందించసాగాడు:

ఓ గుణహీనురాలా! ధనవంతుడిని, బలవంతుడిని, శౌర్యవంతుడిని, రూపవంతుడిని, లోకాలెల్ల హా! హా! అనిపించేవాడిని అయిన నన్ను అంగీకరించకుండా, నీతిలేనివాడిని, ధనంలేనివాడిని ఎందుకు కోరుకుంటావు? నాకన్టే గొప్పవాడంటావా? సూర్యుడు సంధ్యను హరించినట్లు, నిన్ను పట్టి నాశనం చేస్తాను చూడు. నీ ఆగడాలు నా ఎదుటనా? నేను రావణుడనని తెలియదా? అంటూ అక్కడున్న నానారకాల రాక్షస స్త్రీలను ఆమెపైకి పురుగొల్పుతాడు. అణకువ మాటల్తోకాని, సామదాన వాక్కులతో కాని, భయపెట్టి కాని, అనుకూల, ప్రతికూల వాక్యాలతోకాని, తామర రేకులలాంటి కళ్లున్న సీతాదేవిని తనవశమయ్యేటట్లు చేయమంటాడు. ఇట్లా బెదిరిస్తూ, రాక్షస స్త్రీలను ఆజ్ఞాపిస్తూ, సీతను మళ్లీ, మళ్లీ చూస్తూ, అరుస్తున్న రావణుడిని అడ్డగిస్తుందో స్త్రీ.

ధాన్యమాలిని అనే రాక్షస స్త్రీ రావణుడి చిన్న భార్య. సీతను బెదిరిస్తున్న రావణుడిని అడ్డగించింది. కౌగలించుకుని: రాజా! తుచ్ఛమనుష్య స్త్రీ, మహానిర్భాగ్యురాలు సీత నీకెందుకు? నాతో రమించి సుఖపడు. రావణుడు దిక్కులన్నీ గెలిచి తెచ్చిన ధనాన్ని అనుభవించే గీత బ్రహ్మదేవుడు సీత ముఖంపైన రాయలేదు. కామంలేని స్త్రీని కామించి, భోగిస్తే అలాచేసిన వాడి ఆరోగ్యం చెడుతుంది. కామం వున్న నన్ను నీమగతనం కొద్దీ రమించు అని రావణుడిని అర్థిస్తుంది. ఇలా అంటున్న ఆమెమాటలకు నవ్వుకుంటాడు రావణుడు. దేవగంధర్వ స్త్రీలు, రాక్షస స్త్రీలు, తనచుట్టూ సేవిస్తుండగా, సీతను అనుచితమైన రీతిలో బెదిరించి, మదనోద్రేకానికి గురై, తడపడ్తూ, బంగారంతో ప్రకాశిస్తున్న తన ఇంట్లోకి వెళ్లిపోతాడు రావణుడు.

కొన్ని క్షణాలు



నాకంటూ కొన్ని క్షణాలు
కావాలిప్పుడు
నన్ను నన్నుగా..నాతో నేనుగా
నన్ను నేను ఇష్టపడుతూ
నాదైన లోకంలో విహరిస్తూ
నాలో నేను ప్రవహించే క్షణాలు ..!!

నన్నే ఊపిరిగా శ్వాసించిన క్షణాలు
ఎవరి నుండీ ఏమీ ఆశించని క్షణాలు
నాకూ కొన్ని కావాలిప్పుడు..!!

అగాధపు అంచుల్లో నిలబడి
నిబద్ధతను ఒడిసిపట్టుకోవాలని
ప్రయత్నించిన ప్రతిసారీ
ఓటమిని చూడలేక
అభద్రతా భావం
పెనుతుఫానులా నన్ను
పెకలించకముందే

కొన్ని ఆనందపు క్షణాలను
దోసిలిలో ఒడిసిపట్టుకోవాలని
నన్ను నేనుగా గెలవాలనే తపన
నన్ను నేనే ఉలినై శిల్పంగా
మలచుకోవాలనే ప్రయత్నం

పెను తుఫానులో
అలల తాకిడికి కొట్టుకొచ్చిన
శిలగా మిగలలేక...
కొన్ని క్షణాలు కావాలిప్పుడు..

-వైష్ణవి శ్రీ


కలత నిదుర



పదే పదే
అదే అదే
కలంటాను నేను
కలవరింతలంటావు నువ్వు
పెదాల గట్లపై
పల్లేరు కంచెలు
కన్నీళ్ళ ఏతాములో
గులకరాళ్ళ గుసగుసలు
మెతుకుల పితలాటకం
బతుకుల జగన్నాటకం
కలంటే బాధంటూ నువ్వు
కలకనకపోవటం మరింత
బాధంటూ నేను
అర్థం కాని ఆరాటాల్లో
సందేహాల పోరాటాలు
నిద్ర మెలుకువల మధ్య
నిశ్శబ్దపు కొట్లాటలు

-లాస్య ప్రియ కుప్పా
9640551664

ఎడ్ల కొట్టాం



ఎడ్లకొట్టమెందుకో
సిన్నబోయింది
ఎడ్ల సోపతి
ఎడబాసిపోయిదనీ
గీ కొట్టకు
ఎడ్లటే
ఎదనిడ సోపతి
గవెల్లినదుకే
పానపోతున్న ఆపతి
గవి గిక్కడేబుట్టి
గీన్నే
ఎడ్లయి ఎదిగినయ్

పేమతో
పేయ్యిని పెనవేసుకున్నయి
ఎగిలివారంగనే
అలారమోలే అరచి
నిదురలేపేవి
పొద్దుగూకినక
కొట్టజేరి
పొలిమేర
ఈవల ఆవల
ముచ్చట్లతో
జోకొడుతూ
నిదురబుచ్చేవి
ఏమీ సేద్దును
నేనే సేద్దును
ఎడ్లయితే ఎల్లిపాయె
పానమసోటి సోపతిని
పాడుకాలం
ఎడబాపవట్టే
కొట్టల ఎడ్లున్నపుడే
పోద్దుమాపు ఊడిసి
ముస్తాబుజేసేటోల్లు
నాపెయ్యతా
నాగలసొంటి
ఇసిరెలనానులతో
సింగారిచెటోల్లు
ఎడ్లు ఎల్లిపోయాక
బతుకు బార్బదైది
ఏండ్లకొద్ది
ఎవుస ఎన్నుగర్రనైతినీ
గిప్పుడైతే
ఎందుకు కొరగానిదాన్నైతి
గింత గోసవడుతున్న
కొట్ట
కొనవూపిరితో
కొట్టుమిట్టాడుతున్నది
కనికరంతో కాపాడి
కండ్లకద్దుకుందాం

జినుకల వెంకటేష్, కరీనగర్
9652092120

డెవలప్‌మెంట్



పూరిగుడిసె నుంచి పెంకుటిల్లు మరచి
కాంక్రీటు జంగిల్లు పేర్చి
'మట్టంటే ఏమిటని బిడ్డలడిగితే
మన అడుగులక్రింద అబలలా నలిగిపోతున్న
ఓ అభాగ్యురాలని చెప్పేటంతగా
అభివృఎద్ధిచెందిపోయాం మనం

ఏమాత్రం జాగావున్నా నలుగురికీ నీడనిచ్చే
వృక్షాలనపెంచడం మరచి
కుండీలలో పొట్టిమొక్కలపై మనసుపడి
చివరాఖరికి ప్లాస్టిక్ పువ్వులతో మురిసిపోతున్నాం
ఆ పువ్వుల్లాగే మన నవ్వులు కృత్రిమత్వం వెదజల్లేంతగా
అభివృద్ధి చెందిపోయాం మనం

కట్టెల పొయ్యిమీద ఉడుకుడుకు ముద్దలుతిన్నోళ్ళమే
కరెంటు పొయ్యిలు కనిపెట్టినంత సులువుగా
ఉమ్మడి కుటుంబాలని కలచి
యింటికి నలుగురిగా విడిపోయి
ముసలిరెక్కలకి ముద్దపెట్టడమే బరువనుకుని
తృప్తిగా ఒంటిబిడ్డతో ఇరుకయిపోయేంత
అభివృద్ధిచెందిపోయాం మనం

బ్రతుకుపేరు చెప్పుకుని బంధాలని తెంచేసుకోడమే
జాతిగా నేను నాది అనిగిరిగీసుకుని
కన్నవాళ్ళని కానివాళ్ళగా చూడడమే నీతిగా
నాలుగు కాణీలకోసం ఆత్మాభిమానాలను
అమ్మేసుకోడమే ఖ్యాతిగా

ఆరడుగుల గోయికి మట్టిలేక
చితిమంటలకి కట్టెలిచ్చే మొక్కలేక
నాలుగుగోడల మధ్య ఎర్రనిఇనుపచువ్వలపై చేరి
స్విచ్ వేస్తే నరకాన్నే భువికి దిగివచ్చి మింగేసేంతగా
అభివృద్ధిచెందిపోయాం మనం.

కాదు కాదు
అమ్ముడుపోతున్నాం మనం

లక్ష్మీవిజయ.నడింపల్లి

మోడై ఎల్లిపోనాది

యేడెదుకో
మోడై ఎల్లిపోనాది
పాలకుల
జాలి జల్లు
గీ కడుపేదలపై
కురవనదుకు

గిప్పుడచ్చే యేడు
యెందుకో
ఎగిరపడుతుంది
పట్టేడు బువ్వకై
వుట్టెడు వానై
వుట్టుకోస్తది




మనం
పయిలగుండాలనీ
మన మనసులో
తను పదిలంగుండాలనీ

రెడు సేతుల
దండంబెడుతున్న
కాలంను
పెయ్యతా
వులుముకోని ....దా
ఆత్మగల్ల యేడనీ
ఎల్లకాలం తలుసుకుంటూ
ఎదలోనే కోలుసుకుంటా

జినుకల వెంకటేష్
కరీనగర్
9652092120

చిరస్మరణీయుడు



అతనో నిత్య సేవా న్యాయవాది
తొలితరం తెలుగు కళామతల్లి
ముద్దు బిడ్డ
కవి పండితుల అత్యంత ఆప్త
మిత్రుడు
నవరసాల మహానటనా
సంపన్నుడు
పర్ణశాల సహజ స్వతంత్ర
నటుడు!

నల్లని వ్యవస్థకు తొడిగిన గుడ్డను
తొలగించి
రావు బహద్దూర్ బిరుదు
తగిలించుకుని
తన పుట్టుకతో ఆంధ్రనాటక
రంగానికి వురుడుపోసి
తన నటనతో నాటగరంగంలో
వెలుగు బాటలు వేసి
ఆ గగన రంగస్థలంలో ప్రభాత
సూర్యుడైనావు!
వెండితెర దుర్యోధనుడై
ఎందరినో మెప్పించి
ప్రశంసలనొంది
రాజకీయం కుత్రాకుతంత్రాల రొంపి
అని తెలుసుకొని
జీవితాన్ని సీతాకోక చిలుక అద్దుకున్న
రంగులను
తన దేహానికి వులుముకొని
సమయం సంపదలు లెక్కచేయక
కళామతల్లి ఒడిలో శాశ్వత విశ్రాంతి
తీసుకున్నారు
అతనే ఆంధ్రుల చిరస్మరణీయుడు
బళ్లారి రాఘవుడు!!

-కుంచె చింతాలక్ష్మీనారాయణ
ఎద్దులపల్లి 9908830477

సముద్రమంత హృదయం



సంధ్యాకాశంలోని ఎర్రని మబ్బురేఖలు
సముద్రజలాల్లో ఈదుతున్నప్పుడు
ఆకాశం రెక్కలు తొడిగి అలలు-అలలుగా
సముద్రంపై సవారీ చేస్తూంది

పడమటి సూర్యుడు అనంత ఆకాశాన్ని వదిలి
సముద్ర గర్భంలోకి విలీనమవుతున్నప్పుడు
ఆ సముద్రం ఎర్రని చైతన్యంతో
తీరం వెంట తిలకిస్తున్న పాదాలపై సంతకం
పెడుతున్నది


సముద్రం పై గాలి నాట్యమాడుతూ
అలలు-అలలుగా తీరాన్ని స్పృశిస్తూ
ఎంతో గర్వంగా ఆనంద పడుతూ
మళ్ళీ వెనక్కు జారిపోతూనే వుంది
ఈ అద్భుత సాగరాన్ని మందీ-మార్బలం
కంటి రెక్కలపై కూర్చుండపెట్టి
ఆనందపడుతున్నప్పుడు
జీవిత ఆశయం అణువణువునా
సముద్ర తీరాన్ని స్పృశిస్తూనే వుంది

ఇప్పుడు అనిపిస్తుంది ఈ భూగోళం
ఎన్ని ఖండాలుగా వీడిపోయినా
వాటి మధ్యన సప్త సముద్రాలే మైత్రీ బంధంగా ఏర్పడి
అటు ఆకాశాన్ని...... ఇటు సూర్యున్ని
తన హృదయంలో దాచుకుంటాయి

ఈ సృష్టి యొక్క అద్భుతాలను
మనిషి ఆనంద హృదయంతో స్పృశించినపుడు
తనకు తాను ఈ సృష్టిపై ఎంతో ఋణపడుతూ
సముద్రమంతటి హృదయాన్ని ఆవిష్కరించుకోవాలి

మొహ్మద్ నసీరుద్దీన్, కరీంనగర్
9440237804

రచనలకు ఆహ్వానం



బొడ్డు మహేందర్ సంపాదకత్వంలో..ఆత్మ నివేదన (ఈ బుక్ విత్ నంబర్)1116 కవుల కవితా సంకలనానికి మీ రచనలు ఆహ్వానిస్తున్నాం. అతి త్వరలో, ఆన్లైన్ వేదికగా అన్ని సోషల్ మీడియా సైట్లలో, కొన్ని వెబ్సైట్‌లలో ఉచితంగా అప్లోడ్ చేయడం తో పాటుగా, ఇందులో రచనలు ఉన్నవారందరి ఈ మెయిల్/ వాట్సాప్‌లకు పంపబడును. ఇదొక ఈబుక్ / పిడిఎఫ్ ఫార్మాట్ కాబట్టి పుస్తకం ప్రచురణ చేస్తారో లేదో అని సందేహాలు అక్కర్లేదు. ఈబుక్ కదా అని చిన్న చూపు అక్కర్లేదు. నంబర్ తో పబ్లిష్ చేయబడుతుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వ అధికారిక గ్రంథాలయ రికార్డుల్లో ఈ పుస్తకం యొక్క వివరాలు నమోదు చేయబడి ఉంటాయి. ఈ బుక్‌కి ఉన్న మరో సౌలభ్యం ఏమిటంటే పరిమితులు విధించనక్కరలేదు. మీ కలర్ ఫొటోతో పాటుగా, మీ వివరాలు, మీ రచన అందమైన బ్యాక్ గ్రౌండ్ పేజీల్లో చూడముచ్చటగా ఉంటుంది. ఎప్పుడంటే అప్పుడే రిలీజ్ చేయొచ్చు. ఇదొక రికార్డు స్థాయి పుస్తకం కాబట్టి వీలుని బట్టి వివిధ రికార్డుల్లో నమోదు చేయిసారు. పుస్తకాన్ని కొనక్క ర్లేదు.. ఎటువంటి ప్రవేశ రుసుములు చెల్లించక్కర లేదుగతంలో పుస్తకంగా ముద్రించి, ఎప్పుడో ఇక లాభం లేదు అనిపించినప్పుడు మాత్రమే ఈబుక్/ పిడిఎఫ్ లు విడుదల చేసేవాళ్ళు. కానీ ఇలా ఒక రికార్డ్ స్థాయి పుస్తకాన్ని ఎలాంటి లాభాపేక్ష లేకుండా నవతరం సాహితీ కారులకి మార్గదర్శకంగా నిలిచే ప్రయత్నంతో చేస్తున్న తొలి ప్రయత్నం.

1116కవుల కవితా సంకలనం ఒక రికార్డు అనుకుంటే ఈబుక్ ఫార్మాట్‌లో సృష్టించిన తొలి రికార్డు కూడ మనదే అవుతుంది.కాబట్టి కవులరా స్పందించండి. మీ గళాలను కలాల ద్వారా వినిపించండి. మీ ఆత్మ నివేదన చేయండి. వచన, పద్య కవిత్వ రూపాల్లో.. సామాజిక స్పృహ, భావుకత గల ఏ అంశంతో కూడిన కవిత అయినా పర్లేదు. 25 లైన్లకు మించకుండా ఉండాలి. వివాదాస్పద రచనలకు తావులేదు. అవసరాన్ని బట్టి కవితను ఎడిట్ చేసే అధికారం సంపాదకునికి ఉంటుందని గుర్తించుకోండి.

వాట్సాప్ : 9963427242
ఈమెయిల్ : boddumahender2@gmail.com

పతంగి



ఆకాశ మార్గాన అల్లంత దూరాన
చూపరులకు కనువిందుచేస్తూ
తనువునంతా తండ్లాడించుకుంటూ
మంద్రంగా మనసంతా సంద్రంగా
ఎల్లలుదాటి ఎగురుతుంది
సివంగిలా పతంగి ...

తన గమనానికి
దారం ఆధారమని
తన పతనానికి కూడా
ఆ. దారమే సాక్షీభూతమని
తెలిసినా ఎగురుతూనేవుంది
విహాయాసాన విహంగమై ...

మానవ ఉత్సుకత ఉచ్చులో
చిక్కుకున్న పక్షిలా
ఉత్థాన అవసాన ప్రస్థానంతో
బహుదూరాన బంధించిన ఖైదీలా
ఎగిరినకొద్దీ ఎగురుతూనేవుంది
గాలిలో ఆశా దీపమై ..

పతంగి ఉత్తుంగ తరంగిణియై
గాలిధూళిలో గిరికీలు కొడ్తూ
కుత్తుక తెగిన క్షణాన
విడివడి వడివడిగా పాతాళానికి
పడుతూవుంటే గాలిపటం
గ్రహించినదవుడు బంధం
విలువను.
జీవనగమనానికి తోడునీడే
ఆయువుపట్టువని భావించింది
ప్రత్యక్షానుభూతితో పతంగి ...

-బాదేపల్లి వెంకటయ్యగౌడ్
9948508939



ఇన్ఫోసిస్ కొత్త సీఈఓ సలీల్ పరేఖ్‌కు భారీ వేతనం

న్యూఢిల్లీ: ఇన్ఫోసిస్ కొత్త సీఈఓగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సలీల్ పరేఖ్ వేతనం వివరాలను సంస్థ వెల్లడించింది. ఆ వివరాల ప్రకారం సీఈఓ హోదాలో సలీల్ పరేఖ్ సంవత్సరానికి దాదావు రూ. 34.45 కోట్లు జీతం రూపంలో అందుకోనున్నారు. ఇందులో రూ. 6.5 కోట్లు ఫిక్స్ జీతం కాగా, రూ. 9.75 కోట్లు పనితీరు ఆధారిత జీతం అంటే కంపెనీ లక్ష్యాలు సాధించకపోతే ఈ జీతం నుంచి తగ్గింపు ఉంటుందన్నమాట. అలాగే వార్షిక ఈక్విటీ గ్రాంట్ రూ. 3.25 కోట్లు, పర్ఫార్మెన్స్ ఈక్విటీ గ్రాంట్ రూ. 13 కోట్లు, ఏకసమయ ఈక్విటీ గ్రాంట్ రూ. 9.75 కోట్లుగా ఉన్నట్లు బోర్డు మెంబర్ కిరణ్ మజుందార్ షా వెల్లడించారు. ఐఐటీ బాంబేలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్, కార్నెల్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసిన సలీల్ పరేఖ్ గతంలో క్యాప్జెమిని ఆసియా–పసిఫిక్, ఉత్తర అమెరికా, యూకే శాఖకు హెడ్గా పనిచేశారు. దాదావు 14 సంవత్సరాలపాటు క్యాప్జెమిని ఇండియాలో పనిచేశారు. వివాదాస్పద పరిస్థితుల మధ్య ఇన్ఫోసిస్ మాజీ సీఈఓ విశాల్ సిక్కా రాజీనామా చేయగా, కొన్ని నెలల పాటు జల్లెడ పట్టి కొత్త సీఈఓగా సలీల్ను ఎంపిక చేశారు.

విమాన ప్రయాణం మరింత చౌక

- వైమానిక సేవల పెంపుతో టిక్కెట్ల రేట్లు మరింత చౌక
- సామర్థ్యాన్ని పెంచుకోవడం ద్వారా పెరగనున్న ఆదరణ
- వైమానికరంగంలో పెరిగిన పోటీ, హెచ్చిన ఇంధన ధరలు
- నిర్వహణ కొనసాగించాలంటే టిక్కెట్ల రేట్లు పెంపు తప్పనిసరి



ముంబై: ఇటీవల పార్లమెంటరీ కమిటీ విమాన టిక్కెట్ల రేట్లు విపరీతంగా పెంచాలని నిర్ణయించింది. అయితే జనవరినాటి విమాన టిక్కెట్ల ధరలను వార్షిక ప్రతిపాదన కింద పరిశీలిస్తే గణనీయంగా తగ్గుదల కనిపించింది. వైమానిక సేవల్లో పోటీని తట్టుకుంటూ, సామర్థ్యాన్ని పెంచుకుంటున్న నేపథ్యంలో, దేశీయ విమాన టిక్కెట్లకు సంబంధించి పక్షం రోజుల టిక్కెట్ల బుకింగ్ లో వాటి ధరల్లో 9 నుంచి 15 శాతం మేర తగ్గుదల కనిపించింది. ఇటీవలి కాలంలో డాలర్‌తో పోల్చి చూస్తే రూపాయి విలువ మరింత బలపడింది. గడచిన జూలై నుంచి నిరంతరాయంగా వైమానిక ఇంధన ధరలు పెరుగుతుండటంతో సంబంధిత సంస్థలకు లాభాలు మందగించాయి. ఈ నేపథ్యంలో పోటీని తట్టుకునేందుకు విమానయాన సంస్థలకు టిక్కెట్ల ధరలను పెంచాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీనిపై విశ్లేషకులు స్పందిస్తూ ఎయిర్ లైన్స్ సంస్థలు టిక్కెట్ల ధరలను 7శాతం మేరకు పెంచిన పక్షంలో ప్రస్తుతం ఈ రంగంలో ఉన్న పోటీని తట్టుకోగలవన్నారు. కాగా ఆన్‌లైన్ పోర్టల్ మేక్ మై ట్రిప్ విడుదల చేసిన డేటా ప్రకారం గత జనవరిలో అన్ని విమాన సంస్థలు టిక్కెట్ల ధరలు పెంచగా, ఆ మర్నాడు 9 నుంచి 11శాతం మేర ప్రయాణికులు సంఖ్య తగ్గింది. దీనినే 7 నుంచి 15 రోజుల పాటు పరిశీలించి చూడగా 11 నుంచి 15 శాతం మేర ప్రయాణాలు తగ్గుముఖం పట్టాయి. దీనిపై క్లియర్‌ట్రిప్ హెడ్ రామచంద్రన్ మాట్లాడుతూ అదనపు సామర్థ్యాన్ని సమకూర్చుకోవడంతో పాటు, ఎయిర్‌లైన్స్ మెయింటనెన్స్ అనుగుణంగా చార్జీలు పెంచుకునేందుకు ఇంకా అనుమతి లభించలేదన్నారు. గడచిన ఒక నెలలో విమానయాన సేవల రన్‌రేట్ వారానికి 2.3 శాతం పెరిగాయి. ఈ రన్‌రేట్ అంతకుమందు 1.1శాతంగా ఉంది. ఇండిగో, గో ఎయిర్ సంస్థలు గత మూడవ త్రైమాసికంలో తమ సేవలను పెంచాయి. ఈ నేపథ్యంలో జెట్ ఎయిర్‌వేస్ మొదలైనవి దేశీయంగా వైమానిక సేవల సామర్థ్యం పెంచుకునే దిశగా దృష్టిసారించాయి. 2016తో పోల్చిచూస్తే 2017లో విమాన సేవలు 12 శాతం మేర పెరిగాయి. దీనిపై ఢిల్లీకి చెందిన ట్రావెల్ ఏజెంట్ మాట్లాడుతూ క్రిస్మస్ సెలవుల సందర్భంగా టిక్కెట్ల రేట్లు తగ్గినట్టు కనిపించలేదు. అయితే ఢిల్లీ–గోవా మార్గంలో టిక్కెట్ రేటు సుమారుగా రూ. 25 వేల వరకూ ఉంది. అయితే సంవత్సరం చివరలో రిటర్న్ టిక్కెట్స్ అంతకు ముందునాటి 10 రోజుల టిక్కెట్లతో సమాన ధరలకే లభ్యమయ్యాయి. కాగా ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ప్రైజ్(ఏటీఎఫ్) గత జూలై నుంచి 22శాతం పెరుగుతూ వస్తోంది. అదే సమయంలో డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 2శాతం మేర బలపడింది. ఎస్‌బీఐసీఏపీ సెక్యూరిటీస్ విశేషకుడు సంతోష్ హరిదేశాయ్ విశ్లేషణ ప్రకారం ఎయిర్‌లైన్స్ ఆదాయంలో ప్రస్తుతం ఏటీఎఫ్ భారం 30శాతం మేర ఉంది. ఇది 20శాతం మేరకు ఉన్నపక్షంలో సుమారుగా విమానటిక్కెట్ల ధరలు 7 నుంచి 7.5 శాతం పెంచుకునే అవకాశం ఉంటుంది. దీంతో ప్రస్తుతం ఉన్న వైమానిక సంస్థల నిర్వహణకు అనుకూలమైన పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొంది. స్పైస్ జెట్ చైర్మన్ అజయ్ సింగ్ మాట్లాడుతూ ఇప్పటికిప్పుడు టిక్కెట్ల ధరలు పెరిగే అవకాశం ఉండకపోవచ్చు. అలాగే సమీపకాలంలో టిక్కెట్ల ధరలు పెరిగినా తగిన స్థాయిలోనే పెరుగుతాయని భావిస్తున్నమని పేర్కొన్నారు.

'ఆధార్' లేకుండా వార్త రాస్తే జైలుకే

- ఆధార్ కార్డుల సమాచారం లీకైందంటూ ఇటీవల వార్తలు
- ఇకపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే కఠిన చర్యలే
- స్పష్టం చేసిన యూఐడీఏఐ
- వాట్సాప్ ప్రచారంపైనా దృష్టి
- తప్పుడు వార్తలు రాస్తే కేసు



న్యూఢిల్లీ: ఆధార్ కార్డు సమాచారం లీకులంటూ ఈ మధ్య కొన్ని కథనాలు ప్రచురితం కావటం యూఐడీఏఐ చికాకు పుట్టిస్తోంది. ఈ నేపథ్యంలో ఆధారాలు లేకుండా ఇలాంటి వార్తలను ప్రచురిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని మీడియాకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ మధ్య కేవలం రూ.500కే కోట్ల మంది ఆధార్ వివరాలు.. అంటూ ది ట్రిబ్యూన్ పత్రిక స్టింగ్ ఆపరేషన్ ద్వారా ఓ కథనం ప్రచురించింది. వాట్సాప్‌లో ఓ గ్రూప్ ద్వారా లీకులు జరుగుతున్నాయని.. లాగిన్ వివరాలు ఉంటే ఆధార్ డేటా బేస్‌లోకి చొరబడి ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సులభంగా పొందవచ్చని ట్రిబ్యూన్ తన కథనంలో పేర్కొంది. అయితే అందులో ఏ మాత్రం వాస్తవం లేదంటూ కాసేపటికే యూఐడీఏఐ ప్రకటన చేసింది. అటుపై కథనంపై పోలీసులకు ఫిర్యాదు చేయటంతో ట్రిబ్యూన్ రిపోర్టర్ రచన ఖైరాపై కేసు నమోదు అయ్యింది. క్రైమ్ బ్రాంచ్ జాయింట్ కమీషనర్‌కూడా ఈ విషయాన్ని ధృవీకరించారు. రచనతోపాటు ఈ వార్త విస్తృతి ప్రచారం కావటానికి కారణమైన అనిల్ కుమార్, సునీల్, రాజ్‌ల పేర్లను కూడా ఎఫ్‌ఐఆర్‌లో పొందుపరిచారు. మరో జాతీయ మీడియా ఛానెల్‌పై కూడా ఫిర్యాదు చేసేందుకు యూఐడీఏఐ సిద్ధమౌతోందని సమాచారం. కాగా, ఆధార్ కార్డు గోప్యతపై అసత్య ప్రచారాలు మానుకోవాలని మీడియాకు చెబుతున్న యూఐడీఏఐ.. ఆ వార్తలను వాట్సాప్‌లో వైరల్ చేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఇక కార్డుల్లో తప్పుల సవరణ విధానాన్ని దుర్వినియోగం చేస్తే చర్యలు తీసుకుంటామని ఏజెంట్లను హెచ్చరిస్తోంది.

ఎన్నికల దృష్ట్యా ఉద్యోగాలు, అభివృద్ధిపై దృష్టి



న్యూఢిల్లీ: రాబోయే 2019లో దేశంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉద్యోగ కల్పన, వివిధ రంగాల అభివృద్ధిపై దృష్టి సారించనున్నట్టు డ్యూస్చే బ్యాంకు తన నివేదికలో వెల్లడించింది. దీని ప్రకారం ప్రధాని నరేంద్ర మోడీ రాబోయే కాలంలో మరిన్న ఉద్యోగాలను కల్పించడంతోపాటు, వివిధ రంగాల్లో సమగ్ర అభివృద్ధికోసం ప్రణాళికలు రూపొందించి, అమలు చేయనున్నట్టు వెల్లడైంది. 2019 ఎన్నికల దృష్ట్యా మోడీ వ్యవసాయ అభివృద్ధిపై మరింత దృష్టి సారించడంతోపాటు రైతుల ఆదాయం పెంపుదలకు కృషి చేయనున్నారని తెలుస్తోంది. ముఖ్యంగా గ్రామీణ యువతను లక్ష్యంగా చేసుకుని పలు పథకాలు రూపొందించనున్నట్లు నివేదికలో పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్‌ను ఇందుకు అనువుగా రూపొందించనున్నారని నివేదిక అంచనా వేసింది.

ఓపెల్ లైటింగ్ ట్రేడ్ పార్ట్‌నర్స్ సదస్సు విజయవంతం



హైదరాబాద్: అగ్రగామి లైటింగ్ సొల్యూషన్ కంపెనీ అపెల్ ఆల్ ఇండియా ట్రేడ్‌పార్ట్‌నర్స్ సదస్సును విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపింది. ఈ కార్యక్రమంలో వందకు మించిన భాగస్వాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రాండ్ సేల్స్‌లో విజయం సాధించిన భాగస్వాములకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా లైట్ సోర్స్, కన్స్యూమర్ లైటింగ్, ప్రొఫెషినల్ లైటింగ్ తదితర కేటగిరీలకు సంబంధించిన ఉత్పత్తులను ఒపెల్ లైటింగ్ ఇండియా హెడ్ రాంబో జాంగ్, ఆనంద చటర్జీ తదితరుల ఆవిష్కరించారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో భాగస్వాములకు వివిధ ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించారు.

రైలు టికెట్ల బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి కాదన్న మంత్రి

న్యూఢిల్లీ: టికెట్ల బుకింగ్ సమయంలో ఆధార్ తప్పనిసరి కాదని రైల్వే శాఖ సహాయ మంత్రి రాజెన్ గోహైన్ తెలిపారు. లోక్‌సభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయనీ ప్రకటన చేశారు. టికెట్ల బుకింగ్ సమయంలో ఆధార్ సమర్పణ ఐచ్ఛికమేనని, దీనిని తప్పనిసరి చేసే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టం చేశారు. అయితే రాయితీపై వృాఎద్దులకు జారీ చేస్తున్న టికెట్లకు మాత్రం ఆధార్ సమర్పించడాన్ని గతేడాది జనవరిలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. అంతే తప్ప మిగతా వారు టికెట్ల బుకింగ్ సమయంలో వారి ఇష్టపూర్వకంగానే ఆధార్ సమర్పించవచ్చని వివరించారు. మంత్రి ప్రకటన అలా ఉంటే క్షేత్రస్థాయిలో మాత్రం మరోలా ఉంది. ఆధార్ కార్డు ఉంటేనే టికెట్ల బుకింగ్‌కు అనుమతిస్తున్నారు. అలాగే ప్రయాణాల సమయంలోనూ ఆధార్‌ను దగ్గర పెట్టుకోవాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయాన్ని లోక్‌సభలో సభ్యుడు లేవనెత్తారు. అయితే మంత్రి మాత్రం అటువంటిదేమీ లేదని, ఆధార్ ఐచ్ఛికమేనని తేల్చి చెప్పారు.

అమ్మకానికి యూజర్ నేమ్‌లు, పాస్‌వర్డ్‌లు

న్యూఢిల్లీ: దేశంలో కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వెబ్సైట్లు హ్యాక్కి గురైనట్లు సైబర్ సెక్యూరిటీ సంస్థ సెక్రైట్ సైబర్ ఇంటెలిజెన్స్ వెల్లడించింది. హ్యాక్కి గురైన సైట్లలో భారతీయ రిజర్వ్ బ్యాంక్, డీఆర్డీఓ, ఈపీఎఫ్ఓ వంటి ప్రముఖ సంస్థల వెబ్సైట్లు ఉన్నాయని పేర్కొంది. ఆయా సంస్థలకు సంబంధించిన డేటాను హ్యాకర్ అమ్మకానికి పెట్టినట్లు సెక్రైట్ సైబర్ ఇంటెలిజెన్స్ పేర్కొంది. భారతదేశ జాతీయ ఇంటర్నెట్ రిజిస్ట్రీ నుంచే ఈ దాడి జరిగినట్లు తమ విచారణలో తేలినట్లు చెప్పింది. జాతీయ ఇంటర్నెట్ రిజిస్ట్రీ విభాగం జాతీయ ఇంటర్నెట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా పరిధిలో పనిచేస్తుంది. దీన్ని బట్టి చూస్తే దేశంలో చాలా ఐపీ అడ్రస్లు హ్యాక్కి గురై ఉండొచ్చని సంస్థ అభిప్రాయపడుతోంది. అయితే డేటాను కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు నటిస్తూ హ్యాకర్తో సంప్రదింపులు జరిపామని, అయితే అతను ఎక్కువగా విషయాలు వెల్లడించడానికి ఇష్టపడలేదని సంస్థ తెలియజేసింది.

3జీ సేవలను రద్దు చేయనున్న ఎయిర్‌టెల్

న్యూఢిల్లీ: భారత టెలికాం దిగ్గజం ఎయిర్ టెల్ తన 3జీ సర్వీసులకు మంగళం పలకబోతోంది. రానున్న 3 నుంచి 4 ఏళ్లలో 3జీ సేవలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. వాటి స్పెక్ట్రమ్ లను 4జీ సర్వీసులకు జత చేస్తామని వెల్లడించింది. ఇప్పటికే 3జీ సర్వీసులపై ఎలాంటి ఖర్చులు చేయడం లేదని ప్రకటించింది. తమ నెట్ వర్క్ లో డేటా సామర్థ్యాన్ని మరింత అభివృద్ధి చేయడం కోసం 4జీ టెక్నాలజీపై ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నట్టు భారతీ ఎయిర్ టెల్ దక్షిణాసియా, ఇండియా సీఈవో, ఎండీ గోపాల్ విట్టల్ తెలిపారు. ప్రస్తుతం 3జీ, 4జీ సర్వీసుల కోసం 2100 మెగా హెర్ట్జ బ్యాండ్ లను వాడుతున్నామని, తమ స్పెక్ట్రమ్ లో ఎక్కువ భాగాన్ని 4జీ సర్వీసులకే కేటాయిస్తున్నామని ఆయన చెప్పారు. కొన్ని టెలికాం సర్కిళ్లలో అత్యాధునిక 3జీ పరికరాలను అమరుస్తున్నామని... అవి 4జీకి సపోర్ట్ చేస్తాయని తెలిపారు. ఈ పరికరాలను తర్వాత రీప్లేస్ చేస్తామని చెప్పారు.

ఏఐ ప్రైవేటీకరణ ఇప్పుడు వద్దు

- ఇది తగిన సమయం కాదు:
- స్పష్టం చేసిన పార్లమెంటరీ ప్యానల్
- ఇప్పుడిప్పుడే లాభాల దశలోకి ప్రవేశిస్తోంది



న్యూఢిల్లీ: ఎయిర్ ఇండియా ప్రైవేటీకరణకు ఇది తగిన సమయం కాదని, వునరుద్ధానం కావడానికి, రుణాలను తీర్చివేసేందుకు వీలుగా కనీసం ఐదేళ్ల సమయం ఇవ్వాలని పార్లమెంటరీ ప్యానల్ తన ముసాయిదా నివేదికలో సూచించింది. ఎయిర్ ఇండియాను వునరుద్ధరించే ప్రణాళిక కింద ప్రభుత్వం ఇచ్చిన నిధులు ఓ ముద్ద మాత్రమేనని, ఇది ఎయిర్ ఇండియా నిర్వహణ తీరును దెబ్బతీయడమే కాకుండా అధిక వడ్డీకి రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితికి దారితీసినట్టు ప్యానల్ తన నివేదికలో ప్రస్తావించింది. ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం తప్పకుండా సమీక్షించాలని కోరింది. విపత్తులు, సామాజిక లేదా రాజకీయ అశాంతి నెలకొన్న సమయాల్లో ఎయిర్ ఇండియా అందించిన సేవలను గుర్తు చేసింది. అన్ని భాగస్వాముల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత, లాభాల దశలోకి ప్రవేశిస్తున్న దశలో ఎయిర్ ఇండియాను ప్రైవేటీకరించడం సరికాదని తాము భావిస్తున్నట్టు ప్యానల్ తన నివేదికలో పేర్కొంది.

ఎస్‌బీఐ సంచలన నిర్ణయంతో ఖాతాదారులకు భారీ ఊరట
కనీస నగదు నిల్వ రూ.1000కి తగ్గింపు

- ఖాతాదారులకు గుడ్ న్యూస్ చెప్పేందుకు సిద్ధమవుతున్న ఎస్‌బీఐ
- కనీస నిల్వను రూ.3 వేల నుంచి రూ.1000కి తగ్గింపు
- ప్రభుత్వ ఒత్తిడితో సమీక్ష



న్యూఢిల్లీ: భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్‌బీఐ) సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. కనీస నగదు నిల్వ విషయంలో ప్రభుత్వం నుంచి తీవ్ర ఒత్తిడి వస్తుండడంతో ఈ విషయాన్ని సమీక్షించాలని నిర్ణయించింది. పట్టణాల్లో రూ.3 వేలుగా ఉన్న కనీస నగదు నిల్వ నిబంధనను వెయ్యి రూపాయలకు తగ్గించాలని దాదావు ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. గతేడాది ఏప్రిల్–నవంబరు మధ్య కనీస నిల్వను పాటించని ఖాతాదారుల నుంచి రూ.1,772 కోట్లు వసూలు చేసినట్టు తాజాగా ఎస్‌బీఐ ప్రకటించింది. అయితే అంతలోనే ఈ నిర్ణయం తీసుకోవడం వెనక ప్రభుత్వ ఒత్తిడి ఉందని సమాచారం. ప్రస్తుతం ఉన్న కనీస నగదు నిల్వ నిబంధనను రూ.1000కి తగ్గించాలని నిర్ణయించింది. అయితే అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

గతేడాది జూన్‌లో ఎస్‌బీఐ కనీస నగదు నిల్వను రూ.5 వేలకు పెంచింది. ఖాతాదారుల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో మెట్రో నగరాల్లో రూ.3 వేలు, సెమీ అర్బన్ ప్రాంతాల్లో రూ.2 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.1000 కనీస నగదు నిల్వ ఉండాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అంతకు మించి తగ్గితే ఆయా ప్రాంతాలను బట్టి జరిమానా కింద రూ.25 నుంచి రూ.100 వసూలు చేయనున్నట్టు ప్రకటించింది.

తాజాగా మినిమమ్ బ్యాలెన్స్ విధానంపై సమీక్ష జరపాలని, కనీస నగదు నిల్వను రూ.1000కు తగ్గించాలని నిర్ణయించింది. అయితే బ్యాంకు అధికారులు మాత్రం ఈ విషయంపై ఇప్పటి వరకు పెదవి విప్పడం లేదు.

టిమ్ కుక్ కంటే ఎక్కువ సంపాదించిన ఆపిల్ ఉద్యోగి




సిలికాన్ వ్యాలీ: సాధారణంగా ఏ ఆఫీసులోనైనా ఉద్యోగుల సంపాదన కంటే సీఈఓ సంపాదన ఎక్కువగా ఉంటుంది. కానీ ప్రపంచ ప్రఖ్యాత మొబైల్ తయారీ సంస్థ ఆపిల్లో మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. 2017లో ఆపిల్ సీఈఓ టిమ్ కుక్ కంటే ఆ సంస్థలో పనిచేసే ఉద్యోగి దాదావు రెట్టింపు సంపాదించారు. ఆమె పేరు ఏంజెలా రెండ్స్. ఆపిల్ సంస్థలో రిటైల్ విభాగానికి వైస్ ప్రెసిడెంట్గా పనిచేస్తోంది. ఆపిల్ సంస్థ అకౌంట్ లెక్కల ప్రకారం.. 2017లో టిమ్ కుక్ రూ. 81.5 కోట్లు వేతనంగా పొందగా, ఏంజెలా రెండ్స్ రూ. 154.09 కోట్లు పొందారు. జీతం విషయంలో ఏంజెలా, టిమ్ కుక్ల మధ్య చాలా తేడా ఉంది. అయినప్పటికీ సీఈఓకి లేని అదనపు సదుపాయాలు ఏంజెలాకి ఉండటంతో ఇంత సంపాదన సాధ్యమైంది. అంతేకాకుండా టిమ్ కుక్కి చెల్లించాల్సిన వాటిలో స్టాక్ అవార్డులను గణించకపోవడంతో ఏంజెలా సంపాదన ఎక్కువగా కనిపిస్తోంది.

ఇప్పుడు తెలుగులో టీవీ బై ది పీపుల్ యాప్

ROPOSO

హైదరాబాద్: భారతదేశంలో మొట్టమొదటి డిజిటల్ ప్లాట్ఫారమ్ అయిన రోపోసో – టీవీ బై ది పీవుల్ మరో ముందడుగు వేసింది. ఈ యాప్ ఇప్పుడు తెలుగు, ఇతర 7 భాషలలో ఇప్పుడు అందుబాటులో ఉంటుందని సంస్థ ప్రకటించింది. గతంలో ఆంగ్లంలో అందుబాటులో ఉండగా, ఇప్పుడు హిందీ, మరాఠీ, గుజరాతి, పంజాబీ, బెంగాలీ, తమిళం, తెలుగు, కన్నడ భాషలను జోడించి యాప్‌ను అందరికీ అందించనుంది. రోపోసో విభిన్న కథలను ఒక ఆకర్షణీయమైన, యూజర్ ఫ్రెండ్లీ పద్ధతిలో ప్రసారం చేయడం ద్వారా వినియోగదారులను ఆకట్టుకుంటుంది. పెరుగుతున్న నూతన ఒరవడి దృష్ట్యా, రాపోసోను తెలుగు కమ్యూనిటీకి మరింత దగ్గర చేస్తూ, ప్రోత్సహించడానికి తెలుగులో యాప్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సంస్థ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు మాయాన్క్ భంగాడియా మాట్లాడుతూ భారతీయ భాషలు ఆహ్లాదకరమైన టోన్, రిథమ్ స్వాభావిక హాస్యం మొదలైన అంశాల్లో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయన్నారు.

వేతన జీవులకు బడ్జెట్‌లో తీపి కబురు




న్యూఢిల్లీ: వేతన జీవులు, వార్షికాదాయం రూ.2.5 లక్షలకు పైగా ఉన్నవారికి కేంద్ర సర్కారు బడ్జెట్ లో తీపి కబురు ప్రకటించనుంది. చట్టంలోని నిబంధనల ప్రకారం వార్షికంగా రూ.2.5 లక్షల ఆదాయానికి ఎటువంటి పన్ను లేదు. ఆ తర్వాత మరో రూ.లక్షన్నర వరకు కొన్ని రకాల పథకాల్లో ఇన్వెస్ట్ చేసినట్టయితే దానిపైనా పన్ను ఉండదు. అంటే రూ.4 లక్షల వరకు పన్ను లేకుండా చూసుకునేందుకు వెసులుబాటు ఉంది. అయితే, ఈ సెక్షన్ 80సీ పెట్టుబడులకు ఉన్న రూ.లక్షన్నర పన్ను మినహాయింపును కేంద్రం రూ.2 లక్షలకు పెంచనుందని భావిస్తున్నారు. ప్రజలు మరింత పెద్ద మొత్తంలో ఆర్థిక సాధనాల్లో ఇన్వెస్ట్ చేసేలా ప్రోత్సహించేందుకు పరిమితి పెంచనుందని భావిస్తున్నారు. ఎందుకంటే బడ్జెట్ ముందస్తుగా ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సమావేశం నిర్వహించగా, బ్యాంకులు, ఆర్థిక సంస్థల తరవున హాజరైన ప్రతినిధులు సెక్షన్ 80 సీ కింద ప్రస్తుతమున్న పరిమితిని పెంచాలని కోరారు. దీంతో బడ్జెట్ లో ఈ నిర్ణయం వెలువడనుందని అంచనా వేస్తున్నారు. దేశీయంగా పొదుపు శాతం 2015–16లో 33.3గా ఉంది.

భారీ ప్యాకేజీలను దగ్గర చేస్తున్న కంపెనీలు

న్యూఢిల్లీ: ఐఐటీ మద్రాసులో ప్రస్తుతం జరుగుతున్న క్యాంపస్ నియామకాల్లో దిగ్గజ కంపెనీలు విద్యార్థులకు బంపరాఫర్లు దగ్గర చేస్తున్నాయి. మైక్రోసాఫ్ట్ సంస్థ, ఓ విద్యార్థికి రూ. 1.39 కోట్ల భారీ ప్యాకేజీని ఆఫర్ చేసినట్లు సమాచారం. ట్యాక్సీ సేవల సంస్థ ఉబర్ ఓ విద్యార్థికి రూ. 99.87 లక్షల ప్యాకేజీని ఇచ్చినట్టు తెలుస్తోంది. ఇక మరో ఐటీ దిగ్గజం యాపిల్, తొలిసారిగా, రూ.15 లక్షల ప్యాకేజీని ఇచ్చేందుకు నిర్ణయించింది. వీటితో పాటు గోల్డ్ మన్ సాక్స్, ఐబీఎం, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్, ఐటీసీ, శాంసంగ్ తదితర ఎన్నో కంపెనీలు, ఈ రికట్ మెంట్ లో పాల్గొంటున్నాయి. కాగా, కంపెనీలు ఇచ్చిన భారీ ప్యాకేజీలపై అధికారిక సమాచారాన్ని మద్రాస్ ఐఐటీ ధ్రువీకరించాల్సివుంది.

హైదరాబాదులో వందలాది ఉద్యోగులను గెంటేసిన ఐటీ సంస్థ
పోలీసులను ఆశ్రయించిన వెరిజాన్ ఉద్యోగులు

- 200 మంది ఉద్యోగులను గెంటేసిన వెరిజాన్
- కఠిన చర్యలు తీసుకోవాలంటున్న బాధితులు
- కేసు నమోదు చేసిన పోలీసులు



హైదరాబాద్: హైదరాబాద్ మాదావూర్ ఐటీ కారిడార్ లో ఉన్న ప్రముఖ ఐటీ సంస్థ వెరిజాన్ కంపెనీపై పోలీస్ కేసు నమోదైంది. అమానుషంగా, బౌన్సర్ల అండతో ఉద్యోగుల నుంచి బలవంతంగా రాజీనామాలను స్వీకరించిన నేపథ్యంలో కేసు బుక్ అయింది. కంపెనీ నుంచి తొలగించబడ్డ ముగ్గురు ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కదిలారు. వెరిజాన్ పై సెక్షన్ 506 (క్రిమినల్ తరహా బెదిరింపులు), సెక్షన్ 341 (అమానుష ప్రవర్తన) కింద కేసు నమోదు చేశారు. మరోవైపు, వేరిజాన్ చేసిన నిర్వాకం ఐటీ ఇండస్ట్రీలో కలకలం రేవుతోంది. ఏకంగా 200 మంది ఉద్యోగులను ఆ సంస్థ బలవంతంగా గెంటేసింది. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితులు పలు విషయాలను పేర్కొన్నారు. ఉద్యోగులను భయపెట్టి, బలవంతంగా రాజీనామా చేయించారంటూ వారు వాపోయారు. డిసెంబర్ 12, 13 తేదీల్లో ఒక్కొక్కరిని మీటింగ్ రూమ్ కు పిలిపించుకుని... రాజీనామా చేస్తున్నామనే ప్రింటెడ్ పేపర్లను తమ ముందు ఉంచి, బలవంతంగా సంతకాలు చేయించుకున్నారని పేర్కొన్నారు. ఆ గదిలో బౌన్సర్లు కూడా ఉన్నారని చెప్పారు.

తమకు కొంత సమయం కావాలని విన్నవించినా అందుకు హెచ్ఆర్ మేనేజ్ మెంట్ తిరస్కరించిందని ఉద్యోగులు తెలిపారు. సీట్లలో నుంచి లేచి బయటకు రాబోయిన తమను బౌన్సర్లు కదలనీయకుండా అదిమిపెట్టారని చెప్పారు. భౌతికంగా హింసించి తమ చేత రాజీనామా పత్రాలపై సంతకాలు చేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సొంత వస్తువులను తీసుకునేందుకు కూడా అవకాశం ఇవ్వలేదని... కార్యాలయం నుంచి తమను గెంటి వేశారని చెప్పారు.

సెక్యూరిటీ సిబ్బంది, బౌన్సర్ల దురుసు చర్యలు చుట్టుపక్కల భవనాల్లోని సీసీ కెమెరాల్లో కూడా రికార్డు అయ్యాయని ఉద్యోగులు తెలిపారు. కంపెనీ యాజమాన్యం వాటిని ధ్వంసం చేసే అవకాశం ఉందని... ఈ లోగానే ఫుటేజీని స్వాధీనం చేసుకుని పరిశీలించాలని పోలీసులను కోరారు. సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. ఈ సంస్థ చెన్నైలోని ఉద్యోగులను కూడా భారీ ఎత్తున తొలగించినట్టు వార్తలు వస్తున్నాయి.

పంచాయతీ ఎన్నికలు అధికారపార్టీ ఎమ్మెల్యేలకు అగ్నిపరీక్షే

హైదరాబాద్, మేజర్‌న్యూస్: త్వరలోనే జరగనున్న పంచాయితీ ఎన్నికలు అధికారపార్టీ ఎమ్మెల్యేలకు అగ్ని పరీక్ష కానున్నాయి. ఇప్పటికే ప్రజా వ్యతిరేతకను ఎదుర్కొంటున్న పలువురు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ పరిధిలో ఏమేరకు పంచాయితీలను గెలిపించుకుంటారన్నదానిపై వారికి రానున్నా ఎన్నికల్లో టికెట్ దక్కే అవకాశాలున్నాయని తెలుస్తోంది. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ 63 స్థానాల్ని గెల్చుకోగా, అనంతరం ఇతర పార్టీల నుంచి పలువురు ఎమ్మెల్యేలు కారెక్కారు. తొలిసారిగా ఎన్నికైన ఎమ్మెల్యేలతోపాటు, జంప్ జిలానీలపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లు ఇటీవల ముఖ్యమంత్రి వెల్లడించిన సర్వేలో తేలింది. ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలకు రానున్నా ఎన్నికల్లో టికెట్ దక్కే అవకాశాలంతంతా మాత్రమేనన్న ఊహగహానాలు జోరందుకున్నాయి. ఈమేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక బ్లాక్‌లిస్టు కూడా తయారు చేశారన్న ప్రచారమూ జరుగుతోంది. అయితే త్వరలోనే జరగనున్న పంచాయితీ ఎన్నికలు అధికారపార్టీ ఎమ్మెల్యేలకు ప్రతిష్టాత్మకం కానున్నాయి. నియోజకవర్గ పరిధిలోని మెజార్టీ పంచాయితీలను గెలిపించుకుని సత్తా చాటుకుంటే తప్పిస్తే, అధికారపార్టీ ఎమ్మెల్యేలకు రానున్నా ఎన్నికల్లో టికెట్ దక్కే అవకాశాలంతంతా మాత్రమేనని పార్టీ వర్గాలంటున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నికైన పంచాయతీల పాలకవర్గాల పదవీకాలం త్వరలో ముగియనుంది. పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి సకాలంలో గ్రామ పంచాయతీలకు ఎన్నికల్ని నిర్వహించనున్నట్లుగా అసెంబ్లీ వేదికగా కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే విషయాన్ని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం పునార్ఘటించారు. పంచాయతీరాజ్ చట్టానికి చేస్తున్న సవరణల్ని శాసనసభ, శాసనమండలి ఆమోదం లభించిన తర్వాత ఎన్నికలకు వెళ్లాలని కేసీఆర్ భావిస్తున్నారు. నిర్ణీత గడువు ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని ఇటు ప్రభుత్వం, అటు టీఆర్ఎస్ అధినాయకత్వం భావిస్తోంది. అయితే కొందరు ఎమ్మెల్యేలు మాత్రం జాప్యం చేస్తే మంచిదన్న అభిప్రాయంతో ఉన్నారు. జిల్లాల నేతలతో సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలన్న సంకేతాలు ఇస్తున్నట్టు సమాచారం. దీంతో నేతలకు ప్రజావ్యతిరేతను ఎదుర్కొంటున్న ఎమ్మెల్యే లకు గుబులు పట్టుకుటుంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటై మూడున్న రేళ్లు గడుస్తున్నా పలువురు శాసనసభ్యులు క్షేత్ర స్థాయిలో పట్ట సాధించలేకపోయారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. టీఆర్ఎస్ కార్య కర్తలు, గ్రామస్థాయి నేతలు కూడా ఎమ్మెల్యేల తీరు అసంతృప్తిగా ఉం డడం వల్ల, గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఇబ్బందులు తప్పవన్న వాదనలు వినిపిస్తున్నాయి.

మేడారం జాతరకు నాలుగు వేల బస్సులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు నాలుగు వేల బస్సులను నడుపాలని ఆర్టీసీ నిర్ణయించింది. రాష్ట్రంలోని 50 కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులను మేడారంకు నడపనున్నట్లు తెలిపారు. ఈ సారి జాతర సమయంలో 10 లక్షల నుంచి 12 లక్షల మంది ఆర్టీసీ సేవలు ఉపయోగించుకుంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. వరంగల్, హన్మకొండ, కాజీపేటతో పాటు కరీంనగర్, మంచిర్యాల, గోదావరిఖని, పెద్దపల్లి తదితర 50 కేంద్రాల నుంచి ప్రత్యేక బస్సులు నడుపనున్నారు. మేడారంలో ఆర్టీసీ తాత్కాలిక టెర్మినల్, వసతుల కల్పనపై పదో తేదీన ఆర్టీసీ ఎండీ జీవీ రమణారావు హైదరాబాద్ లేదా వరంగల్‌లో ఆర్టీసీ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. ముందస్తు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆర్టీసీ ఈడీలు సత్యనారాయణ, రవీందర్ మరికొందరు మేడారం వెళ్లారు. పర్యటనలో భాగంగా పూర్వ కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాల రీజినల్ మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.


వనజ్ ఉత్సవాల తరహాలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలి

● ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం ● పార్లమెంట్‌లోను ప్రస్తావించిన గిరిజన ఎంపీలు ● కేంద్ర మంత్రిని కలిసిన దేవాదాయశాఖమంత్రి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఉత్తర భారత దేశంలో ఘనంగా జరుపుకునే వనజ్ ఉత్సవాలను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించిట్లుగానే, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ఘనంగా భక్తి , శ్రద్ధలతో జరుపుకునే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈదిశగా కృషి చేస్తోంది. సమ్మక్క, సారక్క జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోళ ఇంద్ర కరణ్ రెడ్డి , కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జూయేల్ ఓరాంను కోరారు. గిరిజన కుంభమేళాగా పేరున్న మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలన్నారు. దాదాపు కోటి మంది భక్తులు పాల్గొనే ఈ పండుగ ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ అని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు. మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని లోక్‌సభలో ఎంపీ సీతారాంనాయక్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీలో తీర్మానం చేసిందచేసిన విషయాన్ని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం తొలి సంవత్సరం 180 కోట్లను మంజూరు చేసిందని, ఈ సంవత్సరం 80 కోట్లు మంజూరు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఘనంగా ఏర్పాట్లు చేస్తోందని ఎంపీ తెలిపారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు జరిగే మేడారం జాతరకు వివిధ ప్రాంతాల నుంచి దాదాపు కోటి మంది పాల్గొనవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. గత సంవత్సరం 90 లక్షల మంది భక్తులు పాల్గొన్నారని, ఈ సారి ఆ సంఖ్య మరింతగా పెరిగే అవకాశాలున్నాయన్నారు. మేడారం జాతరకు హాజరయ్యే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం ఇప్పటికే అన్ని చర్యలు తీసుకుంది. మేడారం జాతర జరిగే ప్రాంతానికి నాలుగు లైన్ల రోడ్లు, మౌళిక వసతులు, పరిశుభ్రత సంబంధించి అన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిదిందని మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి తెలిపారు. ఈ నెల 18 న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి చందూలాల్‌తో కలిసి మేడారంకు జాతర పనుల పురోగతిని సమీక్షించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మల జాతరకు జార్ఖండ్,మధ్యప్రదేశ్,ఛత్తీస్‌ఘఢ్, మహారాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలి వస్తారని భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. మేడారం జాతరను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జి. నగేశ్, సీతారాం నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మరింత ఘనంగా మేడారం జాతరను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్ర శేఖర్ రావు మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని నిర్ణయించారని, ఆ దిశలోనే రాష్ట్ర అసెంబ్లీ లో తీర్మానం చేశారని గుర్తు చేశారు.

అజ్ఞాతవాసి సినిమా ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతి



అమరావతి,సూర్యప్రతినిధి: పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన అజ్ఞాతవాసి సినిమా ప్రత్యేక ప్రదర్శనలకు అనుమతిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 10 నుంచి 17 వరకు రోజూ రాత్రి1 గంట నుంచి ఉదయం 10 గంటల వరకు ప్రత్యేక ప్రదర్శనలు వేసుకొనేందుకు అనుమతులిచ్చారు.

కేబినెట్ సబ్ కమిటీ నియామకం

మంత్రి జూపల్లి ఆధ్యక్షతన ఆరుగురు మంత్రులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: రాష్ట్రంలో పంచాయితీరాజ్ చట్టం సవరణపై అధ్యయనం చేసి, నివేదిక సమర్పించేందుకు ఏడుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నియమించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కమిటీలో పంచాయితీరాజ్‌శాఖ మంత్రులుగా పనిచేసిన మంత్రులు కేటీ రామారావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అలాగే జడ్పీ ఛైర్‌పర్సన్‌గా పనిచేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఈటెల రాజేందర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, హరీశ్‌రావు సభ్యులుగా కొనసాగనున్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయితీలలో జవాబుదారి తనం పెంపొందించడంతో పాటు పారదర్శకత పాలన కొనసాగిస్తూ పంచాయితీలోని ప్రజా ప్రతినిధులకు నిధులతో పాటు విధులు సైతం ఖరారు చేయనున్నారు. దీనితో పాటు సబ్‌కమిటీ సహకార సంఘాల ఎన్నికల నిర్వహణపై కూడా అధ్యయనం చేయనుంది. కొత్తగా రాష్ట్రంలో పంచాయితీరాజ్ సవరణ బిల్లు తీసుకరావాలని ప్రభుత్వం గత కొంతకాలంగా యత్నిస్తున్నది. ఇందులో భాగంగానే కొత్త చట్టంలో పలు ప్రాధాన్యత అంశాలను జోడిస్తూ నివేదిక సైతం రూపొందించింది. అయితే రూపొందించిన నివేదికతో పాటు కొత్తగా చేర్చాల్సిన పలు అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి త్వరగా నివేదిక సమర్పించాలని సీఎం కేబినెట్ కమిటీని ఆదేశించారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన సీఎం కేసీఆర్

హెల్త్‌కార్డులు, నివాసగృహాలకు కృషి చేస్తానన్న ఎంపీ కవిత



హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారని నిజామాబాద్ ఎంపీ కవిత అన్నారు. అలాగే 20 వేలకు పైగా విద్యుత్ ఉద్యోగులను రెగ్యులర్ చేశారని ఆమె ఈసందర్భంగా కొనియాడారు. కవిత సమక్షంలో తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘంలో పలువురు విద్యుత్ ఉద్యోగులు చేరారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ జెన్‌కో కార్మికులకు హెల్త్ క్రెడిట్ కార్డులు, జెనరేటింగ్ స్టేషన్ కార్మికులకు నివాస గృహాల ఏర్పాటుకు కృషి చేస్తామని చెప్పారు.

సమ్మక్క, సారక్క సీడీ ఆవిష్కరణ : సమ్మక్క, సారక్కదివ్యచరిత్ర సీడీని ఎంపీ కవిత ఆవిష్కరించారు. మేడారం జాతర నేపథ్యంలో తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం ఈసీడీని రూపొందించింది. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ అతిపెద్ద గిరిజన జాతర మన రాష్ట్రంలో జరగడం మన అందరి అదృష్టమన్నారు. సమ్మక్క, సారక్క జాతరపై సీడీ రూపొందించిన జాగృతి కార్యకర్తలను ఆమె అభినందించారు. తెలంగాణ మట్టి పొరల్లోంచి మొలకెత్తిన వీరగాథ సమ్మక్క, సారక్క దివ్యచరిత్ర అని అన్నారు. భక్తుల కొంగు బంగారమై వెలిసిన సమ్మక్క, సారక్క ఆత్మగౌరవం, పౌరుషానికి ప్రతీకని చెప్పారు. అమ్మవార్ల పోరాట పటిమ నేటి తరానికి స్ఫూర్తినిస్తుందని వెల్లడించారు.

మొదటి పేజీ తరువాయి

బాబుది మాఫియా ముఠా



కార్యక్రమంలో జగన్ పాల్గొన్నారు. వేల సంఖ్యలో తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన వై.ఎస్.జగన్ జనం సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. "సొంత ఊరిని మనందరం కన్నతల్లిలా భావిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత ఊరు నారావారిపల్లె, ఆయన చదువుకున్న శేషాపురం చంద్రగిరి నియోజకవర్గంలోనే ఉన్నాయి. బాబుగారు చదువుకున్న స్కూలు ఇప్పుడు శిథిలావస్థలో ఉంది. గతంలో 9ఏళ్లు, ఇప్పుడు నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి పదవిలో ఉన్న ఆయన చదువుకున్న బడినే పట్టించుకోలేదు, ఇక రాష్ట్రంలోని స్కూళ్ల పరిస్థితి ఎలా ఉంటుదో ఊహించవచ్చు. 70 శాతం పల్లెలకు సాగునీరేకాదు తాగునీరు కూడా అందని పరిస్థితి. దామలచెరువు మార్కెట్ ద్వారా ఏటా రూ.100 కోట్ల లావాదేవీలు జరుగుతాయి కానీ మార్కెట్‌కు వెళ్లేందుకు సరైన రహదారి ఉండదు. చంద్రగిరిలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం కోసం మహానేత వైఎస్సార్ ఇచ్చిన జీవోను చంద్రబాబు పక్కనపెట్టేశారు. ఇవన్నీ ఇలా ఉంటే చంద్రబాబు ఏ దేశానికి పోతే ఆ దేశంలా ఏపీని మార్చేస్తానని ప్రకటిస్తారు. ఇంకానయం చిత్తూరుకు సముద్రం తెస్తానని ప్రకటించలేదు,

చంద్రబాబు 1979లో చంద్రగిరి నుంచి కాంగ్రెస్ తరపున 2500 ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచారు. తర్వాతికాలంలో వైఎస్సార్ పుణ్యాన మంత్రి కూడా అయ్యారు. చంద్రగిరికి ఆయన చేసిన ఘనకార్యాలకు ప్రతిగా1983లో ప్రజలను ఆయనను 17,429 ఓట్ల తేడాతో చిత్తుగా ఓడించారు. తర్వాత ఆయన కాంగ్రెస్‌ను వీడి తన మామ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశంలో చేరారు. ఓడిపోయి చచ్చినపాములా ఉన్న బాబును ఎన్టీఆర్ ఆదరించి, పదవి ఇచ్చారు. కానీ బాబు చివరికి ఎన్టీఆర్‌కే ద్రోహం తలపెట్టాడు. అవసరం తీరిపోయిన తర్వాత ఎవరినైనాసరే వెన్నుపోటుపొడవటం చంద్రబాబు నైజం. కన్నతల్లిలాంటి ఊరిని, పిల్లనిచ్చిన మామను, సొంత తమ్ముడిని, ఓట్లు వేసిన తర్వాత ప్రజలను వెన్నుపోటు పొడిచిన ఘనత ఒక్క చంద్రబాబుకే దక్కుతుంది,

రైతులు, పొదుపు సంఘాల మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వృద్ధులు, పిల్లలు వారువీరనే తేడా లేకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోన్న చంద్రబాబు నాయుడు అన్ని వ్యవస్థలను అవినీతి మయం, రుణమాఫీ చేస్తామని రైతులను, పొదుపు సంఘాల మహిళలను వంచన చేశారు. రుణాలు మాఫీ చేయకపోగా, ప్రభుత్వం బ్యాంకులకు వడ్డీ డబ్బు చెల్లించకపోవడంతో ఆ భారం జనం మోయాల్సివస్తోంది. ఉద్యోగాలు కల్పిస్తామని, లేకుంటే నిరుద్యోగభృతి ఇస్తామని యువతను మోసం చేశారు. రాష్ట్రంలో మట్టితవ్వకాలు మొదలు ఇసుక, కరెంటు కొనుగోళ్లు, బొగ్గు, మద్యం, కాంట్రాక్టులు, రాజధాని భూములు, గుడి భూములు అన్ని చోట్లా అవినీతి రాజ్యమేలుతోంది. ఈ దుర్మార్గ వ్యవస్థ మారాలి. మాట తప్పిన నాయకుడు రాజీనామాచేసే పరిస్థితి రావాలి. మార్పు ఒక్క జగన్‌తోనే సాధ్యంకాదు. మరో ఏడాదిలో ఎన్నికలు వస్తాయని చంద్రబాబు తన కార్యకర్తలకు చెబుతున్నారు. మున్ముందు రాష్ట్రాన్ని నడిపించాల్సిన నాయకుడు ఎలాంటివాడైతే బాగుంటుందో మీరే ఆలోచించండి. మోసాలు చేసేవాడు, అబద్ధాలు చెప్పేవాడు ముఖ్యమంత్రి కాకూడదు. ప్రజల కోసం పనిచేసేవారికే పట్టం కట్టండి." అని జగన్ తన ప్రసంగాన్ని ముగించారు

కాలేజీ మేనేజ్డ్ హాస్టళ్ల పేరుతో నిధులు స్వాహా

భారీ ఎత్తున నిధులు స్వాహా చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. 2013లో రెగ్యుల్ వార్డెన్‌గా కొనసాగిన రాములు కేవలం 34 మంది విద్యార్థులతో కాలేజీ హాస్టల్‌ను నిర్వహించారు. అయితే ఈయన పోటీ పరీక్షల నిమిత్తం 2013 అక్టోబర్‌లో సెలవుపై వెళ్లారు. ఈయన సెలవుపై వెళ్లిన వెంటనే 2014లో ఏకంగా 90మంది విద్యార్థుల సంఖ్యకు పెరిగినట్లు రికార్డులు నమోదు చేశారు. ఈ అద్దెకు తీసుకున్న కాలేజీ మెనేజ్డ్ హాస్టల్ భవనంలో కేవలం 30మందికి సరిపడే వీలుంది. ఈ భవనం సైతం శిథిలావ్యవస్థకు చేరిందని అచ్చంపేట ప్రజలు తెలిపారు. అయితే ఇదే భవనంలో 2017ఆర్థిక సంవత్సరంలో 180మందివిద్యార్థులున్నట్లు సంఖ్యను భారీగా పెంచి వచ్చిన సొమ్మును వార్డెన్ స్వాహా చేసినట్లు వారు పేర్కొన్నారు. హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నా ఉన్నతాధికారుల నుంచి ఆమోదం పొందాల్సి ఉంది. దీనితో పాటు హాస్టల్‌లో చేరిన విద్యార్థుల ఆన్‌లైన్‌లో ఈ-పాస్ ద్వారా విద్యార్థుల పేర్లతో పాటు ఆధార్‌నెంబర్‌ను నమోదు చేయాల్సింది. విద్యార్థుల ఆధార్ సంఖ్యను నమోదు చేస్తే విద్యార్థులకు ఫ్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ అందదు. సదరు వార్డెన్ ప్రైవేట్ కళాశాల యాజమాన్యంతో కుమ్మక్కై ఈ-పాస్‌లో నమోదు చేయకుండా ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టినట్లు వారు తెలిపారు. అయితే ఈ హాస్టల్‌లో ఏ రోజు కూడా 40మంది విద్యార్థులకు వండి వారించిన దాఖలాలు లేవు. ఈ హాస్టల్‌లో కేవలం 100మందికి మాత్రమే అనుమతి ఉంటే మరో 80మంది విద్యార్థులున్నట్లు నమోదు చేసి నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఇదిలా ఉండగా కల్వకుర్తిలోని మహిళా హాస్టల్‌లో 140మంది విద్యార్థులున్నట్లు పేర్కొంటు నిధులు స్వాహా చేస్తున్నట్లు సమాచారం. అయితే స్థానిక పారామెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరిని బోగస్ బోర్డర్లుగా చేర్చి నిధులు స్వాహా చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. అచ్చంపేట బీసీ కాలేజీ మేనేజ్డ్ హాస్టల్‌లో వార్డెన్ సామాజికవర్గానికి చెందిన వారినే అధికంగా చేర్చుకున్నట్లు ఆరోపణలున్నాయి. కళాశాల మేనేజ్డ్ హాస్టల్‌లో విద్యార్థులను చేర్చుకోవాలంటే ఈపాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. ఈ పాస్ హాస్టల్‌నందు డిపార్టుమెంట్ అటాచ్డ్ హాస్టల్ అని నమోదు చేయాలి. కాని అలా చేయకుండా డే స్కాలర్స్ లేదా స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్‌గా నమోదు చేసి లక్షలాది రూపాయలు స్వాహా చేస్తున్నారు. దీంతో ఓ పక్క హాస్టల్‌కు మరో పక్క విద్యార్థులకు స్కాలర్‌షిప్ సైతం ప్రభుత్వం నుంచి రెండు నిధులు వస్తున్నాయి. ఇదిలా ఉండగా గద్వాల్‌లో సైతం ఇదే విధంగా నిధులు స్వాహా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీంతో అక్రమ సంపాదనకు అలవాటుపడ్డ వార్డెన్లు నెలకు దాదాపుగా రెండున్నర లక్షల మేరకు జేబులో వేసుకుంటున్నారు. అచ్చంపేట, కల్వకుర్తి



కళాశాల మేనేజ్డ్ హాస్టళ్ల పేరుతో భారీ ఎత్తున నిధులు స్వాహా చేస్తున్న విషయంపై సంబంధిత కమీషనర్, మంత్రి ఏసీబీచే విచారణ చేసి, నిరుపేద బీసీ విద్యార్థుల పేరుతో నిధులు స్వాహా చేసిన వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు జి.కృష్ణ డిమాండ్ చేశారు. వీటితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న కాలేజ్ మేనేజ్‌మెంట్ హాస్టళ్లపై సైతం విచారణ చేయాలని ఆయన సీఎంతో పాటు ఉన్నతాధికారులను కోరారు.

విదేశీ విద్య పథకంలో : ఆర్థికంగా వెనుకబడిన కులాల్లోని బీసీ విద్యార్థినీ, విద్యార్థులు విదేశాల్లో మంచి చదువులు చదువుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన 'జోతిరావ్ పూలే విదేశీ' విద్యా పథకంలో కొంతమంది కిందిస్థాయి అధికారులు చేతివాటానికి పాల్పడుతున్నట్లు భారీగా ఆరోపణలున్నాయి. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా రూ.10లక్షలు, రుణంగా రూ.10లక్షలు అందచేస్తున్నది. ఈ పథకానికి ఎంపికైన విద్యార్థుల కుటుంబీకులకు ఫోన్ చేసి ఏదో ధృవపత్రం సమర్పించాలంటూ ఫోన్ చేసి వచ్చిన వారి నుంచి భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. హైదరాబాద్ శివారు జిల్లాలో పనిచేస్తున్న ఓ అధికారి ఉచితంగా రూ.10లక్షలు వస్తున్నాయని, ఎంపికకోసం తాము ఎంతో కృషిచేశామని, ఇందుకుగాను రూ.లక్ష నుంచి 50వేలు పలువురి విద్యార్థుల కుటుంబీకులచే వసూలు చేసినట్లు సమాచారం. ఈ విషయం కమీషనరేట్ అధికారుల దృష్టికి సైతం వచ్చింది. అయితే ఎవరు కూడా ఫిర్యాదు చేయలేదని సదరు అధికారిపై చర్యలు తీసుకోకుండా మీనామేశాలు లెక్కిస్తుండడం గమనార్హం. ఈ విషయంపై కూడా ఉన్నతస్థాయి విచారణ చేసి అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమసంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

మొదటి పేజీ తరువాయి

కదిలిన కేవీపీ



మన్మోహన్ వల్లే పోలవరానికి జాతీయ హోదా దక్కిందన్నారు.

కదంకదం కలుపుతూ ముందుకు? : కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు, ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నేతలు ఈ యాత్రకు భారీగా కదిలొచ్చారు. సీనియర్‌నేత కేవీపీ, ఎన్.రఘువీరారెడ్డి అగ్రభాగాన నిలిచి నడవగా పార్టీ నేతలు, కార్యకర్తలు వారిని అనుసరించారు. కేవీపీ రామచంద్రరావు వడివడిగా అడుగులువేస్తూ పాదయాత్రకు వచ్చిన యువ కాంగ్రెస్ నేతలకు ఆయన స్ఫూర్తిగా నిలిచారు. దీంతో అంతే స్పీడుగా యువతకూడా ఆయన్ని అనుసరించి పాదయాత్రను కొనసాగించారు.

పోలవరంపై కేవీపీ ముద్ర.? : కాంగ్రెస్ పార్టీకి పోలవరం ప్రాజెక్టు అంశం అస్త్రంగా మారడానికి, వాటిని అస్త్రంగా మల్చడానికి ఆ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు కృషి ప్రశంసనీయమైందని ఆ పార్టీ కార్యకర్తలు, నేతలు పేర్కొంటున్నారు. పోలవరం ప్రాజెక్టు తమ కృషివల్లే అని టీడీపీ ప్రగల్భాలు చెప్పుకొంటున్న తరుణంలో అది కాంగ్రెస్ పార్టీ కృషివల్లేనని ఆధారాలతో సహా కేవీపీ రామచంద్రరావు తెరపైకి తెచ్చారు. ఆ ఆధారాలను మీడియా ముఖంగా తెరపైకి తెచ్చి కాంగ్రెస్‌కు మైలేజీ తెచ్చారు. రాజ్యసభలో ప్రస్తావించడంతోపాటు టీడీపీ సర్కార్ ఈ ప్రాజెక్టుకు చేసిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ కాంగ్రెస్‌కు ఆయన బలంగా మారారు. ఇలాగే ఏపీకి ప్రత్యేక హోదాపై తనదైన ముద్రను ప్రదర్శించి ఏపీలో ఉనికి కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి ఆయన ఊపిరిపోశారు.

పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ మానస పుత్రిక-రఘువీరా : పోలవరం ప్రాజెక్టు కాంగ్రెస్ మానస పుత్రిక అని పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి వ్యాఖ్యానించారు. టీడీపీ ఎంపీలు ప్రాధేయపడితేనే ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇచ్చారని, ప్రధానితో చంద్రబాబు చర్చలను లైవ్ టెలికాస్ట్‌చేయాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ పోలవరం కోసం ఎవరు పిలిచినా వెళ్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నా కుటుంబం అని, అధిష్టానమే నన్ను వెలివేసిందని అన్నారు. మరో మాజీ ఎంపీ హర్షకుమార్ మాట్లాడుతూ పోలవరానికి పునాది వేసింది కాంగ్రెస్సేనన్నారు. పబ్లిసిటీతోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు.

బడుగు సొంత ఇల్లు కలేనా?



బెడ్ రూం ఇళ్లు, తెలంగాణాలో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తున్నామని ప్రకటిస్తున్న విషయం తెలిసిందే. ఆయా ప్రభుత్వాలు నిర్మించి ఇచ్చే ఇళ్లలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో తమ సామాజిక వర్గానికి తగిన వాటా కల్పించకుండా వివక్షత పాటిస్తోందని బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి బ్యాంకుల నుంచి తెచ్చే అప్పులల్లో బీసీలకు పాలు పంచడంలేదా? అంటూ మండిపడ్డాయి. కాగా... తెలంగాణ ముఖ్యమంత్రి పేదింటి కళను సాకారం చేస్తామని, అందుకోసం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తామని వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో రెండు లక్షలు, మిగతా రెండు లక్షల ఇళ్లను జిల్లాలో నిర్మించే విధంగా ప్రభుత్వం ప్రకటించింది. హైదరాబాద్‌లో రూ.7లక్షలకు పైగా, జిల్లాల్లో రూ.5లక్షలకు పైగా ప్రభుత్వం ఖర్చు చేయనున్నట్లు వెల్లడించింది. ఈ ఇళ్ల నిర్మాణాల కోసం బ్యాంకుల నుంచి అప్పులు తేవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే... ఈ ఇళ్ల కెటాయింపుల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు వాటాలను ప్రకటించిన ప్రభుత్వం, జనాభాలో అధిక శాతం ఉన్న బీసీ సామాజిక వర్గానికి ఎలాంటి వాటా కెటాయింపులను చేయలేదు. దీంతో బీసీ సంఘాలు భగ్గుమంటున్నాయి. ఒక పథకం ప్రకారం బీసీల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ప్రభుత్వంపై మండిపడ్డాయి. గతంలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల కెటాయింపుల్లో కూడా బీసీలకు వాటా కల్పించారు. కానీ! తెలంగాణ ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగుతోందని బీసీలు ఆరోపిస్తున్నారు. బీసీలను ఓటు బ్యాంకుగానే భావిస్తోందని ప్రభుత్వంపై మండిపడ్డారు. బీసీల అభివృద్దే మా జెండా ఎజెండా అంటూ కల్లబొల్లి మాటల గారడీతో ఎట్టకేలకు మాటల మాంత్రికులే అధికారాన్ని చేపట్టారు. ఉద్యమంలో చేతివృత్తులు, కుల వృత్తులు తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు నెలవని, బడుగులను బుట్టలో వేసుకున్న కేసీఆర్, అధికారమే ఆకాంక్షగా ఇచ్చిన హామీలు వాస్తవాలకు దగ్గరగా ఉండటం వల్లే బడుగులు నమ్మి తెలంగాణలో టీఆర్ఎస్‌కు పట్టం గట్టారు. ఎన్నికలకు ముందు స్థానిక సంస్థలో బీసీలకు రిజర్వేషన్లు 35శాతం నుంచి 45శాతం పెంచి, ప్రతి వార్షిక బడ్జెట్‌లో రూ.5వేల కోట్లు కెటాయిస్తామని, కార్పొరేషన్‌కు అధిక నిధులు కెటాయించి, ఫెడరేషన్లకు అధిక నిధులు వెచ్చిస్తామని కేసీఆర్ స్వయంగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో అధికారం చేపట్టిన కేసీఆర్ బీసీ సామాజిక వర్గానికి చెందిన ఈటెల రాజేందర్‌కు ఆర్థిక శాఖను కెటాయించినా.... తమకు న్యాయం జరగడంలేదని బీసీలు వాపోతున్నారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఒక పథకం ప్రకారం బీసీల ప్రయోజనాలను దెబ్బతీస్తోందనే వాదనలు వినిపిస్తున్నాయి. బీసీ క్రిమిలేయర్‌ను విధించి, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగే అవకాశాలను తెలంగాణ ప్రభుత్వం దెబ్బతీసింది. సబ్‌ప్లాన్ అమలు పై సీఎం కేసీఆర్ తన వైఖరిని స్పష్టం చేయకుండా నాన్చివేత ధోరణి అవలంభిస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా అందించే సబ్సీడీ రుణాలకు సబ్సీడీ శాతాన్ని పెంచడంతో, ఆ రుణాలను తీసుకునే వారి సంఖ్యను భారీగా పెరిగి పోయింది. కానీ.. ఆ రుణాలను పొందే భాగ్యం మాత్రం కొందరికే వరిస్తుండటంతో వారిలో ఆందోళన మొదలయ్యింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ కెటాయింపుల్లో సైతం బీసీలపై ప్రభుత్వం వివక్షత పాటిస్తోందనే ఆరోపణలు సైతం వెల్లువెత్తాయి. అగ్రవర్ణ సామాజిక వర్గాల పాలనలో బడుగులపై తీవ్ర వివక్ష కొనసాగుతూనే ఉంది. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించడంలో ఆయా ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూనే ఉన్నాయి. కాగా.... దేశ జనాభాలో 56శాతం ఉన్న బీసీలు, స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు గడిచినా, అన్ని రంగాలలో వివక్షతకు గురవుతూనే ఉన్నారు. ఇప్పటికైనా తెలుగు ప్రభుత్వాలు స్పందించని యెడల వచ్చే ఎన్నికలల్లో తగిన గుణపాఠం చెబుతామని బీసీలు హెచ్చరిస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
సోమవారం
8 జనవరి 2018



సాగరతీరంలో క్యాన్సర్ రోగుల కోసం పింక్ రన్

సూర్య, విశాఖపట్నం ప్రతినిధి : క్యాన్సర్ రోగుల సాయం కోసం విశాఖ బీచ్ రోడ్‌లో వైజాగ్ గోయింగ్ పింక్ పేరిట 10కె, 5కె, 3కె పరుగులను నిర్వహించారు. ఈ పరుగు కార్యక్రమాన్ని బాలీవుడ్ నటుడు మిలింద్ సోమన్, నగర ట్రాఫిక్ ఏసీపీ కింజరవు ప్రభాకర్ ప్రారంభించారు. కేవలం మహిళల కోసం మాత్రమే నిర్వహించిన ఈ పరుగులో పెద్ద సంఖ్యలో చిన్నారులు, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు. కొంతమంది మహిళలు తమ చంటి పిల్లలను భుజాన వేసుకుని ఈ పరుగులో పాల్గొనడం విశేషం. గత రెండేళ్లుగా నిర్వహిస్తున్న ఈ పరుగు చాలా విజయవంతమైందని, మూడోసారి ఆర్కే బీచ్ లో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని మిలింద్ సోమన్ తెలిపారు. వక్షోజాల క్యాన్సర్‌పై అవగాహన కల్పించడంతో పాటు, క్యాన్సర్ రోగులకు సహాయం కోసం ఈ పరుగును చేపట్టినట్లు మిలింద్ సోమన్ తెలిపారు.

మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో భాగంగా నిర్వహించిన ఈ పరుగు చాలా ప్రత్యేకమైందని, ఆడవారికి మాత్రమే నిర్వహించే ఈ పరుగులో పాల్గొనడానికి ప్రతీ మహిళ ముందుకు రావడం మంచి విషయమని ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ అన్నారు. పరుగు ప్రారంభానికి ముందు నిర్వహించిన జుంబా నృత్యంలో మహిళలంతా పాల్గొని ఫిటెనెస్ కసరత్తు నృత్యం చేస్తూ సందడి చేశారు.

ఎన్నిక చిన్నదే కానీ.. మంత్రికి ప్రతిష్ఠాత్మకం

- టిఆర్ఎస్, సిపిఎం మధ్య హోరాహోరి
- అన్ని పార్టీల మద్దతు సిపిఎంకే
- ఒంటరి పోరులో అధికార పార్టీ
- పార్టీల అభ్యర్థులను లోబరుచుకోవటంపై గుర్రు
- మంత్రి తరఫున రంగంలోకి దిగిన డిసిసిబి ఛైర్మన్
- అన్ని పార్టీల చూపు జక్కేపల్లి ఎంపిటిసి ఎన్నిక పైనే




(మేజర్‌న్యూస్,బ్యూరో-ఖమ్మం) : పాలేరు నియోజకవర్గంలోని జక్కేపల్లి ఎంపిటిసికి ఈ నెల 11న ఉపఎన్నిక జరగనున్నది.... ఎన్నిక మాత్ర చిన్నదే....అయితే ఎన్నికల జరగుతున్న ప్రాంతం, సందర్భం చెప్పుకో దగ్గది.... ఎందుకంటే పాలేరు నియోజకవర్గానికి రాష్ట్ర క్యాబినెట్‌లో అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రాతినిధ్యం వహించటమే ఇందుకు కారణం. పాలేరు నియోజకవర్గ పరిధిలో కూసుమంచి మండలం ఉండటంతో దీనికి ప్రాధాన్యత వచ్చింది. పాలేరు నియోజకవర్గానికి ప్రస్తుతం క్యాబినెట్‌లో సీనియర్‌గా, ముఖ్యమంత్రికి ముఖ్యఅనుచరుడిగా ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించేందుకు ఎలాంటి ఎత్తులు వేస్తున్నారు, వ్యూహం ఏమిటి? ప్రతిపక్షాలను మట్టికరిపిస్తారా? వ్యూహంలో సక్సెస్ అవుతారా? అనే చర్చ జరుగుతుంది. దీంతో ఈ ఎన్నిక ఆసక్తికరంగా మారింది. ఒక రకంగా చెప్పాలంటే 20: 20 మ్యాచ్‌ని తలపించేలా ఇది ఉంది. ప్రత్యర్థులు మాత్రం అంగ, ఆర్థ బలాలతో ఇక్కడ మోహరించారు. జిల్లా రాష్ట్ర నాయకులు ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకున్నారు. టిఆర్‌యస్ తరుపున బాణోత్ వీరభద్రమ్మ, సిపిఎం నుంచి బాణోత్ భారతి రంగంలో ఉండటంతో ఎన్నిక హోరా, హోరిగా మారింది. ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ ఓడిపోతే అది మంత్రిగా ఉన్న తమ్మలపై పడుతుంది. ఒక చిన్న ఎంపిటిసినే గెలిపించలేక పోయాడని విమర్శలు ఎదుర్కొవాల్సి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో ఈ ఎన్నిక ప్రభావం ఉంటుందనే ప్రచారం జరుగుతుంది. రెండు సంవత్సరాల క్రితం జరిగిన పాలేరు నియోజకవర్గ ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరావు పోటిచేసి కాంగ్రెస్ అభ్యర్థి దివంగత నేత మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి సతీమణిపై ఘనవిజయం సాధించారు. పాలేరు నియోజకవర్గంలో తుమ్మల మార్కు అభివృద్ధికి బాటలు వేశారు. నీటిపారుదల రంగం, రోడ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళపై ప్రత్యేక దృష్టిపెట్టిన మంత్రి అందులో కొంత సక్సెస్ అయ్యారు. ప్రత్యేకించి తీవ్ర కరువు మండలాలుగా ఉన్న తిర్మలాయపాలెం, ఖమ్మంరూరల్,కూసుమంచిలోని కొన్ని గ్రామాలకు భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా సాగు, తాగునీరు అందించే పథకాలను అమలు చేయించారు. గతానికి భిన్నంగా అభివృద్ధిని పరుగులు పెట్టించారు. దీంతో సహజంగానే ఇక్కడ ఎంపిటిసి ఎన్నిక టిఆర్‌యస్ ఏకగ్రీవం కావాలి. కానీ పోటి అనివార్యమైంది. పైగా రానున్నది ఎన్నికల సీజన్, స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. సొసైటిల కాలం తీరిపోయింది. 2018 చివరికి కాకపోయినా లెక్క ప్రకారం 2019 ఏప్రియల్‌లో ఖచ్చితంగా అసెంబ్లీ, పార్లమెంట్‌కు షడ్యుల్ ప్రకారం ఎన్నికలు జరగనున్నాయి. గత ఉప ఎన్నికల్లో తుమ్మల పాలేరు నుంచ 50వేలకు పైచిలుకు మోజార్టీతో ఎన్నికయి రికార్డు సృష్టించారు. ఇదే విధంగా ఫలితాలు రావాలని ఆయన ఆపార్టీ కార్యకర్తలు కోరుకుంటారు. 2014 మార్చిలో జరిగిన ఎంపిటి ఎన్నికల్లో త్రిముఖ పోటి జరిగింది. ఈ పోటిలో కాంగ్రెస్, టిడిపి, సిపియంలు పోటిచేశాయి. కాంగ్రెస్ అభ్యర్థి అజ్మీరా బుజ్జి టిడిపి అభ్యర్థిగా పోటిచేసిన వీరభద్రమ్మపై గెలుపొందారు. మూడవస్థానంలో సిపిఎం నిలిచింది. అజ్మీరా బుజ్జి మరణించటంతో ఇక్కడ ఉప ఎన్నిక జరుగుతుంది. ఈ ఉప ఎన్నికలకోసం కాంగెస్, టిడిపిలు తమ అభ్యర్దులను ప్రకటించి వారిచేత నామినేషన్లు వేయించాయి. పోటిలో ఉన్న వారు టిఆర్‌యస్ అభ్యర్దికి అనుకులంగా పోటి నుంచి ఉపసంహరించు కున్నారు. టిఆర్‌యస్ ప్రలోభపెట్టడంతో నామినేషన్లు వేసిన అభ్యర్దులు పార్టీలకు తెలియజేయకుండానే నామినేషన్లను ఉపసంహరించుకున్నారనే అభిప్రాయాలున్నాయి. దీంతో అగ్గిమీద గుగ్గిలమైన కాంగ్రెస్, టిడిపిల నాయకులు టిఆర్ఎస్‌ను ఎలాగైనా ఓడించాలనే ఉద్దేశ్యంతో పాత వైరాలను పక్కన పెట్టి పోటీలో నిలిచిన ప్రతిపక్షాలకుచెందిన సిపిఎం అభ్యర్థి బాణోత్ భారతికి మద్దతు ప్రకటించారు. దీంతో ఎన్నిక రసవత్తరంగా మారింది. సిపియం జిల్లా కొత్తనాయకత్వానికి కూడా ఈ ఎన్నిక ఛాలంజ్‌గా మారింది. గతంలో ఇక్కడ టిఆర్‌యస్‌కు ఏమాత్రం బలం లేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేకించి తుమ్మలనాగేశ్వరావు ఇక్కడ నుంచి గెలిచి మంత్రిగా ఉండటంతో సహజంగానే వివిధ పార్టీలకు చెందిన వారు అధికార పార్టీలో చేరటంతో టిఆర్‌యస్ బలంపెరిగింది. ఈ ఎంపిటిసి పరిధిలో జక్కేపల్లితో పాటు మల్లేపల్లి గ్రామాలు ఉన్నాయి. సిపియంకు మల్లేపల్లిలో గణనీయమైన ఓటింగ్ ఉంది. ఈ ప్రాదేశిక నియోజక వర్గపరిధిలో 2280 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1093 మంది, మహిళలు 1187 మంది ఉన్నారు.

హెచ్1బీ వీసాలపై కేంద్రం జోక్యం అవశ్యం

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



విజయవాడ, సూర్యబ్యూరో : హెచ్1బీ వీసాల జారీని కట్టుదిట్టం చేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ప్రధాని నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జోక్యం చేసుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ డిమాండు చేశారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం వల్ల భారతదేశానికి చెందిన సుమారు 15 లక్షల మంది హెచ్1బీ వీసాదారులు ఇబ్బందిపడతారన్నారు. విజయవాడలో మూడు రోజులపాటు జరగనున్న సీపీఐ జాతీయ సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వచ్చిన డాక్టర్ నారాయణ ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ విజయవాడలో రూపొందించిన రాజకీయ ముసాయిదా తీర్మానాన్ని ఈ ఏడాది ఏప్రిల్ 25వ తేదీ నుంచి 29వ తేదీ వరకు కేరళలో జరగనున్న పార్టీ జాతీయ మహాసభలో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎన్నికల సంవత్సరం లో భవిష్యత్ రాజకీయాలపై ప్రణాళికను కూడా రూపొందించనున్నట్లు తెలిపారు. మహారాష్ట్ర, అసోంలో ఒకవుడు బీజేపీని విమర్శించినందుకు పదవులను కోల్పోయిన వారితోనే రాజకీయంగా ఇవుడు పని చేస్తున్నారని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రధాని మోడీ అపాయింట్‌మెంట్ ఇప్పించేందుకు ఇద్దరు కేంద్రమంత్రులు, పది మంది ఎంపీలు మోడీని బతిమలాడటం రాజకీయ బానిసత్వంగా నారాయణ వ్యాఖ్యా నించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ యూని వర్సిటీ, శాస్త్రవేత్తల అవశ్యంపై సీఎం చంద్రబాబు స్పష్టత ఇవ్వాలని డిమాం డు చేశారు. ఇక దుర్గగుడి లో తాంత్రిక పూజలు జరగటం శోచనీయమ న్నారు. జనవరి ఒక టో తేదీన ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేయవద్దం టూ ఉత్తర్వులు ఇచ్చిన బీజేపీ మంత్రి మాణిక్యాలరావును తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయా లని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ కృష్ణాజిల్లా కార్య దర్శి అక్కినేని వనజ, విజయవాడ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.

యువత ఓటమినుంచే గెలుపునకు పునాదులు వేయాలి



- క్రికెట్ కంటే కబడ్డీకి ఆదరణ లభిస్తోంది
- 73 గ్రామాలకు 162 క్రీడా కిట్‌ల పంపిణీ
- యువత క్రీడల్లో రాణించి రాష్ట్రానికి పేరుతేవాలి : మంత్రి

సూర్యాపేట ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని రాష్ట్ర విద్యుత్, ఎస్సీఅభివృద్ధిశాఖా మాత్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద యువతకు గుంటకండ్ల సావిత్రమ్మ పౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్, కబడ్డీ, క్యారం, చెస్, పుట్‌బాల్, వాలీబాల్‌తో పాటు మరికొన్ని క్రీడలకు సంబంధించిన కిట్‌లను అందజేసి ఆయన మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రంలో క్రీడలను నిర్లక్ష్యం చేశారని, రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. గతంలో అన్ని ఆటలకంటే కబడ్డీకి తక్కువ ఆదరన ఉండేదని, ప్రస్థుతం భారతదేశంలోనే కబడ్డీ క్రీడకు క్రికెట్ కంటె మించి ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. నేటి సమాజంలో యువత క్రీడలను నిర్లక్షం చేస్తుందని, క్రీడలను నిర్లక్ష్యం చేయడంతోనే విధ్యార్ధులు మానసికంగా కృంగిపోయి ఆత్మనూన్యత భావన పెరిగి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. యువతలో పిరికితనాన్ని రూపుమాపేందుకు క్రీడలు ఎంతోగానో దోహదపడుతాయని ఆయన అన్నారు. కబడ్డీ, మనిషి శారీరక సౌష్టవం పెంపొందింప జేస్తుందని, విధ్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందాలని తెలిపారు. క్రీడల్లో రాణించని వారు జీవితంలో ఎదగలేరని గుర్తు చేశారు. ఓటమి నుంచే గెలుపు పునాధులు ఏర్పరచుకోవాలని సూచించారు. విధ్యార్ధులు క్రీడా స్పూర్తిని అలవర్చుకొని ముందుకుసాగాలన్నారు. అన్ని ఆటలకు సంబంధించిన క్రీడా కిట్‌లను ఎస్ పౌండేషన్ ద్వారా అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 73 గ్రామాల ధళిత యువతకు 162 క్రీడా కిట్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ నిమ్మల శ్రీనువాసుగౌడ్, మున్సిపల్ ఛైర్మెన్ గండూరి ప్రవల్లిక, వైస్ ఛైర్మెన్ నేరెళ్ల లక్ష్మి మార్కెట్ ఛైర్మెన్ వై. వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మెన్ కాకి కృపాకర్‌రెడ్డి, రాష్ట్ర టీఆర్ఎస్ నాయకులు కట్కూరి గన్నారెడ్డి, ఎంపిపి వట్టెజానయ్య యాదవ్, కనగాల లక్ష్మి, మారిపెద్ది శ్రీనువాసగౌడ్, గండూరి ప్రకాశ్, నెమ్మాది బిక్షం, రౌతు నర్సింహారావు, చందపట్ల పద్మయ్య, షేక్‌బాషా, ఉప్పల ఆనంద్, గుడిపుడి వెంకటేశ్వరరావు, శనగాని రాంబాబుగౌడ్, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో జన్మభూమిని అడ్డుకున్న గ్రామస్థులు

సీఎం సొంత జిల్లాలో జన్మభూమికి ఝలక్



చిత్తూరు,సూర్యప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి -మా ఊరు గ్రామసభను చిత్తూరు జిలాలోని ఓ గ్రామప్రజలు అడ్డుకున్నారు. బుచ్చినాయుడుకండ్రిగ మండలం కాంపాలెంలో జన్మభూమి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహిస్తుండగా గ్రామస్తులు అక్కడకు చేరుకుని అడ్డుకున్నారు. గ్రామంలో రోడ్ల సమస్యను అధికారులు పరిష్కరించలేదని, ఇలాంటప్పుడు సభలు నిర్వహించడం వల్ల మాకు ఉపయోగం ఏంటంటూ వారు సభను అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంత జిల్లా అయిన చిత్తూరులోనే జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకోవడంపై సర్వత్రా విమర్శలొస్తున్నాయి.

ప్రభుత్వం ఓ మంచి ఆశయంతో జన్మభూమికి రూపకల్పన చేసినప్పటికీ అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడం వల్లే ఇటువంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయనే వ్యాఖ్యలు వినవస్తున్నారు.

కంది కొనుగోళ్లకు గడువు పెంచాలి

- సేకరణకు ఈ నెలాఖరు వరకే గడువు
- ఎక్కువ పంట చేతికొచ్చేది ఫిబ్రవరి తరువాతే
- కేంద్రం గడువు పెంచకుంటే రైతులకు ఇబ్బందులే



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో కంది పంట రైతు చేతికి ఫిబ్రవరి నెలలో రానుంది. అయితే మార్కెట్లో కందికి ప్రస్తుతం మద్దతు ధర కన్నా తక్కువ పలుకుతోంది. ముందు చూపుతో వ్యవహరించిన రాష్ట్ర ప్రభుత్వం పీఎస్ఎస్ పథకం కింద కందుల సేకరణ కోసం కేంద్రానికి నవంబరులోనే ప్రతిపాదన పంపింది. ఆ ప్రతిపాదనను వెంటనే ఆమోదించిన కేంద్రం డిసెంబరు 1 నుంచి జనవరి 31 వరకు కందులను మద్దతు ధరకు సేకరించాలని నాఫెడ్‌ను ఆదేశించింది. రాష్ట్రంలో కందుల దిగుబడి అంచనాకు అనుగుణంగా 33,500 మెట్రిక్ టన్నుల కందులు సేకరించాలని సూచించింది. నాఫెడ్ తరుపున కందులు సేకరిస్తున్న మార్క్‌ఫెడ్ హాకాలను నోడల్ ఏజెన్సీలుగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. మార్క్‌ఫెడ్ 73, హాకా 46 కేంద్రాల ద్వారా కందుల సేకరణకు ప్రణాళిక సిద్ధం చేశాయి. కేంద్రం అనుమతించి నెల దాటినా రైతుల చేతికి కంది పంట ఇంకా రాకపోవడంతో హాకా ద్వారా 15 సేకరణ కేంద్రాలే పనిచేస్తున్నాయి. ఎక్కువ పంట రైతు చేతికి ఫిబ్రవరి నెలలో రానుండగా మద్దతు ధర (క్వింటాలుకు రూ.5,450) గడువు జనవరి 30తో ముగియనుంది. దీంతో మెజారిటీ రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొంది. పంట కొద్ది రోజుల్లో చేతికి వస్తుందనగా మార్కెట్లో ఆయా పంటలకు కాస్త మంచి ధర పలకడం సహజం. కందులకు మాత్రం మద్దతు ధర కంటే రూ.1000 తక్కువగా పలుకుతోంది. దీంతో రైతులను ఆదుకోవాలంటే మద్దతు ధరకు కంది పంట సేకరణ కీలకంగా మారింది. కందుల సేకరణ కోసం తెరిచిన 15 కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 31,730 క్వింటాళ్ల కందుల సేకరణ జరిగింది. రాష్ట్రంలో కందుల దిగుబడి అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో 33,500 టన్నుల కందులను పీఎస్ఎస్ పథకం కింద మద్దతు ధరకు సేకరించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. కంది పంట పూర్తిగా రైతుల చేతికి రాని నేపథ్యంలో సేకరణ కేంద్రాలు వ్యాపారులకు వరంగా మారకుండా చర్యలు చేపట్టాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గత సీజన్‌లో పడిపోయిన కందుల ధర ఇంతవరకూ కోలుకోని సంగతి తెలిసిందే. గత సీజన్‌లో కంది పంటను కొనుగోలు చేసి నిల్వ చేసుకున్న వ్యాపారులు ఆ సరుకును మద్ద తు ధరకు సేకరణ కేంద్రాలకు అంటగట్టే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నాయి. రైతుల పాసు పుస్తకాలు, ఇతర మార్గాల ద్వారా సేకరణ కేంద్రాల్లో పంటలను వ్యాపారులు అమ్ముకోవడం చాలా చోట్ల జరుగుతోంది. ఈ సారి కూడా అలాగే జరిగితే అసలైన కంది రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. మద్దతు ధరకు కందుల సేకరణలో వ్యాపారులు, దళారుల ప్రమేయం లేకుం డా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

సేకరణ గడువు పెంచాలంటూ కేంద్రానికి హరీశ్‌రావు లేఖ

మద్దతు ధరకు కందుల సేకరణకు తుది గడువును మార్చి 31 వరకు పొడిగించాలని కోరుతూ కేంద్ర వ్యవసాయ మంత్రి రాధామోహన్ సింగ్‌కు మార్కెటింగ్ శాఖ మంత్రి హరీశ్‌రావు ఇటీవల లేఖ రాశారు. అలాగే రాష్ట్రంలో కంది దిగుబడులు ఎక్కువగా ఉండే అవకాశం నేపథ్యంలో సేకరణ పరిమితిని లక్షన్నర టన్నులకు పెంచాలని కోరారు. అయితే దీనిపై కేంద్రం ఇంతవరకూ స్పందించలేదు. అయితే కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందన్న ఆశాభావాన్ని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

సంక్రాంతి సంబరాలు-జానపద నృత్యాలు



రాజమహేంద్రవరం,సూర్యప్రతినిధి: గంగిరెద్దుల సందళ్ళు, హరిదాసు కీర్తనలు బుడబుక్కల యాసలో ఆకట్టుకున్న మాటలతో రాజమండ్రి నగరంలో ఆనంద ఆదివారం సందడిగా సాగింది. పుష్కర ఘాట్ వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో నగరంలోని పాఠశాలల విద్యార్థులతో పాటు నృత్య సంస్థల కళాకారులు హాజరై హుషారైన గీతాలకు డ్యాన్స్‌లు చేస్తూ ఆకట్టుకున్నారు. తుమ్మలావ మున్సిపల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై అవగాహన స్కిట్ నిర్వహించి ఆకట్టుకున్నారు. మోరంపూడి సిటీమున్సిపల్ స్కూల్ విద్యార్థులు నీప్రేమ కోరే చిన్నారులం అంటూ అలరించారు. చప్పావారి వీధి మున్సిపల్ స్కూల్ చిన్నారులు ఓలాలమ్మో ఓలాలమ్మో జానపద న్యూఎత్యానికి నృత్యం చేశారు. ఆల్కాట్ గార్డెన్స్ మున్సిపల్ స్కూల్ చిన్నారులు వివిధ వేషధారణలతో డైలాగ్‌లు చెబుతూ సంక్రాంతి సంబరాలను ప్రదర్శించారు.

కుమ్మరులకు అధునాతన పరికరాలు అందించాలి



సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం కుమ్మరులకు అధునాతన పరికరాలు అందించాలని రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షులు నడికుడి జయంత్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వేదవ్యాస పాఠశాలలో జరిగిన సమావేశంలో ఆ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిరుపేదల కుమ్మరునలు గుర్తించి డబల్‌బెడ్‌రూం ఇండ్లను అందించాలని అన్నారు. అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. కుమ్మరులకు కుండలు తయారు చేసుకొనుటకు అదునాతన పరికరాలు అందించి వారి జీవోనాపాధికి సహకరించాలన్నారు. అనంతరం సంఘ నాయకులతో నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా, పట్టణ అధ్యక్షులు సలిగంటి నాగయ్య, గంగాధర వెంకటేశ్వర్లు , అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ వె. వెంకటేశ్వర్లు, కొత్తమల్లి రాజమల్లయ్య, ఏడుకొండలు, వెంకటేశం, రాచకొండ క్రిష్ణయ్య, కంబంపాటి సత్యనారాయణ, శ్రీనువాసు, కల్పగిరి యశోధ, నీలకంఠం చలమంద, బిక్షపతి, శ్యాం, సలిగంటి వీరేంద్ర తదితరలు పాల్గొన్నారు.

కూలిపోవడానికి సిద్ధంగా చంద్రబాబు స్కూలు

వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి



దామలచెరువు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో దోపిడీ పాలన సాగుతోందని, దీన్ని అంతమొందించాల్సిన అవసరము ందని వైసీపీ నాయకుడు, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. చివరకు మరుగుదొడ్ల నిర్మాణంలోనూ అవినీతి పాల్పడ్డారని ధ్వజమెత్తారు. పవిత్ర దేవాలయాల్లో క్షుద్రపూజలు చేస్తున్నారు, గుప్త నిధుల కోసం తవ్వకాలు సాగిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రగిరి నియోజకవర్గంలో చంద్రబాబు చదువుకున్న స్కూలు కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలను అన్ని రకాలుగా చంద్రబాబు వంచించారని అన్నారు. మళ్లీ రాజన్న పాలన రావాలని జనం కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలు వినడానికి రచ్చబండ కార్యక్రమానికి వచ్చిన జగన్‌కు జనహారతి పలికారని, రాజన్న తనయుడిపై జనంకున్న అభిమానం, మక్కువ, ఆప్యాయతలకు ఇదే నిదర్శనమన్నారు. రాజన్న పాలన వచ్చే వరకు జగన్ వెంటే నడుస్తామని చెవిరెడ్డి అన్నారు.


అరకు దారిలో నయా దోపిడీ

అరకు,సూర్యప్రతినిధి: ప్రయాణికుల అమాయకత్వం పర్యాటకుల ఆత్రం రైల్వే అధికారుల నిష్క్రియాపరత్వం ఏపీ టూరిజం శాఖకు బాగా కలిసొస్తున్నాయి. ప్యాకేజీల పేరుతో పర్యాటకుల వద్ద రూ. వేలల్లో దండుకోవడం.. ఆపై వారిని రైలెక్కించేందుకు కిరందూల్ పాసింజర్‌లో ఓ బోగీని ఆక్రమించడం అందులోకి ఇతరులెవరైనా ఎక్కితే దౌర్జన్యంగా దించేయడం ఇదీ టూరిజం శాఖ సిబ్బంది తీరు. ఇలా రెండేళ్లుగా సాగుతున్నా రైల్వే అధికారులకు పట్టడం లేదు. దీనివల్ల రైల్వే ఆదాయానికి గండిపడుతున్నా కనీసం చీమ కుట్టినట్టు కూడా ఉండడం లేదు. ఏటా అక్టోబరు నుంచి జనవరి నెలాఖరు వరకూ అరకుకు రోజూ వేలాదిగా పర్యాటకులు వస్తుంటారు. అరకు మార్గంలో రైలు ప్రయాణం ఎన్నో అనుభూతులు మిగుల్చుతుండటంతో చాలామంది ఏడు బోగీలు ఉండే రైలు ఎక్కేందుకే మక్కువ చూపుతారు. దీన్ని ఏపీ పర్యాటక శాఖ అవకాశంగా తీసుకుంటోంది. ముందుగా రైల్వే అధికారులను సంప్రదించకుండా ప్రత్యేక ప్యాకేజీల పేరుతో పర్యాటకులకు ఎర వేస్తోంది. వారు అధిక సంఖ్యలో వచ్చినవుడు దందాకు పాల్పడుతోంది.జరుగుతోంది ఇదీ అరకు ప్యాకేజీ పేరుతో ఒక్కో పర్యాటకుడి నుంచి రూ. వెయ్యి చొప్పున ఏ.పి టూరిజం శాఖ వసూలు చేస్తోంది. ప్రత్యేక బోగీలో ప్రయాణం అంటూ పర్యాటకులను నమ్మబలుకుతోంది. ఆనక ఆ పర్యాటకులకు ఒక్కొక్కరికీ రూ. 30 చెల్లించి సాధారణ (జనరల్) టిక్కెట్లనే తీసుకొని వారిని టూరిజం శాఖ ఉద్యోగులు రైల్వేస్టేషన్‌లోకి చేరుకుంటున్నారు. ఇక్కడే అసలు కథ మొదలవుతోంది. రైలు వచ్చీ రాగానే ఆ శాఖ ఉద్యోగులు ఒక బోగీలోకి ఎక్కేసి తలుపులు మూసేస్తున్నారు. ఎవరైనా దానిలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తే ఇది పర్యాటకుల కోసం ముందుగా బుక్ చేసుకున్న ప్రత్యేక బోగీ దీనిలోకి సాధారణ ప్రయాణికులు ఎక్కకూడదు అంటూ గద్దించి పంపేస్తున్నారు. ఇంతలో మరికొంతమంది సిబ్బంది తమ పర్యాటకులకు రైలుబండిలో సీటు నెంబర్లను టిక్కెట్ కాగితం వెనుక రాసి ఇస్తున్నారు. సిబ్బంది చూపిన బోగీలో వాళ్లంతా ఎక్కి ఆయా నెంబర్ల సీట్లలో కూర్చుంటారు. అయితే ఈ బోగీ వద్దకు మిగిలిని సాధారణ ప్రయాణికులు ఎవరు వచ్చినా తలుపు వద్ద కాపు కాసిన ఏపీ టూరిజం సిబ్బంది వారిని దబాయించి పంపేస్తున్నారు.ఎవరెవరి పాత్ర ఏమిటి వాస్తవానికి ఏపీ టూరిజం శాఖకు తూర్పు కోస్తా రైల్వే ఏ విధమైన ప్రత్యేక బోగీని కేటాయించకపోయిన ప్పటికీ దాదాపు రెండేళ్లుగా ఇదే తంతు కొనసాగుతుండటం గమనార్హం. ఈ విషయం రైల్వే స్టేషన్‌లో పలువురు ఉన్నతాధికారుల నుంచి దిగువ స్థాయి సిబ్బంది వరకు అటు కార్యాలయంలో పలువురు ఉన్నతాధికారులకు తెలిసినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.రైల్వే ఆదాయానికి గండి మరోవైపు నిత్యం గిరాకీ ఉండే ఈ రైలులో ఒక బోగీని ప్రత్యేకంగా బుక్ చేసుకుంటే రూ. వేలలో రైల్వేకి చెల్లించాల్సి ఉంటుంది. కేవలం రూ. 30 టిక్కెట్ తీసి స్టేషన్‌లోని కొందరు రైల్వే అధికారుల చేతులు తడుపుతూ తమ అక్రమాల్ని కొనసాగిస్తు న్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎవరూ ప్రశ్నించకపోవడంతో ఏపీ టూరిజం అధికారులు దీన్ని ఓ కొత్త ఆదాయ వనరుగా కూడా పరిగణిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నట్టు స్పష్టమవుతోంది. దీనివల్ల రైల్వే శాఖ ఆదాయానికి భారీగా నష్టం వాటిల్లుతోంది.కిక్కిరిసే ప్రయాణాలు అరకు రైలుకు శీతాకాలం, దసరా సెలవుల సమయంలో విపరీతమైన డిమాండ్ ఉంటుంది. దీనికి ఉండే ఏడు బోగీలు కూడా నిండిపోయేంతమంది ప్రయాణికులు విశాఖ స్టేషన్‌కు చేరుకుంటారు. ఒక బోగీని పూర్తిగా ఏపీ టూరిజం శాఖ ఆక్రమించేస్తుండటంతో మిగిలిన 6 సాధారణ బోగీల్లోనే పర్యాటకులు సర్దుకోవాల్సి వస్తోంది. మరోవైపు రైలు వెళ్లిపోయాక కూడా చాలామంది ప్రయాణికులు ప్లాట్‌ఫామ్‌పైనే నిలిచిపోవాల్సి వస్తోంది.ఆ వారం తప్ప ఇటీవల కేకే లైన్ మరమ్మతులకు గురికావడంతో ఓ ప్రత్యేక రైలును నడిపాం. దానికి సంబంధించి ఒక వారం రోజుల కోసం ఏపీ టూరిజం శాఖతో ఒప్పందం చేసుకున్నాం. అది అప్పుడే ముగిసిపోయింది. 2009 తరువాత ఏపీ టూరిజంకు తూర్పు కోస్తా రైల్వేకి ఏ విధమైన ఒప్పందం లేదు.

– రైల్వే అధికారులు

అర్జీ పెట్టాం...: ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖకు అరకు రైలులో ప్రత్యేక బోగీ కేటాయించాలని రైల్వే శాఖకు అర్జీ పెట్టాం. దానికి ఇంకా అనుమతి రాలేదు. మరోసారి రైల్వే శాఖతో మాట్లాడతాం.

రెండేళ్లుగా సాగుతున్నా పట్టించుకోని రైల్వే అధికారులు




చంద్రబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలి

వైసీపీ నేత మోపిదేవి

విజయవాడ, మేజర్‌న్యూస్: మత్స్యకారులను ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర వ్యాఖ్యలు చేయడం దారుణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మోపిదేవి వెంకటరమణ మండిపడ్డారు. మత్స్యకార సామాజిక వర్గానికి చంద్రబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లా డారు. మత్స్యకారులను ఎస్టీల్లో చేరుస్తామని చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చారని, కానీ, ఆ హామీ అమలుచేయాలని కోరితే తోలు తీస్తానంటూ బెదరిం చారని మోపిదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులను ఎస్టీల్లో చేరుస్తూ వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేయాలని మోపిదేవి డిమాండ్ చేశారు.

నేను సీఎంగా ఉండగా ఏ కులం వాళ్లూ రోడ్డెక్కే అవకాశం ఇవ్వలేదు. మీ ధర్నాలు, దీక్షలకు భయపడను. రాజకీయాలు చేస్తే సహించను. వెంటనే టెంట్లు ఎత్తే యండి. లేదంటే తోలుతీస్తా, ఖబడ్దార్ అంటూ సీఎం చంద్రబాబు మత్స్యకా రులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. మత్స్యకారులపై సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర నిరసన వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే.

సూర్య
హైదరాబాద్
సోమవారం
8 జనవరి 2018
8

సంప్రదాయ సమ్మిళితంతో సీఎం పర్యటన ఏర్పాట్లను చేయండి : కలెక్టర్

విజయవాడ, సూర్య బ్యూరో : ఈ నెల 9 న మధ్యాహ్నం జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పర్యటనకు సాంకేతికత, సంప్రదాయాన్ని సమ్మిళతం చేసి ఏర్పాట్లను పగడ్బందీగా చేయాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న అధికారులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం ననియాల ఫారెస్ట్ ఎకో టూరిజం ప్రాజెక్టు వద్ద ముఖ్యమంత్రి సభ, హెలిప్యాడ్, స్టాల్స్, పార్కింగ్, వివిధ శంఖుస్థాపనలు, ప్రారంభాలకు సంభందించి 24 శిలాఫలకల ఆవిష్కరణ తదితర ఏర్పట్లను కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న పరిశీలించారు. అనంతరం, ననియాల ఎలిఫెంట్ క్యాంప్ విశ్రాంతి భవనం వద్ద జిల్లా అధికారుల సమీక్ష లో కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకోసం జన్మభూమి మా ఊరు సభ, స్టాల్స్ ఏర్పాటులో సాంకేతికత, సంప్రదాయాలను సమ్మిళతం చేసి వినూత్నంగా చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దాదావు 25 వేల మంది కూర్చోవడానికి అనువైన సభా ఏర్పాట్లను, వారికి రవాణా, త్రాగునీరు, తాత్కాలిక మూత్రశాలలు, బ్యారికేడింగ్, మీడియా సీటింగ్, మైక్ సిస్టం, ఎల్ఈడి తెరల ఏర్పాటు, దాదావు 20 స్టాల్స్, ఏర్పాటు, లబ్దిదారుల తో ముఖ్యమంత్రి ఇంటరాక్షన్, కూచిపూడి, గిరిజన , కోలాటం, కబడ్డీ లాంటి సంప్రదాయ సాంస్క తిక కార్యక్రమాల ఏర్పాటు, ముగ్గుల పోటీ, చిత్తూరు జిల్లా సంప్రదాయ ఆహార స్టాల్ ఏర్పాటు, సంక్షేమ కార్పొరేషన్స్ ద్వారా ఆర్థిక సహాయ చెక్కుల పంపిణీ, మెడికల్ క్యాంప్, వెటర్నరీ క్యాంప్ నిర్వహణ, వాహనాల పార్కింగ్, భద్రత, వేదిక సుందరీకరణ తదితర అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. జెసి గిరీష, సబ్ కలెక్టర్ వెట్రి సెల్వి, జెసి2 చంద్రమౌళిలు దగ్గరుండి ఏర్పాట్లను చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డిఎఫ్ఓ చక్రపాణి, సీఎం వ్యక్తిగత సహాయకులు మనోహర్, జిల్లా అధికారులు రవి ప్రకాష్ రెడ్డి,కుర్మానాథ్, ప్రభాకర్, తిమ్మప్ప, గోపిచంద్, విజయకుమార్, అరుణకుమారి, డా.గౌరీ, సరస్వతి, చాముండేశ్వరి, అమర్నాథ్, అన్ని శాఖల అధికారులు, ఎఫ్ ఆర్ ఓ నాయుడి, సీఎం సెక్యూర్టీ డిఎస్పీ అశోక్, తహశీల్దార్లు, సి ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు



600 లక్షలతో ఎయిమ్స్‌కు అత్యాధునిక వసతులు

- ఎఐఐఎమ్ఎస్ తాత్కాలిక పరిపాలనా భవనం
- విద్యార్థుల కోసం చేస్తున్న ప్రయత్నం అభినందనీయం
- శాసనసభా స్పీకరు కోడెల శివప్రసాదరావు
- 50 మంది వైద్య విద్యార్థులకు బోధించేందుకు గదులు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్



విజయవాడ, సూర్యబ్యూరో : అలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (ఎఐఐఎమ్ఎస్) తాత్కాలిక పరిపాలనా భవనము, తరగతి గదులను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వైద్య విద్యార్థులకు ప్రభుత్వం వైద్య విద్యార్థుల కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని అభినందిస్తున్నానని శాసన సభా స్పీకరు కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. ఆదివారం సిద్దార్థ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో 600 లక్షల వ్యయంతో నిర్మించనున్న తాత్కాలిక పరిపాలనా భవనం, తరగతి గదులు శంకుస్థాపన, పూర్వ విద్యార్థుల సహకా రంతో ఏర్పాటుచేసిన జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తూ వైద్య విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోనే అత్యాధునిక సదుపాయాలను కలుగజేయడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 90 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధిని చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఎయిమ్స్‌కు సంబంధించిన 50 మంది వైద్య విద్యార్థులకు బోధించేందుకు తరగతి గదులను, పరిపాలనా పరమైన వ్యవస్థ ను తాత్కాలికంగా సిద్దార్థ కళాశాల ఆవరణలో ప్రారంభించడం కోసం చేస్తున్న చర్యలు పట్ల మంత్రి కామినేని శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

1981లో ప్రారంభమయిన సిద్దార్థ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ప్రస్తుతం పోస్టు గ్రాడ్యుయేషన్, మెడికల్ సీట్లు 250 అందుబాటులోకి తీసుకురావడం జరుగు తోందన్నారు. ప్రభుత్వ రంగంలో నిర్వహిస్తున్న కాలేజీలలో మంచి కాలేజీగా గుర్తింపు పొందిందన్నారు. సిద్దార్థ కాలేజీ పూర్వ విద్యార్థులు జన్మభూమి స్పూర్తితో రు. 10 లక్షల రూపాయల వ్యయంతో ప్రస్తుతం వైద్యవిద్యా అభ్యసి స్తున్న విద్యార్థుల కోసం అత్యాధునిక జిమ్‌ను ఏర్పాటు చేయడం పట్ల అభినంది స్తున్నా మన్నారు. ఈ కాలేజీ ప్రమాణాలకు ధీటుగా పనిచేయడం ఇక్కడ బోధనా సిబ్బంది బోధవేతర సిబ్బంది పనితీరుకు నిదర్శనమని స్పీకరు కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ వైద్య కళాశాలలో చదివే విద్యార్థులకు హాస్టలు నుండి కళాశాలకు చేర్చేందుకు ప్రత్యేక బస్సును ఈరోజు నుండి అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. తాను స్పీకరు వైద్య విద్య అభ్యసించినందున సిద్దార్థ కళాశాల పూర్వ విద్యార్థులు తమను ఆహ్వానించడం పట్ల ఆహ్వాన కమిటిని అభినందిస్తున్నామన్నారు. మూడున్నర సంవత్సరాల క్రితం ఈ ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణలేమితో ఉండేదని గత మూడు సంవత్సరాలలో రు. 90 కోట్లను వెచ్చించి ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరి గిందన్నారు. త్వరలోనే రు.150 కోట్ల తో నిర్మించిన సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రతి ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనం ద్వారా గత స్మృతులను స్ఫురణకు తెచ్చుకోవ డంతోపాటు వారి దైనందిన వత్తిడి నుండి ఆటవిడుపు పొందగలుగుతారన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు పూర్వ వైద్య విద్యార్థులు, బోధనసిబ్బంది, డాక్టర్లు, సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఆర్.ఎస్ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటా : కోడెల



అమరావతి, సూర్య బ్యూరో : నాకు ఓటు వేసి గెలిపించి సభాపతిని చేశారు, సత్తెనపల్లి నియోజకవర్గాన్ని కుల, మత, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటానని సభా పతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. ఆదివారం 26వ వార్డులో జరిగిన జన్మ భూమి-మాఊరు కార్యక్రమంలో సభాపతి డాక్టర్ కోడెల ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణకు స్వచ్ఛందంగా సహకరించిన వారందరికీ సభాపతి కృతజ్ఞతలు తెలి పారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన ప్రతీ వ్యాపారికీ న్యాయం చేస్తామని సభాపతి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. డ్వాక్రా సంఘాలకు రుణాల చెక్కులను, విద్యా ర్థులకు స్కాలర్‌షిప్పులను సభాపతి కోడెల చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అదుసుమల్లి కృష్ణకుమారి కోడెల చొరవతో వార్డులో జరిగిన అభివృద్ధి పనుల గురించి సభాపతిని ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినెడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, కొర్లకుంట చిన వెంకటేశ్వర్లు, షేక్ మస్తాన్ వలి, వక్కంటి అజయ్ కుమార్, యెల్లినెడి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ప్రతినిధి 'సూర్య'

- ఉజ్వలంగా వెలుగొందాలి : మంత్రి పరిటాల
- కోటి సూర్యప్రభలుగా వర్థిల్లాలి : మంత్రి కాలువ
- మీతో మా గళం కలుపుతాం : ఎమ్మెల్యే పార్థసారథి

అనంతపురం, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల ప్రతినిధి "సూర్య" దినపత్రికను ఒక సరైన లక్ష్యంతో యాజమాన్యం నిర్వహించడం ఆనందంగా ఉందని, ఈ పత్రిక మరింత ఉజ్వలంగా వెలుగొందాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సెర్ఫ్‌శాఖ మంత్రి పరిటాల సునీత అన్నారు. మంత్రి ఆదివారం నగరంలోని తన నివాసంలో "సూర్య" ఆధ్వర్యంలో వెలువడిన 2018 నూతన సంవత్సర క్యాలండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలు, అట్టడుగు వర్గాల సమస్యలను ప్రతిబింబించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వానికి వారధిగా నిలిచిన పత్రిక సూర్య అని అభివర్ణించారు. ఈ పత్రిక మరింత ఎత్తుకు ఎదగాలని, అన్నివర్గాల ఆదరణను పొంది పోటీ ప్రపంచంలో ప్రముఖ పత్రికగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సూర్య స్థానిక ఎడిషన్ మేనేజర్ బి.రవి, పాత్రికేయులు ఆనంద్, సీనియర్ పాత్రికేయులు ,సూర్య కార్యాలయం ఇన్‌చార్జి రామాంజనేయులు,మధు, అనిల్, సర్కులేషన్ ఇన్‌చార్జి నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోటి సూర్యప్రభలుగా వర్థిల్లాలి : మంత్రి కాలువ శ్రీనివాసులు

కేవలం నిమ్న వర్గాల సమస్యల పరిష్కారం కోసం వారి ప్రతినిధిగా నిర్వహిస్తున్న పత్రిక సూర్య అని ఈ పత్రిక మరింత అభివృద్ధి సాధించాలని, కోటి సూర్యప్రభలుగా వర్థిల్లాలని రాష్ట్ర పౌరసంబంధాలు, గృహనిర్మాణశాఖా మంత్రి కాలువ శ్రీనివాసులు అన్నారు. ఆయన రాయదుర్గంలోని తన నివాసంలో సూర్య దినపత్రిక ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రజోపయోగానికి పాటుపడుతున్న పత్రికలు సమాజానికి అందచేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య మేనేజర్ బి.రవి, స్థానిక ఇన్‌చార్జి సి.రామకృష్ణ, రామకృష్ణ, అనంతపురం పాత్రికేయుడు జింకా ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య మా పత్రిక- మీతో మా గళం కలుపుతాం : ఎమ్మెల్యే పార్థసారథి

"సూర్య"మా పత్రిక..ఈ పత్రిక గళం మా కోసం.ఇది పూర్తిగా బడుగు బలహీనవర్గాల పక్షపాతి. ఇలాంటి గురుతర బాధ్యతను సూర్య యాజమాన్యం పోషిస్తోంది. ఇందుకు అభినందిస్తున్నాం అంటూ పెనుకొండ శాసనసభ్యులు, టిడిపి జిల్లా అధ్యక్షులు బికె. పార్థసారథి అన్నారు. ఆయన అనంతపురంలోని తన నివాసంలో "సూర్య" ఆధ్వర్యంలో వెలువరించిన నూతన క్యాలండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మేనేజర్ రవి, పాత్రికే యులు రఘువీర్, రామాంజనేయులు, శివ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరులో 5కే రన్ : మంత్రి సోమిరెడ్డి




నెల్లూరు సూర్య ప్రతినిధి : జన్మ భూమి - మా ఊరు కార్యక్ర మంలో భాగంగా ఆదివారం ఉదయం నెల్లూరులో నిర్వహించారు. 5కే రన్‌ని ప్రారంభించిన అనంతరం విద్యార్థు లతో కలిసి పరుగులో రాష్ట్ర మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొం గూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రతన్ టాటాకి ఘనస్వాగతం పలికిన ఎంపి కేశినేని



విజయవాడ, సూర్య బ్యూరో : విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని ఆదివారం తిరుపతి విమానాశ్రయంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ రతన్ టాటాకి, టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్, టాటాట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ వెంకటరమానన్ తదితరులకు ఘనస్వాగతం పలికారు. రతన్ టాటా బృందం నేరుగా తిరుమల కొండపై ఏర్పాటుచేసిన బసకేంద్రానికి చేరుకొని రాత్రి తిరుమలలో బసచేసి, ఉదయాన్నే స్వామివారిని దర్శించుకొని తిరిగి తిరుపతి విమానాశ్రయానికి చేరుకొని తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు సూచన మేరకు రతన్‌టాటా పర్యటన ఏర్పాట్లను విజయవాడ ఎంపి కేశినేని నాని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

పోలవరంపై మాట్లాడే అర్హత 'బాబు'కు లేదు



రాజమహేంద్రవరం, ప్రతినిధి : పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత, హక్కులు చంద్రబాబు, తెలుగు దేశం పార్టీకి లేదని పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. పోలవరం ప్రాజెక్టులో జరుగుతున్న భారీ అవినీతి, అక్రమాలు ప్రజలకు తెలియజేసే నేపథ్యంలోనే ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రఘువీరా ఆధ్వర్యంలో మహా పాదయాత్రను ధవళేశ్వరం బ్యారేజీ సెంటర్ నుండి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో నారాయణస్వామి మాట్లాడుతూ మహా పాద యాత్రను విజయవంతం చేయడమే కాకుండా త్వరితగతిన పోలవరం ప్రాజెక్టు పూరి చేయడంలో ప్రజల సహకారం కావాలని, దీనికి పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని కోరారు. సీఎం చంద్రబాబు కేవలం సెంటిమెంట్, పబ్లిసిటీ కోసమే ఆరాటం తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కానీ, మరే ఇతర విషయా లను పట్టించుకోవడం లేదని నిప్పులు చెరిగారు. గతంలో వైఎస్సార్ చేసిన ఘనతను కొనియాడారు. పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి మాట్లాడుతూ పోలవరం నిధు లను దొడ్డిదారిన మళ్లించి, ప్రజలకు తీవ్ర అన్యాయం, ద్రోహం చేస్తున్న టిడిపి ప్రభుత్వ వైఖరిని ఎండగట్టడానికే మహా పాదయాత్ర చేస్తున్నామన్నారు. రైతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోమని, చంద్రబాబు సాగిస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజా కోర్టులో నిలబెడతామన్నారు. మాజీ మంత్రి పళ్లంరాజు మాట్లాడుతూ పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి ఆరోజు శంఖుస్థాపన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కార్యక్రమంలో నేతలు వట్టి వసంతకుమార్, గిడుగు రుద్రరాజు, ఉండవల్లి అరుణ్‌కుమార్, సాకే శైలజానాథ్, జెడి.శీలం, హర్ష కుమార్, లక్ష్మి, కిల్లి కృపారాణి, పంతం నానాజీలు పాల్గొన్నారు.

కరవు రహిత రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ

- అహర్నిశలు కష్టిస్తున్న సీఎం చంద్రబాబు
- రైతు, ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ పెద్దపీట
- పట్టణంలో 21, 22, 23 వార్డుల్లో జన్మభూమి సభల్లో రాష్ట్ర మంత్రులు శిద్ధా, ప్రత్తిపాటి పుల్లారావు



వెలగపూడి, సూర్యప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా మార్చాలన్న ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని రాష్ట్ర మంత్రులు శిద్ధా రాఘవరావు, పత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం చిలకలూరిపేట పట్టణంలో 21, 22, 23 వార్డుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమంలో మంత్రులు శిద్ధా, పత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శిద్ధారాఘవ రావు మాట్లాడుతూ పేదల సంక్షేమం అనేక ప్రభుత్వ అనేక పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. పేదల అభ్యున్నతికి ఆర్థిక రుణాలు అందిస్తోందన్నారు. లోటు బడ్జెట్‌లో కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నేరవేర్చారన్నార. రైతు, డ్వాక్రా రుణాలు మాఫీ చేసి ప్రజా ప్రభుత్వంగా మన్ననలు పొందుతుందన్నారు. కరవు రహిత రాష్ట్రంగా నవ్యాంధ్రను చేయాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీరు - ప్రగతి క్రింద చేపట్టిన కార్యక్రమాలు ప్రతీ రోజు సమిక్షించడం జరుగుతుందన్నారు. భూగర్భ జలాల పెంపుకు ప్రతీ ఒక్కరు సహకరించా లన్నారు. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంచేందుకు తగిన కార్యచరణ ప్రణాళికలు అమలు చేస్తున్నామని మంత్రి శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. రైతులకు అన్నీ విధాల అండగా ఉంటాని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో నవ్యాంధ్ర అభివృద్ధి బాటలో ప్రయణిస్తుందన్నారు. కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పెన్షన్లు పంపిణీ చేశారు. గర్భిణీలకు శ్రీమంతాలు చేశారు. ఈ కార్యక్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయుకులు, అధికారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మీ సేవా కేంద్రాలతో ఇగ్నో అనుసంధానం




విజయవాడ, సూర్య బ్యూరో : దేశవ్యాప్తంగా వున్న అన్ని మీసేవా కేంద్రాలతో ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) అనుసంధానమైందని, కోర్సుల ఎం పిక, ప్రవేశ దరఖాస్తు నుంచి అన్ని సేవలూ మీసేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని ఇగ్నో రీజినల్ సర్వీసెస్ డివిజన్ డైరెక్టర్ వి.వేణుగోపాలరెడ్డి చెప్పారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇప్పటికీ విద్యకు దూరంగా వుంటున్నారని, వీరందరి కోసం మీసేవా కేంద్రాలతో ఇగ్నోను అనుసంధానం చేసి, నూరు శాతం సార్వత్రిక విద్య సాధనకు తమ విశ్వ విద్యాలయం పక్షాన కృషి చేస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా వున్న 2.5 లక్షల మీసేవా కేంద్రాల ద్వారా తమ సేవలు అందుకోవచ్చున్నారు. హిజ్రాలకు సర్టిఫికెట్ నుంచి పిహెచ్‌డి వరకు అన్ని కోర్సులు పూర్తి ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. అమరావతిలో స్థలం కొరకు సీఎంను కోరామని కేటాయింపు జరగగానే స్వంతభవనాన్ని నిర్మించి ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఇగ్నో ఫైనాన్స్ ఆఫీసర్ ప్రొఫెషర్ కె.రవిశంకర్ మాట్లాడుతూ విద్యార్థులకు కౌన్సిలింగ్ తరగతుల నిర్వహణ కోసం ఈ ఏడాది రూ. 120 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో డిప్యూటీ డైరెక్టర్లు బి.ప్రసాద్‌బాబు, కె.సుమలత తదితరులు పాల్గొన్నారు.

నడకతోనే ఆరోగ్యమంతమైన జీవితం



దర్శి, మేజర్‌న్యూస్ : 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమంలో భాగంగా దర్శి పట్టణంలో ఆదివారం 5 కె రన్ నిర్వహించారు. పట్టణంలోని స్మారక వృత్తి విద్యా భవనం నుంచి ప్రారంభమైన ఈ పరుగును యువ పారిశ్రామిక వేత్త శిద్ధా సుధీర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరంలో ఈ పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా శిద్ధా సుధీర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడుత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం 5 కె రన్ నిర్వహించామన్నారు. పరుగుతో ఆరోగ్యంతో పాటు ఆనందమైన జీవితాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా 5 కె రన్ ఏర్పాటు చేశారన్నారు. 5 కె రన్ ద్వారా శరీరం ఆరోగ్యంగా, దృఢంగా ఉంటుందని, ప్రతీ ఒక్కరూ ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. 5 కె రన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా ముఖ్యమన్నారు. విద్యతోపాటు విద్యార్థులు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పరుగులో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ ఛైర్మన్ సూర్య సుబ్బారావు, ఎంపిపి బూసల సంజీవయ్య, సర్పంచ్‌బీసీ గురయ్య, శోభారాణి, వైస్ ఎంపిపి మారం శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ జీవన్, మండల పార్టీ అధ్యక్షులు నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ అధ్యక్షులు దారపు సుబ్బారావు, శిద్ధా యూత్ ఫోర్స్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

నేడు బి.సి. విద్యుత్ ఉద్యోగులతో భారీ సభ



విజయవాడ, సూర్య బ్యూరో : రాజ్యాంగాన్ని సవరించి పార్లమెంటులో బి.సి. బిల్లుపెట్టి బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, క్రిమిలేయర్ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ నేడు విజయవాడలో బెంజి సర్కిల్ లోని ఎస్‌విఎస్ కళ్యాణ మండపంలోని ప్రాంగణంలో 10 వేల మందితో భారీ ఎత్తున బి.సి విద్యుత్ ఉద్యోగుల 12వ మహాసభలు జరుపాలని ఆంధ్రప్రదేశ్ బి.సి విద్యుత్ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు, జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.సి. ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు లేకపోవడం వలన ఉన్నత స్థాయి ఉద్యోగాలలో బి.సిల ప్రాతినిధ్యం 3 శాతం దాట డం లేదన్నారు. మొత్తం కేంద్ర ప్రభుత్వం అన్ని కేటగిరి ఉద్యోగాలలో బి.సిల ప్రాతినిధ్యం 9 శాతం దాటడం లేదన్నారు. 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత 56 శాతం జనాభా గల బి.సిలకు 9 శాతం ప్రాతినిధ్యం దాటకపోవడం చూస్తే బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడంతో పాటు, కేంద్రంలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలనీ కోరారు. ఉద్యోగుల సంఖ్య లేకపోతే ఎస్టీ, ఎస్సీ, బి.సి.లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పుచెప్పింది. అన్ని వైపులనుంచి బి.సి.ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులు, తీర్పులు ఉంటే కూడా ప్రభుత్వం పెట్టకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బి.సిలకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సిలకు పోస్ట్-మెట్రిక్ స్కాలర్ షిప్ ఫీజుల రియంబర్స్‌మెంట్ స్కీం విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 14 లక్షల ఉద్యోగ ఖాళీలు, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని, సుప్రీంకోరు - హైకోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ, ఎస్టీ, బి.సి లకు రిజర్వే షన్లు పెట్టాలని, ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐ.ఐ. యం కోర్సులు చదివే బి.సి విద్యార్థులు పూర్తి ఫీజులు చెల్లించాలని, కేంద్ర స్థాయిలో లక్ష కోట్ల బడ్జెట్ తో బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

ఏపి కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో
పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్ట్ విషయంలో కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు చూపిస్తున్న అలసత్వాన్ని నిరసిస్తూ, ఈ జాతీయ ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తిచేసి జాతికి అంకి తం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ధవళేశ్వ రం నుండి పోలవరానికి మహా పాద యాత్ర చేపట్టింది. ఈ పాదయాత్ర జన వరి 7నుంచి ధవళేశ్వరం వద్ద ప్రారం భమై జనవరి10న పోలవరం వద్ద సామూహిక సత్యాగ్రహంతో ముగుస్తుంది. 2018 మార్చ్ నాటికి పూర్తి కావలసిన ఈ ప్రాజెక్ట్ లో గత ఏడు నెలలుగా జరిగినది శూన్యం. పోలవరం ఎస్టిమేట్‌లను ఇష్టం వచ్చిన రీతిలో పెంచడం, పోలవరం ఖర్చుపై ఇప్పటికి ఒక అంచనాకు రాకపో వడం, పునరావాస కార్యక్రమాలు నత్తనడకన నడవడం, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ లబ్దిని పొందాలని టిడిపి, బీజేపీలు పోటీపడడంతో ప్రాజెక్ట్ నిర్మాణం కుంటుపడింది. ప్రాజెక్ట్ నిర్మాణంలో ఈ జాప్యాన్ని నిరసిస్తూ, పోలవరం త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఈ పాదయాత్రను చేపట్టింది. దీనిలో పిసిసి కార్యవర్గ సభ్యులు, మాజీ యంపీలు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతోపాటు, రాజ్యసభ యంపీ కె.వి.పి. , భార్య సునీతతో పాల్గొనడం విశేషం. వారి పశ్చిమ గోదావరి జిలాకు చెంది వారు కావడంతో పోలవరాన్ని ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేస్తే రాష్ట్రం సత్వర అభివృద్ధి చెందుతుంది కాబట్టి ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తిచేయాలని కోరుతూ ఆవిడ ఈ పాద యాత్రలో పాలుపంచుకొంటున్నారు.

మల్లవల్లి మెగా ఫుడ్‌పార్క్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : మల్లవల్లి మెగా ఫుడ్గపార్క్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అవసరాల కోసం కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. రూ.80 కోట్ల వ్యయంతో ఇది ఏర్పాటుకానుంది. సీపీసీ ఏర్పాటుకు ఏపీఐఐసీ పిలిచిన టెండర్లలో పాలు పంచుకున్న మనీష్ ఫ్లోర్ మిల్స్ సంస్థ దీని నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను దక్కించుకుంది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి హర్ శిమ్రత్‌కౌర్‌తో దీనికి శంకుస్థాపన చేయాలనుకున్నప్పటికీ ఆమె రాకపై స్పష్టత లేకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిపించాలని ఏపీఐఐసీ భావిస్తున్నట్టు సమాచారం. కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) రాకతో మెగా ఫుడ్‌పార్కుకే కళ రాబోతోంది. మెగా ఫుడ్ పార్కులో కేంద్ర ప్రభుత్వ ఇండస్ట్రియల్ కారిడార్ పోర్షన్‌కు సంబంధించి ఇప్పటికే ఏపీఐఐసీ అధికారులు ఆన్‌లైన్‌లో ప్లాట్ల వివరాలు పెట్టారు. పలు సంస్థల నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఆయా సంస్థలను పిలిచి ప్రతినిధి బ ందాలతో చర్చలు జరపాల్సి ఉంది. సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) అనేది మెగా ఫుడ్గ పార్కుకే తలమానికం. మెగా ఫుడ్గ పార్కులో వివిధ ఫుడ్గ ప్రాసెసింగ్, ఆహార అనుబంధ పరిశ్రమలు వస్తాయి.

ఈ పరిశ్రమలన్నింటికీ కామన్‌గా ఉండే అవసరాలు కొన్ని ఉంటాయి. వాటి కోసమని ఖరీదైన యంత్ర సామాగ్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. సీపీసీ సేవలను తీసుకుంటే సరిపోతుంది. దీనిలో జ్యూస్ ఎక్సకవేటర్లు ఉంటాయి. ఆహార ఉత్పత్తులను ప్యాకింగ్ చేసే యూనిట్, ఆహార ఉత్పత్తులను భద్రంగా ఉంచటానికి వేర్ హౌసింగ్, ఆహార ఉత్పత్తులను నిల్వ ఉంచటానికి కోల్డ్‌స్టోరేజ్, ఫ్యాక్టరీ షెడ్లు వంటివి ఉంటాయి.

ఈ సంస్థద్వారా సేవలు పొందాలనుకునే యూనిట్ల నుంచి స్వల్పంగా యూజర్ ఛార్జీలను ఈ సంస్థ వసూలు చేస్తుంది.



దాహార్తిని తీర్చే భగీరథ

నీరు పంచభూతాల్లో ఒకటి. ఆకాశం, భూమి, అగ్ని, వాయువు, లేకుంటే మనిషి మనుగడకే ప్రమాదం. అలాగే నీరు లేకుంటే కూడా సృష్టిలోని సకల చరాచర జీవులు బతుకలేవు.భూమి మీద 79 శాతం సముద్రం నీరు ఉన్నప్పటికీ, తాగటానికి పనికి రావు. సంవత్సరకాలంలో కేవలం మూడు లేదా నాలుగు నెలల పాటు కురిసే వర్షాలే సకల జీవకోటికి ఆధారం. పెరుగుతున్న కాలుష్యం, ఒజోన్ పొరకు ఏర్పడిన ప్రమాదం వలన ఆ వర్షాలు కూడా సరిగ్గా పడకపోవడంతో ప్రంపంచంలో మంచి నీటి కోసం యుద్దాలు మొదలవుతున్నాయి.హైదరాబాద్ నగర జనాభా ఒక కోటి దాటింది. నగరం చుట్టూ పెరుగుతున్న పట్టణీకరణ ప్రభావం మంచి నీటి వ్యవస్థ పై పెను ప్రభావాన్ని చూపిస్తున్నది. అందరికీ మంచినీరు అందించాలనే లక్ష్యంతో 1989 లో ఏర్పడిన హైదరాబాద్ మంచి నీటి సరఫరా మరియు మురుగునీటి పారుదల మండలి గత మూడేళ్ళ కాలంలో విస్త తమైన చర్యలకు శ్రీకారం చుట్టింది. నాటి గండిపేట, హిమయత్ సాగర్, మంజీరా, సింగూరు జలాలకు అదనంగా కృష్ణా, గోదావరి నదుల నుండి నీటిని తీసుకువస్తూ ప్రజలకు అందించడం జరుగుతున్నది. ఇది ఎన్నో వ్యయ ప్రయాసల కార్యక్రమం. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకంతో పల్లె, పట్టణాల్లో జలసవ్వడులు వినిపించనున్నాయి. కేసీఆర్ మానస పుత్రిక మిషన్ భగీరథ పథకం పనులు శరవేగంగా జరుగుతుండడంతో ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతుంది. పానీ పట్టు యుద్ధాలు తప్పనున్నాయి. తాగునీటి కోసం దూరం వెళ్లే కన్నీటి కష్టాలు దూరంకానున్నాయి. గుక్కెడు నీటికి అల్లాడిన పల్లెలు జలసిరితో మురిసిపోనున్నాయి. పని వదులుకొని కుటుంబసభ్యులంతా తాగునీటి కోసం బారులు తీరే రోజులు పూర్తిగా కనుమరుగు కానున్నాయి.

మిషన్ భగీరథ పథకం.. నేడు తెలంగాణ ప్రజానీకం ప్రతిచోట చర్చించుకుంటున్న సరికొత్త బృహత్తర పథకం. తెలంగాణ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ పథకం ప్రజానీకానికి వరం. ఇంటింటికీ నల్లా ద్వారా సురక్షిత తాగు నీరు అందించే బృహత్తర పథకమే ఈ మిషన్భగీరథ తెలంగాణ రాష్ట్ర డ్రింకింగ్ వాటర్ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా రాష్ట్రం లో శరవేగంగా నిర్మితమవుతున్న ప్రాజెక్టు ఇది. కేసీఆర్ మానస పుత్రికైన ఈ పథకం.. 2017 డిసెంబర్ చివరి నాటికి రాష్ట్రంలోని అన్ని ఆవాసాలకు భగీరథ నీటిని అందించడమే లక్ష్యంగా దూసు కెళ్తున్నది. దివి నుంచి భువికి నీటిని తెచ్చేందుకు జరిగిన భగీరథ ప్రయత్నం పురాణాల్లో విన్నాం. 2015లో ఈ పథకం వాటర్గ్రిడ్ పేరుతో ప్రారంభమైంది. ఈ పథకానికి మరింత మంచి పేరు తేవా లన్న సంకల్పంతో మిషన్ భగీరథగా నామకరణం చేశారు. ఇదే పేరి ట కార్పొరేషన్ఏర్పాటు చేశారు. ఈ బృహత్తర ప్రాజెక్టు నిజంగా భగీరథ ప్రయత్నమే. ఇది. మరికొన్నినెలల్లో ప్రజలకు వరప్రదా యినీ కానుంది. తెలంగాణ సర్కార్ కల సాకారం కానుంది.

గోదావరి, కృష్ణా నదుల్లో చిన్ననీటి వనరుల కింద తెలంగాణకు 265 టీఎంసీల నీటివాటా ఉంది. 1974లో బచావత్ ట్రిబ్యునల్ తేల్చినప్పటికీ సమైక్య రాష్ట్రంలో చెరువులు ధ్వంసం కావడంవల్ల వినియోగించుకో లేకపోయాం. ఇప్పుడు నిర్మిస్తున్న ప్రాజెక్టుల వల్ల నీటి లభ్యత ఉంటుంది. తెలంగాణలో కృష్ణా, గోదావరి నదులు ప్రవహిస్తున్న ప్పటికీ సరైన తాగునీటి ప్రాజెక్టులు లేని కారణంగా వేసవిలో భూగర్భ జలాలపైనే ఆధారపడాల్సి వచ్చేది. 82 % తాగునీటి అవసరాలు భూగర్భ జలాల ద్వారానే తీర్చుకుంటున్నారు. తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం



వెళ్లాల్సి ఉండేది. ఇవన్నీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పూర్వం పరిస్థితులు. దీంతో తెలంగాణలోని ప్రతీ ఇంటికి పైపుల ద్వారా సురక్షిత మంచినీటిని అందించాలన్న దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కేవలం తాగు నీటి అవసరాలు తీర్చడమే కాకుండా బహుళ ప్రయోజనాలు ఈ ప్రాజెక్టు ద్వారా సిద్ధించనున్నాయి. రెండేళ్ల క్రితం చేపట్టిన భగీరథ ప్రాజెక్టు పనులు దాదావు 70 శాతం పూర్తయ్యాయి. 2018 డిసెంబర్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని తొలుత నిర్ణయించినప్పటికీ, గడువునుమరింత తగ్గించి, 2017 డిసెంబర్ నాటికి ఆవాసాలకు మంచినీటిని అందించేలా పనులను ముమ్మ రం చేశారు. 19 ఇన్టేక్ వెల్సుకు గాను ఇప్పటికే 15 పూర్తయ్యాయి. మిగతా వి త్వరలోనే పూర్తి కానున్నాయి. ప్రధాన పైప్లైన్లు 49229 కిలోమీటర్లకు గాను ఇప్పికే 30 వేల కిలోమీటర్ల వరకు నిర్మాణం పూర్తయింది. తెలంగాణ రాష్ట్రంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు.. దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్న గుజరాత్ తాగునీటి శుద్ధి విధానాన్ని స్ఫూర్తిగా తీసుకున్న తెరాస ప్రభుత్వం ఆ దిశగా కృషి చేస్తున్నది. నీటికి నడక నేర్పిన గుజరాత్ తరహా నీటిశుద్ధి పథకాన్ని కేసీఆర్ తెలంగాణ లోనూ అమలు చేసేందుకు వునుకున్నారు. రాష్ట్రంలోని అన్ని ఆవాసాలకు తాగు నీరందిం చేందుకు వీలుగా 25 వేల కోట్ల రూపాయల వ్యయంతో భగీరథ పథకానికి 2015లో సీఎం వునాది వేశారు.

ప్రజలకు ప్రతీ రోజు ఒక్కో మనిషికి 100 నుంచి 135 లీటర్ల తాగునీరు అందించాలన్న లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేప్టారు. ముఖ్యంగా గుజరాత లో సఫలమైన ఈ వాటర్ గ్రిడ్ పథకాన్ని రాష్ట్రంలోనూ అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రావడం హర్షణీయం. సమీపవనరుల నుంచి ఉపరితల జలాల్ని ఎత్తయిన ప్రాంతాలకు పంపింగ్ చేసి అక్కడి నుంచి అవసరమైన గ్రామాలకు అందజేయటం వల్ల ప్రజలకు మంచి పోషకాలతో కూడిన తాగునీరు లభ్యమవుతుంది. ఇది శుభపరిణా మం. ముఖ్యంగా తెలంగాణలో మిషన్ భగీరథ పథకం ముమ్మాటికీ సాధ్యమేననిదేశంలోని అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో కూడిన మంచినీటిని కుళాయిల ద్వారా అందిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, మిషన్ భగీరథ వైస్ ఛైర్మన్ వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేయడం ఈ పథకం అమలుకు మరింత బలం చేకూర్చుతున్నది.తెలంగాణలోని ఇంటిమిషన్ భగీరథ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ రక్షిత మంచినీటిని అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ ను ప్రారంభిం చింది. ఈ పథకం ద్వారా సుమారు రూ .42,000 కోట్ల రూపా యలతో కృష్ణ, గోదావరి నదులతోపాటు ఇతర జలాశయా లను కలిపి, 1.30 లక్షల కిలోమీటర్లు పైవులైన్ల మార్గం రాష్ట్రంలోని 24,000 గ్రామాలు మరియు 65 పట్టణాల్లోని ప్రతి ఇంటికీ తాగునీరు అందించబోతున్నారు.

దేశంలోనే ఇంటింటికీ నల్లా సౌకర్యం పొందిన తొలి నియోజక వర్గంగా గజ్వేల్ చరిత్ర సృష్టించింది. ఇంటింటికీ నీరందించక పోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని తెరాస ప్రభు త్వం, ఉద్యమస్ఫూర్తితో కేవలం 9 నెలల అత్యల్ప వ్యవధిలోనే మిషన్ భగీరథ తొలిదశ పనులు పూర్తి చేసి తెలంగాణ సత్తా చాటి చెప్పింది. దీనికి ప్రధాని నరేంద్ర మోడీ మిషన్ భగీరథ పైలాను ఆవిష్కరించారు.

మిషన్ భగీరథ కింద గజ్వేల్ నియోజకవర్గాన్ని ఎంపిక చేశారు. నియోజకవర్గంలో 6 మండలాల పరిధిలోని 243 హెబిటేషన్లు, 5 ఎస్సీ ఆవాసాలు, 10 ఎస్టీ ఆవాసాలు, గజ్వేల్- ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీలోని సుమారు 78 వేల కుటుంబాలకు నల్లా ద్వారా తాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు ముఖ్యోద్దేశం. మొత్తం 969 కి.మీ విస్తీర్ణంలో 6 మండలాలను, 1 మున్సిపాలిటీని కవర్ చేస్తారు. నియోజకవర్గం లో 78 గ్రామీణ ప్రాంతాలు, 67 పట్టణ ప్రాంతాల్లో 3.35 లక్షల మందికి స్వచ్ఛమైన తాగునీరు లభించనుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు 100 ఎల్పీసీడీ, పట్టణ ప్రాంత ప్రజలకు 150 ఎల్పీసీడీ నీటిని సరఫరా చేస్తారు. ఈ పథకం అమలు చేయడం కోసం 417 విలేజ్ ట్యాంకులు, 3 బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను, ఒక గ్రౌండ్ లెవల్ బ్యాలెన్సింగ్ రిజర్వా యర్ను, 417 ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మించారు. మొత్తం 1402 కి.మీ పైప్లైన్ నెట్వర్క్ గల ఈ పథకానికి 479 కి.మీ ట్రాన్స్మిషన్ పైప్లైన్, 923 డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ పైప్లైన్ ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టు నిర్వహణకు 1.8 మెగావాట్ల విద్యుత్ వినియో గించేందుకు సబ్స్టేషన్లను సిద్ధపరిచారు. నీటిని హైదరాబాద్ మెట్రోవాటర్ వర్క్ పైప్ లైన్ నుంచి వెళ్లే గోదావరి జలాల నుంచి తీసుకుంటున్నారు. మొత్తం రూ. 1029.06 కోట్లు ఖర్చుకాగల ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ సర్వే సంస్థ వ్యాప్కోస్ రూపకల్పన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులతో ఈ పథకాన్ని ప్రారంభించి సర్వే, డిజైన్,డీపీఆర్ రూపకల్పన చేసుకుంది.

బ్యాంకుల సాయం

తెలంగాణ దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు బ్యాంకులు కూడా తమ సహకారాన్ని అందిస్తున్నాయి. ఆంధ్రాబ్యాం కు నేతృత్వంలో ఏర్పడిన కన్సారియంలోని 7 బ్యాంకులు అంది స్తున్న ఆర్థిక సహకారం దాదావు 6, 750 కోట్ల పైమాటే. ఇందులో ఆంధ్రా బ్యాంకు 13 వేల కోట్లు, దేనా బ్యాంకు 500 కోట్లు, పంజాబ్ సింద్ బ్యాంక్ 700 కోట్లు, సిం డికేట్ బ్యాంక్ 1,000 కోట్లు, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర బ్యాంక్1,000 కోట్లు, ఓబిసి బ్యాంక్ 1,000 కోట్లు, ఇండియన్ బ్యాంక్ 750 కోట్లు, అలహా బాద్ బ్యాంక్ 500 కోట్లు, ఈ పథకం పూర్తయితే కుళాయిల వద్ద కొట్లాటలు ఇక ఉండవు. ఇక ఏ ఆడ బిడ్డ నీటి కోసం బిందె పట్టు కుని క్యూలో నిలుచునే పరిస్థితి ఎదురవదు. తాగడానికి, వంట చేసుకోవడానికి, కనీస అవసరాలకు నీరెట్లా అనే దిగులుకు ఇక చరమ గీతమే. వేసవి వచ్చినా, కరువు నెలకొన్నా గుక్కెడు నీటి కోసం పడే కష్టాలు ఇక దరిదా వుల్లోనే కనిపించవు. తాగేందుకు మంచినీటి (మినరల్ వాటర్ బాటిల్స్)ని కొనుగోలు చేసే పరిస్థితులు కానరావు. కావల్సినంత సురక్షితనీరు నల్లాల ద్వారా ఇటింటింకి వస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో మరికొద్ది నెలల్లో పూర్తి స్థాయిలో ఆవిష్క తం కానున్న ఈ విప్లవానికి మూలం మిషన్ భగీరథ పథకం అని చెప్పక తప్పదు.

హైదరాబాద్లో..

రూ. 1900 కోట్ల వ్యయంతో హడ్కో ప్రాజెక్ట్ కింద కొత్తగా 56 రిజర్వాయర్లను నగరానికి చుట్టు పక్కల ఉన్న అన్ని మున్సిపల్ సర్కిళ్లలో ఏర్పాటు చేయడం జరుగుతున్నది. వీటిలో 20, ఏప్రిల్, 2017 న కూకట్పల్లి, హుడా మియాపూర్, నల్లగండ్ల, గోపన్నపల్లిలో రిజర్వాయర్లను రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి కే. తారకరామారావు ప్రారంభించారు. మరికొన్ని రిజర్వాయర్లను ఆగస్ట్ 2017 నాటికి ప్రారంభించే అవకాశాలున్నాయి. మరోవైపు 338 కోట్ల వ్యయంతో ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాకారంతో మల్కాజ్గిరి ప్రాంతం లో 9 రిజర్వాయర్లకు అంకురార్పణ జరిగింది. అన్ని రిజర్వాయర్లు అయిపోయిన రోజు నగర ప్రజలకు మంచినీటికోసం యుద్ధాలు చేయాల్సిన అవసరం ఉండదు.

ప్రస్తుతం ఉన్న 9.65 లక్షల కనెక్షన్లకు అదనంగా కొత్తగా నిర్మించిన రిజర్వాయర్లతో ఒక లక్ష కొత్త కనెక్షన్లు ఇవ్వాలని జలమం డలి ప్రతిపాదించింది. ఇందుకోసం బి.పి.ఎల్. కుటుంబాలకు కేవలం ఒక్క రూపాయికే కొత్త కనెక్షన్లు



ఇవ్వడంతో పాటుగా ఇతరులకు నిబంధన ప్రకారం డబ్బులు చెల్లించే విధంగా ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని స్వయం సహాయక బ ంద సభ్యుల ద్వారా జలమండలి విస్త త ప్రచారాన్ని కూడా నిర్వహించడం జరుగుతున్నది.కోటి మంది గొంతుల దాహాన్ని తీర్చేవిధంగా అపర భగీరథుడు ముఖ్యమంత్రి కే.సీ.ఆర్., మంత్రి కే.టి.ఆర్. ఆదేశాలతో జలమండలి పలు సంస్కరణలను చేపట్టింది.

అవార్డులు..

తెలంగాణ ప్రజలకు నేరుగా నల్లానీరును అందజేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ మిషన్ భగీరథ పథకం దేశానికే ఆదర్శంగా నిలిచి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఈ భగీరథ పథకానికి హడ్కో సంస్థ కూడా అవార్డును అందజేసింది. అంతేగాక, బంగారు తెలంగాణ ఆవిష్కరణలో ఈ భగీరథ పథకం సరికొత్త అధ్యాయానికి తెరతీస్తోంది.

మనిషికి ప్రాణ ప్రదమైన తాగునీటిని అందించాలనే తపనతాపత్రయంలక్ష్యసాధనలో అంకిత భావం పక్కా ప్రణాళికఇవన్నీ కలగలిపిన కేసీఆర్ నూతన రాష్ట్రంలో అద్భుత ఫలితాల్ని సాధించేందుకు పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తుండడం హర్షనీయం. ముఖ్యంగా దప్పికతో అలమటించిపోయిన తెలంగాణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం అపరభగీరథ ప్రయత్నమే



స్టార్ ప్రొడ్యూసర్స్‌గా స్టార్స్!





ఇంతకుముందు కూడా మన హీరోలు సినిమాలు ప్రొడ్యూస్ చేసేవారు. అయితే తమ అభిరుచులకు అనుగుణంగా సినిమాలు తీసేందుకు మాత్రమే వారు నిర్మాణ బాధ్యతలు తమ భుజాన వేసుకునేవారు. ఆ సినిమాల్లో వారే హీరోలుగా నటించేవారు. అడపాదడపా ఆ చిత్రాల్లో వేరే హీరోలూ నటించేవారు. ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ, కృష్ణంరాజు వంటి హీరోలు సొంత నిర్మాణ సంస్థలు ఏర్పాటు చేసుకొని పలు విజయవంతమైన చిత్రాలు నిర్మించడం మనకు తెలుసు.

ఇప్పుడు ట్రెండ్ మారుతోంది. మన హీరోలు తాము హీరోలుగా కాకుండా వేరే హీరోలతో సినిమాలు తీయడం మొదలైంది. ఈ ప్రక్రియకు నాగార్జున ఎప్పుడో శ్రీకారం చుట్టారు. వై.వి.ఎస్ చౌదరిని దర్శకుడిగా పరిచయం చేస్తూ 'సీతారాముల కళ్యాణం చూతము రారండి' సినిమా నిర్మించిన నాగ్.. అప్పటినుంచి అప్పుడప్పుడు వేరే హీరోలతో సినిమాలు తీస్తూనే ఉన్నారు. తన మేనల్లుడు, కుమారులతో తీసే సినిమాలు వేరే హీరోలతో 'ఉయ్యాలా జంపాల, నిర్మలా కాన్వెంట్ (శ్రీకాంత్ కుమారుడు) సినిమాలు తీశారు. ఇప్పుడు మళ్ళీ రాజ్ తరుణ్ తో 'రంగుల రాట్నం' తీస్తున్నారు.

సర్దార్ గబ్బర్ సింగ్ చిత్రాన్ని నిర్మించిన పవన్ కళ్యాణ్ తన మిత్రుడు త్రివిక్రమ్‌తో కలిసి నితిన్‌తో ఒక చిత్రాన్ని నిర్మిస్తుండం తెలిసిందే.


అధికారికంగా ప్రభాస్ పేరు లేకపోయినా యు.వి.క్రియేషన్స్‌తో ప్రభాస్‌కి గల సంబంధబాంధవ్యాలు తెలిసినవే. ప్రభాస్‌తో 'మిర్చి' నిర్మించి తాజాగా 'సాహో' తీస్తున్న ఈ సంస్థ 'రన్ రాజా రన్, జిల్, మహానుభావుడు' చిత్రాలు ప్రొడ్యూస్ చేసింది. 'భాగమతి, గ్యాంగ్' చిత్రాలు కూడా ఈ సంస్థ నుంచి వస్తున్నవే కావడం గమనార్హం.

తనే నిర్మాతగా మారి 'అతనొక్కడే' చిత్రంతో తన కెరీర్‌కి తిరుగులేని పునాది వేసుకున్న నందమూరి కళ్యాణ్ రామ్.. ఆ తర్వాత కూడా తానే హీరోగా పలు చిత్రాలు నిర్మించారు. అయితే తను హీరోగా కాకుండా తన సోదరుడు ఎన్టీఆర్‌తో 'జై లవకుశ' తీసిన కళ్యాణ్ రామ్ భవిష్యత్తులో తన బ్యానర్‌లో వేరే హీరోలతో సినిమాలు తీయాలనే ఆలోచనలో ఉన్నారు.

స్వతహాగా నిర్మాత కుమారుడైన రానా దగ్గుబాటి హీరో కాకముందే నిర్మాత అవతారం ఎత్తి 'బొమ్మలాట' అనే చిత్రాన్ని తీశారు. రానా ఇప్పుడు యంగ్ హీరో అఖిల్‌తో ఓ చిత్రం తీసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

వరుస విజయాలతో దూసుకుపోతున్న నాని కూడా నిర్మాతగా మారుతున్నాడు. 'అ' చిత్రానికి నిర్మాత వ్యవహరిస్తున్న నాని ఇందులో చేపగా నటిస్తున్నాడు.


మరి ఈ హీరోలను స్ఫూర్తిగా తీసుకొని ఇంకెందరు స్టార్స్ ప్రొడ్యూసర్స్‌గా మారతారో వేచి చూడాల్సిందే!








కోటేశ్వర్రావ్ కుమ్మేస్తున్నాడు!



పవన్ కళ్యాణ్ ఏ చిన్న దర్శకుడితో నటించినా సరే ఆ సినిమాకి కూడా విపరీతమైన క్రేజ్ ఉంటుంది. అప్పటికి అంతగా పేరు లేని హరీష్ శంకర్ దర్శకత్వంలో పవన్ నటించిన 'గబ్బర్ సింగ్, డాలీ దర్శకత్వంలో పవన్ చేసిన 'గోపాల.. గోపాల', బాబీ డైరెక్షన్ లో కళ్యాణ్ యాక్ట్ చేసిన 'సర్దార్ గబ్బర్ సింగ్' చిత్రాలు అందుకు ఉదాహరణలు.

ఇక ఒక దర్శకుడిగా త్రివిక్రమ్ కి ఉన్నక్రేజ్ కూడా ఏ టాప్ హీరోకి తీసిపోనిదని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అలాంటి వీరిద్దరి కలయికలో వచ్చే సినిమాకి ఎంత క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లదు. పైగా పవన్-త్రివిక్రమ్ కలయికలో ఇంతకుముందు వచ్చిన 'జల్సా, అత్తారింటికి దారేది' చిత్రాలు అసాధారణ విజయాలు సొంతం చేసుకోవడంతో 'అజ్ఞాతవాసి'కి కనీవినీ ఎరుగని క్రేజ్ ఏర్పడింది. అగ్నికి ఆజ్యం పోసినట్లుగా ఈ చిత్రంలో కూడా పవన్ 'కొడుకా కోటేశ్వరావు' అంటూ గొంతెత్తడంతో పవన్ ఫ్యాన్స్ వెర్రెత్తిపోతున్నారు.

స్ట్రీట్ లైట్స్ సాక్షిగా స్ట్రీట్ ఫైట్స్



చాలా కాలం తరువాత మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి చిత్రం తెలుగులో విడుదలకి సిద్ధమవుతోంది. స్ట్రీట్ లైట్స్ పేరుతో తెలుగులో విడుదలవుతున్న ఈ చిత్రాన్ని ప్లే హౌస్ మోషన్ పిక్చర్ ప్రై.లి నిర్మాతగా, శ్యామ్ దత్ సైనుద్దీన్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని రూపొందించారు. విభిన్నమైన కథల్ని ఎంచుకునే మమ్ముట్టి ఈసారి కూడా ఆడియెన్స్‌ని థ్రిల్‌కు గురి చేసే కథాంశంతో స్ట్రీట్ లైట్స్ చిత్రంతో రానున్నారు. ఈ చిత్రం టీజర్‌ను రిలీజ్ చేశారు. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే విభిన్నమైన కథ ఇది. తమిళ, మలయాళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రాన్ని స్ట్రీట్ లైట్స్ పేరుతోనే రిలీజ్ చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు.

ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ... మమ్ముట్టి నటించిన చాలా చిత్రాలు తెలుగులో పెద్ద విజయాలు సాధించాయి. ఆయనకున్న క్రేజ్ దృష్ట్యా స్ట్రీట్ లైట్స్ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. స్ట్రీట్ లైట్స్ తెలుగు టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. దర్శకుడు శ్యామ్ దత్ చెప్పిన కథ, కథనం ఆడియెన్స్‌ను మెస్మరైజ్ చేస్తుంది. క్రైం థ్రిల్లర్‌గా సాగా ఈ కథ అందరినీ మెప్పిస్తుంది. మమ్ముట్టి గారి కెరీర్లో మరో మైలురాయిగా నిలిచే చిత్రంగా నిలుస్తుందనే నమ్మకం ఉంది అని అన్నారు.

నాలుగోసారి



తన కెరీర్‌ని రవితేజతో స్టార్ట్ చేసిన శ్రీనువైట్ల.. ఆ తర్వాత రవితేజతో 'వెంకీ, దుబాయ్ శీను' చిత్రాలు తీశాడు. ఈ మూడు సినిమాలు కమర్షియల్‌గా మంచి విజయాలు సొంతం చేసుకున్నాయి. ముఖ్యంగా హీరోలతో కామెడీ చేయించడమనే ట్రెండ్‌కి తెర తీసిన సినిమాగా ప్రత్యేకతను సొంతం చేసుకుంది. ఇప్పుడు వీరిద్దరూ మరొకసారి జత కడుతున్నారని సమాచారం. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థలో రూపొందనున్న ఈ చిత్రానికి ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. పూర్తి వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి!

ఈకాలం దొంగలకు ఇంటి తాళాలు అవసరం లేదు

సమాచారం చాలంటున్న అభిమన్యుడు

మాస్ హీరో విశాల్... విశాల్ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకంపై పి.ఎస్.మిత్రన్ దర్శకత్వంలో హీరోగా నటిస్తూ నిర్మిస్తున్న చిత్రం 'అభిమన్యుడు'. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్ ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో అలరిస్తారు. మాస్ హీరో విశాల్ సరసన సమంత నటిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేశారు. 'ఈ కాలపు దొంగకి నీ ఇంటి తాళాలు అక్కర్లేదు. నీ గురించిన ఓ చిన్న ఇన్‌ఫర్మేషన్ చాలు..' అంటూ ప్రారంభమయ్యే టీజర్‌లో సినిమా ఏ ఫార్మాట్‌లో ఉండబోతోంది, టెక్నికల్‌గా ఎలాంటి స్టాండర్డ్స్‌లో ఈ చిత్రాన్ని రూపొందించారు అనే విషయాలు స్పష్టంగా అర్థమవుతాయి. యువన్ శంకర్‌రాజా అద్భుతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వల్ల సినిమా ఏ రేంజ్‌లో ఉంటుందనేది టీజర్‌లోనే అర్థమవుతుంది. విశాల్ న్యూ లుక్, యాక్షన్ సీక్వెన్స్‌లు, యాక్షన్ కింగ్ అర్జున్ డిఫరెంట్ లుక్, సమంత గ్లామర్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. విశాల్ కెరీర్‌లో మరో సూపర్‌హిట్ సినిమాగా 'అభిమన్యుడు' నిలుస్తుందనడంలో



ఎలాంటి సందేహం లేదు. ఈ చిత్రాన్ని జనవరిలోనే విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు విశాల్.

ఈ చిత్రానికి సంగీతం: యువన్ శంకర్‌రాజా, సినిమాటోగ్రఫీ: జార్జి సి. విలియమ్స్, ఎడిటింగ్: రూబెన్, ఫైట్స్: దిలీప్ సుబ్బరాయన్, ఆర్ట్: ఉమేష్ జె.కుమార్, మాటలు: రాజేష్ ఎ.మూర్తి, నిర్మాత: విశాల్, దర్శకత్వం: పి.ఎస్.మిత్రన్.

అమ్మడు అమృతం తాగేసింది

ఇష్టం సినిమాతో ఎప్పుడో పదిపదిహేనేళ్ళ క్రితం 'ఇష్టం' చిత్రంతో తెలుగు తెరంగేట్రమ్ చేసిన శ్రీయ శరన్ ఇప్పటికీ టాప్ హీరోయిన్‌గా కొనసాగుతూ అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. 'ఇష్టం' సినిమాతో శ్రీయను తెలుగులో ఇంట్రడ్యూస్ చేసిన విక్రమ్ కుమార్ 'మనం' సినిమాతో ఆమెకు మళ్ళీ నటిగా పునర్జన్మ ఇవ్వడం విశేషం.

తెలుగు, తమిళ, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ సెంచరీకి చేరువలో ఉన్న శ్రీయ తెలుగులో అందరు టాప్ హీరోలతో సినిమాలు చేయడం గమనార్హం. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్, పవన్ కళ్యాణ్, మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్, రవితేజ వంటి అగ్ర కథానాయకులతో నటించిన శ్రీయ తమిళంలోనూ రజనీకాంత్ మొదలుకొని అందరు పెద్ద హీరోలతోనూ నటించింది. ఇప్పుడు తాజాగా మంచు విష్ణు, నారా రోహిత్ వంటి జూనియర్స్ తోనూ నటిస్తూ అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షిస్తున్న శ్రీయ హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాల్లోనూ చేసిన విషయం తెలిసిందే!




అమీ తుమీ తేల్చుకోనున్న జాక్సన్

త్వరలో రిలీజ్ కాబోతున్న రజనీకాంత్, శంకర్‌ల '2.0' అనే సినిమాలో అమీ జాక్సన్ ఆరబోసిన అందాలు చూడటానికి కుర్రకారుకి రెండు కళ్లూ చాలవంటండి బాబూ. ఈ సినిమా షూటింగ్ సమయంలో అమీ అందాల ఆరబోత చూసి యూనిట్ సభ్యులు కళ్లు తేలేసి కకావికలు అయిపోయారని సమాచారం. పావలా అంత అందం చూపించమ్మా అని అడిగితే రూపాయి పావలా అంత అందం చూపించేసిందట. కెరీర్‌లో సక్సెస్‌తో అమీ తుమీ తేల్చుకోవడానికే అమీ జాక్సన్ సిద్ధమైనట్టు అమ్మడు వరస చూస్తే అర్థమవుతోంది.



సూర్య
హైదరాబాద్
సోమవారం 8
జనవరి 2018
11




సరిహద్దు వెంబడి 14 వేల బంకర్లు

శ్రీనగర్ : పాక్‌తో ఉన్న నియంత్రణ రేఖ(ఎల్‌వోసీ), అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ) వెంట బంకర్లను నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఎల్‌వోసీ, ఐబీ వెంట పాక్ రేంజర్లు తరచూ కాల్పులు జరుపుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. షెల్స్ తగలడం వల్ల ఎంతో మంది సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు ఉన్నాయి. వాటి నుంచి ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం బంకర్లను నిర్మించేందుకు చర్యలు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే ఎల్‌వోసీ, ఐబీ వెంట 14వేలకు పైగా బంకర్లు నిర్మించేందుకు అంగీకారం తెలిపినట్లు జమ్ము కాశ్మీర్ అధికారులు తెలిపారు. పూంఛ్, రాజౌరిలోని ఎల్‌వోసీ వెంబడి 7,298 బంకర్లను నిర్మించనుండగా జమ్ము, కథువాలోని ఐబీ వెంట 7,162 భూగర్భ బంకర్లను నిర్మించనున్నట్లు తెలిపారు. సరిహద్దు వెంట నివసించే వారి రక్షణ నిమిత్తం కేంద్రం ఈ బంకర్ల నిర్మాణానికి అంగీకారం తెలిపింది. రూ. 415.73 కోట్ల వ్యయంతో మొత్తం 14,460 బంకర్లను నిర్మించనున్నారు. 160 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఎనిమిది మంది నివసించే విధంగా వ్యక్తిగత బంకర్లు, 800 చదరపు అడుగుల విస్తీర్ణంలో 40 మంది ప్రజలు నివసించే విధంగా కమ్యూనిటీ బంకర్లను నిర్మించనున్నారు. గత ఏడాది పాకిస్తాన్ జరిపిన కాల్పుల కారణంగా మొత్తం 35 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో 19 మంది ఆర్మీ, 12 మంది పౌరులు, నలుగురు బిఎస్ఎఫ్ జవాన్లు ఉన్నారు. సరిహద్దు వెంబడి నివసిస్తున్న ప్రజల రక్షణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సీనియర్ బిజెపి నేత, ఎంపి జుగల్ కిషోర్ శర్మ స్వాగతించారు.

పెరోల్ కోరనున్న లాలూ

- రోజుకు రూ. 93 కూలీ
- జైలులో గార్డెనర్‌గా పని చేయనున్న లాలూ
- పశు దాణా కుంభకోణంలో దోషిగా నిరూపితుడై జైల్లో ఆర్జేడీ అధినేత
- థ్యాంక్యూ వెరీ మచ్ నితీశ్ కుమార్: తేజస్వీ యాదవ్
- రాజకీయ కారణాలతోనే జైలుకు పంపారు
- బీజేపీతో కలసి ఉంటే రాజా హరిశ్చంద్ర బిరుదు ఇచ్చేవారు
- బీహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్



రాంచీ : పశుగ్రాస కుంభకోణంలో మూడున్నరేళ్ల జైలు శిక్ష ఎదుర్కొంటున్న ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ పెరోల్ కోరనున్నారు. ఆదివారం మరణించిన తన సోదరి గంగోత్రి దేవి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఆయన పెరోల్‌పై విడుదలయ్యే అవకాశం ఉంది. రాంచీలోని జైలు అధికారుల ద్వారా గంగోత్రి దేవి మరణించారన్న సమాచారం లాలూకు చేరవేశామని ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ తెలిపారు. మరో వైపు ఆదివారం కావడంతో అవసరమైన లాంఛనాలు పూర్తి చేసి సకాలంలో ఆయన పెరోల్ పొందడం కష్టమని తేజస్వి ఆందోళన వ్యక్తం చేశారు. తమ మేనత్త భౌతిక కాయాన్ని ఆమె స్వగ్రామానికి తరలించి అక్కడ అంత్యక్రియల ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. లాలూ కన్నా నాలుగేళ్లు పెద్దయిన గంగోత్రి తమ్ముడి విడుదల కోసం శనివారం రోజంతా ప్రార్థనలు చేశారని లాలూ భార్య, బీహార్ మాజీ సీఎం రబ్రీదేవి తెలిపారు. పశుగ్రాస కుంభకోణం కేసులో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం లాలూకు మూడున్నరేళ్ల జైలు శిక్ష, రూ 10 లక్షల జరిమానా విధించిన విషయం తెలిసిందే.

జైలులో తోటమాలిగా లాలూ

పశుదాణా కుంభకోణంలో దోషిగా నిరూపితుడైన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు జైలులో పని అప్పగించారు అధికారులు. లాలూకు బిర్సా ముండా జైలులో గార్డెనర్‌గా పని చేసే అవకాశాన్ని ఇచ్చారని, అందుకు రోజుకు రూ. 93 కూలీగా లభించనుందని తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా, జైలుకు వెళ్లిన లాలూ పేరిట ఓ బహిరంగ లేఖ విడుదలైంది. దళితులు, వెనుకబడిన వర్గాల ప్రజల కోసం తాను పోరాడతానని, తనను దోషిగా తేల్చి, జైలుకు పరిమితం చేయాలని చూసినా తన పోరాటంలో వెనుకడుగు వేయబోనని తెలిపారు. బీజేపీ తనకు వ్యతిరేకంగా క్షుద్ర పూజలు చేయిస్తోందని ఆరోపించారు. తమ మాట వినకుంటే ఎవరినైనా వేధించడం బీజేపీ నైజమని లాలూ నిప్పులు చెరిగారు.

తన తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్‌ను రాజకీయ కారణాలతోనే జైలుకు పంపించారని ఆరోపిస్తూ, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఇందుకు కారణమని ఆరోపించారు తేజస్వీ యాదవ్. దాణా కుంభకోణంలో లాలూ దోషిగా నిరూపితుడైన తరువాత, శనివారం ఆయనకు సీబీఐ కోర్టు మూడున్నరేళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తన ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించిన మాజీ ఉప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ 'థ్యాంక్యూ వెరీ మచ్ నితీశ్ కుమార్' అని వ్యాఖ్యానించారు. గత సంవత్సరం మహా కూటమి నుంచి వైదొలగి, బీజేపీకి చేరువై తన పదవిని నితీశ్ కుమార్ కాపాడుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచి జేడీ-యూ, ఆర్జేడీ నేతల మధ్య మాటల యుద్ధం సాగుతూనే ఉంది. 'బీజేపీతో చేతులు కలిపేందుకు నా తండ్రి సిద్ధమై ఉంటే, ఆయనకు రాజా హరిశ్చంద్ర అన్న బిరుదును ఆ పార్టీ ఇచ్చి ఉండేది' అని కూడా తేజస్వీ యాదవ్ వ్యాఖ్యానించారు.

సంక్రాంతి వరకు బస్సులు బంద్?



చెన్నై : కోర్టు ఆదేశించినా పట్టు వీడ లేదు. మంత్రి నోటీసులు జారీ చేసినా ఖాతరు చేయలేదు. పైగా జాక్టో, జియోల సంఘీభావంతో రవాణా శాఖ ఉద్యోగ సంఘాల ఉద్యమం మరింత బలపడే దిశగా సాగుతోంది. ఆదివారానికి సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. రవాణా సౌకర్యాలు లేకపోవడంతో జనం తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొన్ని చోట్ల తాత్కాలిక డ్రైవర్లను పెట్టి బస్సులు నడిపించేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇప్పటి వరకు సమ్మె వల్ల ప్రభుత్వానికి రూ. 40 కోట్ల రాబడి ఆగిపోయింది. డిమాండ్ల పరిష్కారం కాకుంటే సంక్రాంతి (పొంగల్) వరకూ ఆందోళన కొనసాగించాలని సిబ్బంది భావిస్తున్నారు. పొంగల్ సందర్భంగా నడుపాలనుకున్న 12 వేల ప్రత్యేక బస్సుల్లో సీట్ల రిజర్వేషన్ కూడా పూర్తయిన నేపథ్యంలో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

మాజీ రాష్ట్రపతులు, ప్రధానులకు అధికారిక నివాసాల సౌకర్యంపై పిల్



న్యూఢిల్లీ : దేశంలో అత్యంత ప్రముఖులైన వారు త్వరలో తాము నివసిస్తున్న అధికారిక భవనాలను ఖాళీ చేయాల్సిన పరిస్థితులు వచ్చేట్టున్నాయి. మాజీ రాష్ట్రపతులు ప్రతిభా పాటిల్, ప్రణబ్ ముఖర్జీ, మాజీ ప్రధానులు హెచ్‌డి దేవెగౌడ, అటల్ బిహారీ వాజ్ పేయి, మన్మోహన్ సింగ్ తదితరులు ప్రస్తుతం అధికారిక నివాసాలను అనుభవిస్తున్నవారే. దేశంలో అత్యున్నత పదవులను అలంకరించిన వారిగా వీరికి అధికారిక భవనాలను కేటాయించారు. అయితే, సుప్రీం కోర్టు ముందు ఈ విషయమై ఓ ప్రజాహిత వ్యాజ్యం (పిల్) విచారణకు వచ్చింది. మాజీ ముఖ్యమంత్రులకు అధికారిక నివాసాల కేటాయింపును ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చట్టం చేయడాన్ని సవాలు చేస్తూ లోక్ ప్రహరి అనే స్వచ్ఛంద సంస్థ ఈ పిల్ దాఖలు చేసింది. దీంతో ఈ విషయంలో కోర్టు సహాయకుడిగా మాజీ సొలిసిటర్ జనరల్ గోపాల్ సుబ్రహ్మణ్యంను సుప్రీం కోర్టు నియమించింది. ఈ పిటిషన్‌లో లేవనెత్తిన అంశం ప్రజా ప్రయోజనాల కోణంలో పలు ప్రశ్నలకు అవకాశం కల్పిస్తోంది. పలు రాష్ట్రాల్లో ఈ తరహా చట్టాలు, కేంద్ర చట్టం ఉంటే వాటపైనా దీని ప్రభావం ఉండవచ్చు. దీనితో ఈ అంశంలో దాగున్న అంశాలను లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది అని సుప్రీం కోర్టు ధర్మాసనం సూచించింది.


సచిన్ కూతురిని కిడ్నాప్ చేస్తానన్న వ్యక్తి అరెస్టు

- సారా టెండూల్కర్‌ను కిడ్నాప్ చేస్తానంటూ బెదరింపు
- సచిన్ నివాసానికి ఫోన్ కాల్
- నిందితుడిని అరెస్టు చేసిన ముంబయి పోలీసులు



ముంబయి : క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె సారా టెండూల్కర్‌ను కిడ్నాప్ చేస్తానంటూ బెదరింపులకు పాల్పడ్డ ఓ యువకుడిని ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు .. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మిద్నాపూర్‌కు చెందిన ముప్పై రెండు సంవత్సరాలు దేవ్ కుమార్ మిత్తి తన చదువును మధ్యలోనే ఆపేశాడు. పనీపాటా లేకుండా ఉంటున్న అతను గత నెల చివరి వారంలో సచిన్ ఇంటికి ఫోన్ చేసి సారాను కిడ్నాప్ చేస్తానని, ఆమెను పెళ్లి చేసుకుంటానని బెదరించినట్టు సమాచారం. ఈ విషయమై సచిన్ సహాయకులు ఒకరు ముంబయి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. నిందితుడి ఫోన్ నంబర్ ఆధారంగా అతను నివసించే ప్రాంతాన్ని పోలీసులు తెలుసుకుని శనివారం ఉదయం అరెస్టు చేశారు. కాగా, సారా టెండూల్కర్‌ను చాలా సార్లు టెలివిజన్‌లో చూశానని, ఆమెను పెళ్లి చేసుకోవాలని అనుకున్నానని పోలీసులకు చెప్పి ఆశ్చర్యపరిచాడు. ఇది ఇలా ఉండగా, సచిన్ కుమార్తె సారా తన చదువు నిమిత్తం విదేశాల్లో ఉన్నారు.

పిల్లల జోలికి వెళితే మరణ శిక్షే!



డెహ్రాడూన్ : చిన్నారులపై దాష్టీకాలకు పాల్పడే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని, ఈ మేరకు గట్టి చట్టాలు చేయాలని గతంలో సుప్రీం కోర్టు కేంద్రానికి పలు మార్లు సూచించింది. కానీ, శిక్షా స్మృతిలోని లోపాలు, మానవ హక్కుల సంఘం అభ్యంతరాలతో అది కార్యరూపం దాల్చలేకపోతోంది. ఈ నేపథ్యంలో ఉత్తరాఖండ్ హైకోర్టు బెంచ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయంగా మారాయి. చిన్నారులపై మృగవాంఛ తీర్చుకునే వారికి మరణ శిక్ష తప్ప మరొక ప్రస్తావన ఉండకూడదని అభిప్రాయపడింది. 'పిల్లలపై ఇలాంటి అఘాయిత్యాలు ఈ మధ్య కాలంలో గణనీయంగా పెరిగిపోతున్నాయ్. ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన సమయం వచ్చింది. మైనర్లపై అఘాయిత్యాలకు పాల్పడితే వారికి మరణ శిక్షే సరి. అందు కోసం అవసరమైన చట్టాలు చేయండి' అని జస్టిస్ రాజీవ్ శర్మ, అలోక్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తరాఖండ్ ప్రభుత్వానికి సూచించింది. 2016లో ఎనిమిదేళ్ల చిన్నారిని ఓ వ్యక్తి అత్యాచారం చేసి కిరాతకంగా హతమార్చాడు. ఆ కేసులో దిగువ న్యాయస్థానం అతనికి మరణ శిక్ష విధించింది. దీనిని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. శుక్రవారం దీనిపై హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టగా పై వ్యాఖ్యలు చేసింది. కాగా, జాతీయ నేర పరిశోధన రికార్డులను ప్రస్తావించిన బెంచ్ భారత్‌లో ఇలాంటి నేరాలు నానాటికి పెరిగిపోతున్నాయని చెప్పింది. 2014లో 489, 2015లో 635, 2016లో 676 కేసులు నమోదు అయ్యాయని పేర్కొంటూ ఈ అంశం తీవ్రతను తెలియజేసింది.

హర్యానా దేశానికే ఆదర్శం



చండీగఢ్ : హర్యానా సర్కార్ దేశంలో తొలిసారిగా అధిక రిస్క్‌తో కూడిన గర్భిణుల కోసం ప్రత్యేకంగా ఓ వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. గర్భిణి స్త్రీల్లో అధిక రిస్క్ ఉందా? లేదా? అన్నది తెలుసుకునేందుకు తగిన సమాచారం ఈ వెబ్ పోర్టల్‌లో ఉంటుంది. ఎప్పుడెప్పుడు ఆసుపత్రికి వెళ్లాలి అన్న సమాచారంతో పాటు నిపుణుల ఆధ్వర్యంలో డెలివరీకి గాను సూచనలు కూడా ఈ పోర్టల్ ద్వారా అందుతాయి. సర్కార్ తీసుకున్న ఈ చర్యను నీతి ఆయోగ్, కేంద్ర ఆరోగ్య శాఖ మెచ్చుకున్నట్టు హర్యానా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి అనిల్ విజ్ తెలిపారు. ఈ రాష్ట్రంలో అధిక రిస్క్ ప్రెగ్నెన్సీ విధానం గత ఏడాది నవంబర్ నుంచి అమలులోకి వచ్చింది. దీని ఆధారంగా రిస్క్ ఉన్న గర్భిణులను నూరు శాతం గుర్తించేందుకు వీలవుతుంది. ప్రసూతి మరణాలు, శిశు మరణాల రేటును తగ్గించేందుకు ఉపయోగపడుతుందని మంత్రి అనిల్ విజ్ పేర్కొన్నారు.

హాఫీజ్‌కు పాకిస్తాన్ షాక్



ఇస్లామాబాద్ : అమెరికా దెబ్బకు పాకిస్తాన్ దిగి వచ్చింది. ఉగ్రవాద సంస్థ జమాతే ఉద్ దవా (జేయూడీ) అధినేత, ముంబయి దాడుల సూత్ర దారి హాఫీజ్ సయీద్‌కు వ్యతిరేకంగా సంచలన నిర్ణయం తీసుకుంది. హాఫీజ్ సంస్థలకు బయట ఆర్థిక మూలాలను అడ్డుకుంటూ కీలక ప్రకటన చేసింది. పాకిస్తాన్‌లో ఉగ్రవాదంతో పాటు హాఫీజ్ కార్యకలాపాలను అడ్డుకోకపోవడంతో అగ్ర రాజ్యం అమెరికా పాకిస్తాన్‌కు నిధులను నిలిపివేసింది. దీంతో దిక్కు తోచని పాక్, హాఫీజ్‌కు చెందిన సంస్థల ఆర్థిక మూలాలకు అడ్డుకట్ట వేసింది. హాఫీజ్ సయీద్‌కు చెందిన సంస్థలకు విరాళాలు ఇస్తే జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని పాక్ దేశీయాంగ శాఖ వెల్లడించింది. సయీద్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జమాత్-ఉల్-దవా (జేయూడీ),ఫలాఫ్-ఈ-ఇన్సానియత్ ఫౌండేషన్ (ఎఫ్ఐఎఫ్)సంస్థలతో పాటు మొత్తం 72 సంస్థలపై నిషేధం విధిస్తూ బ్లాక్‌లిస్ట్‌లోకి చేర్చుతున్నట్లు పాక్ ప్రకటించింది. ఈ సంస్థలకు ఎవరైనా ఆర్థికంగా విరాళాలు అందజేస్తే 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు, భారీ జరిమానా ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. అక్రమంగా ఉగ్ర వాద సంస్థలకు విరాళాలు ఇవ్వడం నేరంగా పరిగణిస్తున్నామని ప్రకటిస్తూ పాక్‌లోని అన్ని మీడియా సంస్థలతో పాటు, పత్రికా ప్రకటనను విడుదల చేసింది. అంతే కాకుండా సయీద్‌కు చెందిన జేయూడీ, ఎఫ్ఐఎఫ్ సంస్థల ఆస్తులను జప్తు చేసేందుకు పాక్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తు న్నారు. ఉగ్రవాదుల నియంత్రణకు అమెరికా ప్రతి ఏడాది పాక్‌కు సుమారు దాదాపు రూ. 7,290 కోట్లు (1.15 బిలియన్ డాలర్ల) భద్రత సాయాన్ని అందిస్తోంది. అయితే, ఉగ్ర నియంత్రణకు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంతో పాక్‌కు అందజేస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్లు అమెరికా శుక్రవారం ప్రకటించింది.

కమల్ సెక్యూరిటీని పెంచేసిన తమిళ సర్కార్

చెన్నై : విలక్షణ నటుడు కమలహాసన్ భద్రతా సిబ్బందిని భారీగా పెంచుతూ తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవలి కాలంలో ఎమ్మెల్యే, శశికళ వర్గం నేత దినకరన్‌కు వ్యతిరేకంగా కమల్ పలు వ్యాఖ్యల చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన వర్గం నుంచి కమల్‌కు హాని జరుగుతుందన్న ఆందోళనతోనే భద్రతను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో కమల్‌కు ప్రైవేట్ సెక్యూరిటీ ఉండగా, ఆయన రాజకీయాల్లోకి వస్తున్నట్టు తెలిపిన తరువాత టూ ప్లస్ టూ విధానంలో ప్రభుత్వం సెక్యూరిటీని కల్పించింది. ఇప్పుడు ఫోర్ ప్లస్ ఫోర్ విధానంలో సెక్యూరిటీ ఇవ్వనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఆయన బయటి పర్యటనలకు వెళితే, కార్యక్రమాన్ని బట్టి సెక్యూరిటీని పెంచుతామని తెలిపారు.

కూతురి వైద్యమంటే.. ట్రిపుల్ తలాక్!



లక్నో : ఓ వైపు ట్రిపుల్ తలాక్‌ను క్రిమినల్ నేరంగా పరిగణించేందుకు కేంద్రం ప్రయత్నాలు చేస్తున్న వేళ దేశవ్యాప్తంగా షరా మాములుగా ట్రిపుల్ తలాక్‌ల పర్వం కొనసాగుతూనే ఉంది. అయితే బిల్లు వార్తల్లో నిలుస్తున్న తరుణంలో అలాంటి కేసులు ఇంకా ఎక్కువ నమోదు అవుతుండడమే ఇక్కడ గమనించదగ్గ అంశం. ఉత్తర ప్రదేశ్‌లో శనివారం ఒక్క రోజే రెండు ట్రిపుల్ తలాక్ వ్యవహారాలు వెలుగు చూశాయి. గోండా ప్రాంతంలో ఓ మహిళకు తన భర్త మూడు సార్లు తలాక్ చెప్పి వెళ్లగొట్టాడని మీడియా ముందు వాపోయింది. వికలాంగురాలైన కూతురి చికిత్స కోసం డబ్బులు అడిగితే తన భర్త ఈ చర్యకు పాల్పడ్డాడని ఆమె వాపోయింది. తనకు న్యాయం జరిగేలా చూడాలని ఆమె మత పెద్దలను, పోలీసులను కోరుతోంది. ఈ విషయాన్ని పరిశీలిస్తున్నట్లు స్థానిక పోలీసులు చెబుతున్నారు. ఇక మరో ఘటనలో దుబాయిలో ఉంటున్న ఓ వ్యక్తి భార్యకు ఫోన్‌లో సందేశం ద్వారా ట్రిపుల్ తలాక్ చెప్పి విడాకులు ఇచ్చేశాడు. సుల్తాన్‌పూర్‌కు చెందిన రుబినా బానోకు, హాఫీజ్ ఖాన్‌కు ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. భర్త యూఏఈలో ఉద్యోగం చేస్తుండగా ఆమె అత్తవారింట్లో ఉంటోంది. అయితే, కొంత కాలంగా అదనపు కట్నం కోసం అత్తింటివారు వేధిస్తున్నారు. ఈ క్రమంలోనే రుబినా ఫోన్‌కు హాఫీజ్ ట్రిపుల్ తలాక్ సందేశం పంపడంతో ఆమె షాక్ తింది. కుటుంబ సభ్యుల ఒత్తిడి మేరకు భర్త తనకు విడాకులు ఇచ్చి ఉంటాడని ఆమె భావిస్తోంది. గత రెండు నెలల్లో యూపీలో ట్రిపుల్ తలాక్ కేసులు 30 దాకా నమోదు కావడం గమనార్హం. ముస్లిం మహిళల (వివాహ హక్కుల రక్షణ) బిల్లు ప్రకారం 'ఇన్‌స్టెంట్ ట్రిపుల్ తలాక్'ను క్రిమినల్ నేరంగా పరిగణిస్తారు. అది ఏ రూపకంలో (ఫోన్ సందేశం, సోషల్ మీడియా ద్వారా అయినా) ఉన్నా సరే నేరమే. దీని కింద ఒక ముస్లిం పురుషుడికి అత్యధికంగా మూడేళ్ల జైలు శిక్ష విధించవచ్చు. అంతే కాకుండా భర్త ఆ కాలంలో బాధితురాలికి భరణాన్ని కూడా చెల్లించాలి. లోక్‌సభలో బిల్లుకు క్లియరెన్స్ లభించగా రాజ్యసభలో ఇంకా ఆమోదం పొందాల్సి ఉంది.

ఢిల్లీలో ప్రమాదం



న్యూఢిల్లీ : దేశ రాజధాని శివార్లలో పొగమంచు నలుగురు జాతీయ పవర్ లిఫ్టర్ల ప్రాణాలను బలిగొంది. ఢిల్లీ నుంచి చండీగఢ్ వెళ్లే హైవేపై ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మరణించగా, గత సంవత్సరం మాస్కోలో జరిగిన పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన సక్ శ్యామ్ యాదవ్ తీవ్రంగా గాయపడి చావు బతుకుల్లో ఉన్నాడు. మొత్తం ఆరుగురు అథ్లెట్లు, ఢిల్లీ నుంచి పానిపట్‌కు కాంపాక్ట్ సెడాన్ స్విఫ్ట్ డిజైర్‌లో బయలుదేరగా, అలీపూర్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వెళుతూ అదుపు తప్పిన కారు పలుమార్లు పల్టీలు కొట్టి, ఓ విద్యుత్ స్తంభాన్ని బలంగా తాకడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉందని పోలీసు వర్గాలు వెల్లడించాయి. అక్కడికి చేరుకున్న పోలీసులకు, కొన్ని మద్యం సీసాలు కారులో కనిపించడంతో, పొగమంచుతో పాటు డ్రంకెన్ డ్రైవ్ కూడా వారి ప్రాణాలను తీసిందని వ్యాఖ్యానించారు. ఈ ప్రమాదంలో హరీశ్, టింకూ, సూరజ్ అనే అథ్లెట్లు మరణించగా, నాలుగో వ్యక్తిని గుర్తించాల్సి ఉంది. గాయపడిన సక్ శ్యామ్ యాదవ్‌ను, మరో వ్యక్తిని షాలిమార్ బాగ్‌లో ఉన్న మాక్స్ ఆసుపత్రికి తరలించారు.

విమానంలో దోపిడి



చైనా వ్యక్తి అరెస్ట్

ప్రేగ్ (చెక్ రిపబ్లిక్) : చెక్ రిపబ్లిక్‌లోని చైనా రాయబార కార్యాలయం తమ పౌరులను విమానాల్లో ప్రయాణించే సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించింది. బీజింగ్ నుంచి ప్రేగ్ వెళుతున్న విమానంలో ఒకేసారి చాలా మంది డబ్బులు చోరీ అయ్యాయి. బాధితుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు చైనా వారే ఉన్నారు. హైనాన్ ఎయిర్‌లైన్స్ విమానంలో సీటు ముందు ఉన్న పాకెట్లు, సీటుపై భాగంలో లాకర్లలో ఉన్న తమ బ్యాగుల్లో ప్రయాణికులు డబ్బు దాచుకున్నారు. అయితే, విమానం ల్యాండ్ కావడానికి అరగంట ముందు ఓ ప్రయాణికురాలు తన డబ్బు పోయినట్టు గుర్తించారు. దీనితో వెంటనే మిగతా వారికి చెప్పడంతో, వారిలో మరి కొందరు కూడా తమ డబ్బు కూడా చోరీకి గురైనట్టు తెలుసుకున్నారు. ఈ తంతు జరుగుతుండగానే వివిధ దేశాల కరెన్సీ నోట్లు (దాదాపు రూ. 3 లక్షలు) పెట్టి ఉన్న ఓ పిల్లో కవర్‌ను ప్రయాణికుడి సీటు కింద గుర్తించారు. అయితే, ప్రేగ్‌లో విమానం ల్యాండ్ కాగానే ఈ ఘటనలో చైనాకు చెందిన 40 ఏళ్ల వ్యక్తి ఒకరిని పోలీసులు అరెస్ట్ చేసి తిరిగి చైనా అధికారులకు అప్పగించారు. సదరు వ్యక్తి వెంట మరి ఇద్దరు కూడా ఉన్నట్టు, వారు బీజింగ్ నుంచి వచ్చి, బెలారస్‌లోనే దిగిపోయారని తెలుస్తోంది. ఈ ఘటనపై హైనాన్ ఎయిర్‌లైన్స్ స్పందించడానికి నిరాకరించింది. విమానాల్లో దోపిడీలపై అప్రమత్తంగా ఉండాలని, పెద్ద మొత్తంలో నగదుతో ప్రయాణించవద్దని ప్రేగ్‌లోని చైనా రాయభార కార్యాలయం తమ దేశీయులను హెచ్చరించింది. కాగా, ఇటీవలి కాలంలో చైనాలో ఇద్దరు, ముగ్గరు, వ్యక్తులు కలిసి ముఠాగా ఏర్పడి విమానాల్లో దోపిడీలకు పాల్పడుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కో చోట కూర్చొని విమానంలో అటూ ఇటూ తిరుగుతూ ఏమరపాటుగా ఉన్న వ్యక్తుల దగ్గర నుంచి డబ్బు దొంగిలిస్తున్నారు. కాగా, డిసెంబర్ 27న జరిగిన మరో సంఘటనలో హాంకాంగ్ నుంచి బ్రూనై వెళుతున్న విమానంలో దాదాపు రూ. లక్ష ముప్పై వేలు చోరీ చేసిన ఘటనలో వూ సాంగ్ అనే చైనా వ్యక్తికి కోర్టు 8 నెలల జైలు శిక్ష విధించింది.

పోలీస్ స్టేషన్‌కూ పులిమారు



లక్నో : యోగి ఆదిత్యానాథ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టినప్పటి నుంచీ రాష్ట్రం క్రమంగా కాషాయ రంగు పులుముకుంటున్నది. ఇటీవల హజ్ హౌస్‌ను కాషాయంతో అలంకరించిన పాలకులు తాజాగా రాష్ట్ర రాజధాని లక్నో పోలీస్ స్టేషన్‌కూ కాషాయ రంగు పులిమారు. బుక్‌లెట్లు, స్కూల్ బ్యాగులు, టవల్స్, కుర్చీలకు కాషాయం రంగు పూసిన సర్కార్ తాజాగా ఈ జాబితాలో స్థానిక ఖైసర్ బాగ్ పోలీస్ స్టేషన్‌నూ చేర్చింది. 1939లో నిర్మించిన ఈ పోలీస్ స్టేషన్ ఇప్పటి వరకూ సంప్రదాయ పసుపు, ఎరువు రంగుల్లోనే ఉండేది. అయితే, ఇటీవల భవనంలోని పిల్లర్లు, కొంత భాగానికి కాషాయ రంగు వేశారు. పోలీస్ స్టేషన్ పునరుద్ధరణలో భాగంగా ఈ రంగులు వేశామని, తీవ్ర చలి కారణంగా వర్కర్లు రాకపోవడంతో ఈ పనులు ఇంకా పూర్తి కాలేదని ఇన్‌స్పెక్టర్ డీకే ఉపాధ్యాయ చెప్పారు. గత ఏడాది అక్టోబర్‌లో సీఎం కార్యాలయం ఉన్న లాల్ బహుదూర్ శాస్త్రి భవన్‌కు కాషాయ రంగు వేశారు. యోగి ఆదిత్యానాథ్ సీఎం అయిన తరువాత రాష్ట్ర సచివాలయ ప్రాంగణానికీ కాషాయం కలర్ ఇచ్చారు. తన కార్యాలయంలోని తన సీటులో కాషాయ టవల్‌ను యోగి ఇష్టపడతారు. ఇటీవలే ఆయన 50 కాషాయ రంగులతో కూడిన బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.

జయలలిత వారసులపై స్పష్టత ఇచ్చిన తమిళ సర్కార్

- ఆమెకు ప్రత్యక్ష వారసులు ఎవరూ లేరు
- వేదనిలయం స్మారక మందిరమే
- త్వరలోనే ప్రభుత్వ అధీనంలోకి
- వెల్లడించిన చెన్నై కలెక్టర్ అన్బు సెల్వన్



చెన్నై : తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలితకు ప్రత్యక్షంగా వారసులు ఎవరూ లేరని తమిళనాడు ప్రభుత్వం తొలిసారి అధికారికంగా ప్రకటించింది. ఆమె నివాసమైన వేద నిలయాన్ని పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకోనున్నామని చెన్నై జిల్లా కలెక్టర్ అన్బు సెల్వన్ వెల్లడించారు. ఆమెకు వారసులు ఎవరూ లేరని, ఒకవేళ ఉండి ఉంటే, ఆమె బహిరంగంగా ఎన్నడో ప్రకటించేవారని చెప్పారు. వేద నిలయంలో రహస్యంగా గదులు ఉన్నాయా అన్న మీడియా ప్రశ్నకు మాత్రం ఆయన సమాధానం చెప్పేందుకు నిరాకరించారు. కాగా, ఇప్పటికే అన్బు సెల్వన్ నేతృత్వంలోని 20 మంది అధికారులు వేద నిలయం స్థలం కొలతలు, ఆస్తి విలువ, తదితరాలను గణించారన్న సంగతి తెలిసిందే. అందులోని రెండు గదులను ఐటీ అధికారులు సీజ్ చేయడంతో, అందులో ఏమి ఉందోనన్న సస్పెన్స్ మాత్రం కొనసాగుతోంది. ఇక జయకు తాము వారసులమని ఆమె మేనకోడలు దీప, మేనల్లుడు దీపక్ క్లెయిమ్ చేసుకుంటూ ఉండడం గమనార్హం. మరో పక్క, తాను జయకు పుట్టిన బిడ్డనని బెంగళూరుకు చెందిన అమృత అనే యువతి కూడా ఇటీవల తెరపైకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆమెకు వారసులు ఎవరూ లేరని, ఒకవేళ భవిష్యత్తులో ఆధారాలతో వచ్చి క్లెయిం చేస్తే, అప్పుడు వేద నిలయంకు వెల కట్టడం జరుగుతుందని, అప్పటి పరిస్థితిని బట్టి వారికి డబ్బులు ఇవ్వడమే తప్ప, వేద నిలయాన్ని అప్పగించేది లేదని ఆయన తెలిపారు.

మణిపూర్‌లో భూకంపం

ఇంఫాల్ : మణిపూర్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 5.5గా నమోదు అయింది. ఆదివారం మధ్యాహ్నం ఈ భూకంపం వచ్చింది. భూకంపం రావడంతో ప్రజలు భయాందోళనకు గురై. రోడ్లపైకి పరుగులు తీశారు. యైరిపోక్‌కు 86 కిలో మీటర్ల దూరంలో 22.8 కిలో మీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు సమాచారం.

గిరిజన ప్రాంత అభివృద్ధికే ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు



రాజవొమ్మంగి,సూర్యప్రతినిధి: గిరిజనప్రాంత అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. జెడ్డంగి మదేరు వాగుపై రూ.2.50 కోట్లతో నిర్మించిన వంతెనను ఆయన ప్రారంభించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం రాజవొమ్మంగి మండలం జన్మభూమి-మావూరు సదస్సు జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆనందబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన జన్మభూమి కార్యక్రమం కంటే భిన్నంగా పండుగలా నిర్వహించుకోవడం బాగుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతిఒక్క పేదవాడు ఆనందంగా జీవించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రతి కుటుంబం ఏదో ఒక పథకం ద్వారా లబ్ధిపొందుతుందని చెప్పారు.

గిరిజనులను అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి సీఎం అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఐదు ఐటీడీఏల పరిధిలో రహదారులు లేని పలుగ్రామాలకు 3000 కి.మీల మేర రూ.700 కోట్లతో రహదారులు నిర్మించనున్నామని, రంపచోడవరం డివిజన్‌లో రూ.150 కోట్లతో 562కి.మీల మేర రహదారులు నిర్మిస్తామని చెప్పారు. చాపరాయి సంఘటన పునరావృతం కాకుండా వైద్యం, తాగునీరు, సమాచార వ్యవస్థ అంశాల్లో సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.

జూబ్లీహిల్స్‌లో కోడి పందాలు

- 20 కోళ్లు, నగదు స్వాధీనం
- పోలీసుల అదుపులో 20 మంది



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సంక్రాంతి పండుగ వచ్చిందంటే ఆంధ్రప్రదేశ్‌లో జోరుగా కోడి పందే లు నిర్వహిస్తుంటారు. ఈ పందేంలో కోట్ల రూపాయలు పందెం కాస్తుం టారు. అయితే కోడి పందేలు ఏపీకే పరిమితం అని భావిస్తున్న నేపథ్యం లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహా నగరంలో ప్రత్యక్షం అయ్యాయి. కోడి పందేలు నిర్వహించొద్దంటూ ఇటీవల హైకోర్టు ఆదేశించిన విషయం విధితమే.

అయితే హైదరాబాద్‌లోని అత్యంత ప్రముఖులు ఎక్కువగా నివసించే జూబ్లీహిల్స్‌లోనూ కోడిపందాలు నిర్వహిస్తున్నారు. గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న కోడి పందేల సమాచారం అందుకున్న పశ్చిమ జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు కోడి పందాల స్థావరాలపై దాడులు జరిపారు. ఈ సందర్భంగా 20 పందెం కోళ్ళను స్వాధీనం చేసుకుని 29 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరినుంచి 25 సెల్‌ఫోన్లు, రూ.70 వేల నగదును కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండుకు తరలించారు.

హిజ్రాలకు రూ.1500 పింఛన్లు

ట్రాన్స్‌జెండర్ పాలసీని ఆమోదించిన ప్రభుత్వం



కర్నూలు,సూర్యప్రతినిధి: గత డిసెం బర్ 30న ట్రాన్స్‌జండర్ పాలసీని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిం దని విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా లు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ భాస్కర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్ జండర్ పాలసీ ఆమోదిస్తూ జీవో యంఎస్ నెం:20ని ప్రభుత్వం విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం ప్రభుత్వం హిజ్రాలకు కల్పిస్తున్న సదుపా యాలను పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ పేరును విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమశాఖగా మార్చారని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడిన వారు వైద్య సర్టిఫికెట్ సమర్పించిన ట్రాన్స్ జండర్లు నెలకు రూ.1500 పింఛన్ పొందేందుకు అర్హులని అన్నారు. రేషన్‌కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం, ఆధార్ కార్డులు అందిస్తామని తెలిపారు. ఏ విద్యా సంస్థలో కూడా లింగ మార్పిడీ నెపంతో చేర్చుకోడానికి అభ్యంతరం తెలపరాదని అన్నారు.

పడకేసిన 'పల్లె ప్రగతి'

- ప్రచారం మస్తు... పనులు నిల్
- వెనుకబడ్డ ప్రాంతాల్లో ప్రజల ఎదురుచూపులు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో పల్లె ప్రగతి పడకేసింది. పల్లె ప్రగతి పథకాన్ని ప్రచారంతోనే గ్రామీణాభివృద్ధి అధికారులు వదిలేశారు. నిధులు పుష్కలంగా ఉన్నా...పనులు మాత్రం చేపట్టలేదు. ఇందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారుల నిలువెత్తు నిర్లక్ష్యానికి సాక్షం. పల్లె ప్రగతి పథకం కింద ప్రభుత్వం కొన్ని ప్రాథమిక అంశాలను పరిగణనలోకి తీసుకొని వెనుకబడిన మండలాలను ఎంపిక చేసింది. రాష్ట్రంలోనే తక్కువ వర్షపాతం నమోదు కావడం, ఎక్కువ నిరక్షరాస్యత, ప్రభుత్వ ఆస్పత్రుల్లో తక్కువ ప్రసవాల శాతం.. ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న ప్రాంతాలు, పౌష్టికాహారం సరిగా అందని ప్రాంతాలను గుర్తించి ఈ పథకం కింద ఎంపిక చేశారు.

ప్రపంచ బ్యాంకు సహకారంతో వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం ప్రారంభించిన తెలంగాణ పల్లె ప్రగతి పథకం (తెలంగాణ రూరల్ ఇన్‌క్లూసివ్ గ్రోత్ ప్రాజెక్ట్ (టీఆర్ఐజీపీ) పడలేసింది. పథకం ప్రారంభించి మూడేళ్లకు పైగా కావొస్తున్న ఏ మాత్రం పురోగతి కన్పించడం లేదు. కోట్ల రూపాయలు కేటాయించినా ఇప్పటివరకు ఖర్చు చేయని దుస్థితి కన్పిస్తోంది.

ఉపాధి కల్పనే ప్రధానాంశం : పల్లె ప్రగతి కింద గుర్తించిన గ్రామాల్లోని ప్రజలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నిర్ణయించారు. వెనుకబడిన ప్రాంతాలను వృద్ధిలోకి తీసుకురావడం, నిరుపేదలను ఆర్థికంగా పైకి తీసుకరావడం పథకం ప్రధాన ఉద్దేశం. గ్రామీణ ఉత్పత్తి రంగాలను అభివృద్ధి చేస్తూనే ప్రజల ఆసక్తిని బట్టి ఉపాధి కల్పించాలి. గేదెలు, గొర్రెల పెంపకం,



పెరటి కోళ్ల పెంపకం, స్వయం ఉపాధి పొందడం కోసం ఏర్పాటు చేసుకునే కుటీర పరిశ్రమలకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాల్సి ఉంది. మహిళా పొదుపు సంఘాల సభ్యులకు రుణాలు అందించడం ప్రత్యేక అంశం.

భారీగా కేటాయింపులు: రాష్ట్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సంయుక్తంగా తెలంగాణ పల్లె ప్రగతి పథకానికి శ్రీకారం చుట్టాయి. ప్రపంచ బ్యాంకు రూ.450 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.203 కోట్లతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికాభివృద్ధి రేటును పెంచడం కోసం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారు.

కొనసాగింది ఆరు నెలలే : హైదరాబాద్ మినహా నాటి తొమ్మిది ఉమ్మడి జిల్లాలోని 150 అత్యంత వెనుకబడిన మండలాలను ఈ పథకానికి ఎంపిక చేశారు. అప్పటి పంచాయతీరాజ్‌శాఖ మంత్రి కేటీఆర్ తెలంగాణ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని 2015, ఆగస్టులో మెదక్ జిల్లా కౌడిపల్లిలో ప్రారంభించారు. ఆరు నెలలపాటు పల్లె ప్రగతి కార్యక్రమాలు కొనసాగాయి. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ పాలనాధికారిగా ఎ.మురళీ ఉన్నప్పుడు ఈ పథకం అమలులో వేగం పుంజుకుంది. అయితే ఆయన అక్కడి నుంచి జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన తర్వాత ఈ పథకం మూలకుపడేశారు. పేరుకు మాత్రం ఈ పథకంపై సమీక్షలు నిర్వహిస్తూ అధికారులు కాలం వెళ్లదీస్తున్నారు.

లక్ష్యం గొప్పది.

పల్లె ప్రగతి పథకం లక్ష్యం ఎంతో గొప్పదిగా ఉంది. రూ.653 కోట్ల వ్యయంతో 150 మండలాల్లోని సుమారు 75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా చేపట్టిన ఈ పథకం అర్ధంతరంగానే ఆగిపోయింది. పల్లె ప్రగతితో తమ జీవితాలు మారిపోతాయని భావించిన వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ఎదురుచూస్తున్నారు.

75 లక్షల మందికి ఆర్థిక ప్రయోజనం
150 తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో ఎంపికైన మండలాలు
రూ.653 కోట్లు స్వయం ఉపాధి కల్పనకు కేటాయించిన నిధులు..
రూ.203 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించాల్సిన నిధులు

ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లోని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీతో పాటుగా పంట చేతికి వచ్చిన తర్వాత మార్కెటింగ్ సౌకర్యం స్థానికంగానే కల్పిస్తారు. ఈ పథకంలో మంచి అంశాలను చేర్చినా అమలులో జాప్యం జరుగుతోంది. ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నా ఈపథకాన్ని అమలులో నిలిపివేయడం అధికారుల నిర్లక్ష్యమే కారణం అన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పథకంపై ఇటీవల సమీక్షించిన మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే పల్లెప్రగతిని ప్రారంభించాలంటూ అధికారులను ఆదేశించిన విషయం కొసమెరుపు!.

శ్రీవారి భక్తులకు లడ్డూ కష్టాలు



తిరుమల,సూర్యప్రతినిధి: స్వామివారు కరుణించినా లడ్డూ మాత్రం దక్కడం లేదు. శ్రీనివాసుడి మహా ప్రసాదం భక్తులకు అందని ద్రాక్షే అవుతోంది. దీంతో ప్రీతిపాత్రమైన లడ్డూ కావాలంటే దళారులను ఆశ్రయించక తప్పని పరిస్థితి. ఇంతకీ తిరుమలలో లడ్డూ కొరత ఎందుకుంటో ంది. దళారీ వ్యవస్థ పెరగడానికి కారణమేంటి? కోనేటిరా యుడి దర్శనానికి తెలుగురాష్ట్రాలతో పాటు దేశ విదేశాల నుంచి నిత్యం వేలసంఖ్యలో భక్తులు తిరుమలకు వస్తుంటారు. దర్శనం తరువాత భక్తులు అధిక ప్రాధాన్యత ఇచ్చేది స్వామి లడ్డూప్రసాదానికే. కానీ నేటికీ వెంకన్న భక్తులకు మాత్రం కోరినన్ని లడ్డూలు దక్కని పరిస్థితి. నిత్యం 70 వేల మంది భక్తులు దర్శించుకుంటే రద్దీ రోజుల్లో ఆసంఖ్య లక్షదాటుతుంది. వారి కోసం రెండున్నర లక్షలనుంచి మూడు లక్షల లడ్డూలు సిద్ధంగా ఉంచుతారు. వాస్తవానికి 5 లక్షల లడ్డూలు అందుబాటులో ఉంచినా ఒక్కరోజులోనే స్టాక్ అయిపోయేంత డిమాండ్ ఉంటుంది.సర్వదర్శనం భక్తులకు 10 రూపాయల చొప్పున రెండు లడ్డూలతో పాటు కంపార్ట్ మెంట్లోనే 50 రూపాయలకు మరో రెండు లడ్డూ టోకెన్లను ఇస్తోంది. నడకదారి భక్తులకు ఉచితంగా ఒకలడ్డూ, పది రూపాయల చొప్పున రెండు లడ్డూలను అందిస్తుంది. అలాగే ఉచిత దర్శనం భక్తులకు 50 రూపాయలకు మరో రెండు లడ్డూ టోకెన్లను... ప్రత్యేక ప్రవేశ దర్శనం, విఐపి బ్రేకు దర్శనం భక్తులకు రెండు లడ్డూలు ఉచితంగా అందజేయడంతో పాటు టిక్కెట్టు జారీ చేసే సమయంలో 50 రూపాయలకు రెండు లడ్డూలు ఇస్తోంది. వివిధ ఆర్జిత సేవా టిక్కెట్ల పై స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఉచితంగా రెండు లడ్డూలు అందజేస్తుంది. ఇక మహాద్వారం నుండి ప్రవేశించే వయోవృద్ధులు, వికలాంగులకు ఐదు రూపాయల చొప్పున రెండు లడ్డులను అందజేస్తూంది టీటీడి. ఒక్క లడ్డూ తయారీకి 34 రూపాయల 40 పైసలు ఖర్చవుతుంది. గతంలో నిత్యం లక్ష లడ్డూలను అదనపు లడ్డూ కౌంటర్ ద్వారా 25 రూపాయలకు అందజేసేది.

దానివల్ల 250 కోట్ల రూపాయల భారం పడుతోందని కొన్ని నెలల క్రితం లడ్డూ కోటాను బాగా తగ్గించారు. దీంతో భక్తులు అదనపు లడ్డూకోసం దళారీలను ఆశ్రయిస్తున్నారు. కేవలం 5 వేల టోకెన్లు మాత్రమే కావడంతో కౌంటర్ తెరిచిన 10 నుంచి 30 నిమిషాల్లోనే లడ్డూ టోకెన్లు అమ్ముడుపోతు న్నాయి. దీంతో క్యూలైన్లలో అదనపు లడ్డూల కోసం వేచి ఉన్న భక్తులకు తీవ్రనిరాశ ఎదురవుతోంది. దీంతో వారంతా దళారీలను ఆశ్రయిస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-